

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో **ఒక పూర్తి పేజీ**

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

2-12-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 302 పేజీలు : 10+4 వెల : 6.50



మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు హైకోర్టులో ఊరట 6లో

మిజోరంలో ఓట్ల లెక్కింపు 4న 7లో




# రీపోలింగ్ లేదు..

## 49 కేంద్రాల్లో కౌంటింగ్

### తొలుత పోస్టల్ బ్యాలట్‌ల లెక్కింపు

### ఈ సారి 13 వేల కేసులు నమోదు

### మీడియాతో సిఇఒ వికాస్ రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్1:** తెలంగాణలో 2018 ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోలింగ్ దాదాపు 3శాతం తగ్గిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సిఇఒ) వికాస్‌రాజ్ తెలిపారు. ఈ ఎన్నికల్లో ఇప్పటి వరకు అందిన వివరాల ప్రకారం 71.34శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయిందని, థర్డ్ జెండర్ వాళ్లు కూడా ఎక్కువ సంఖ్యలో ఓటు వేశారని వివరించారు. శుక్రవారం ఆయన బిఆర్‌కెఆర్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయిందని, పరిశీలకుల సమక్షంలో పోలైన ఓట్ల వివరాల పరిశీలన కొనసాగుతోంది, ఇది పూర్తవగానే పోలింగ్ శాతం పూర్తి స్పష్టత వస్తుందని తెలిపారు. 79 నియోజకవర్గాలలో 75శాతానికి పైగా పోలింగ్ జరిగిందని, డిసెంబర్ 3న జరిగే ఓట్ల లెక్కింపు కోసం ముమ్మరంగా ఏర్పాట్లుచేస్తున్నామని, మొత్తం ≫2



## ఎగ్జిట్ పోల్స్‌తో అభ్యర్థుల్లో

# హై టెన్షన్!

### ఇవిఎంలలో 'జాతకాలు' భద్రం..

### స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద సాయుధ భద్రత

### గెలుపుకోసం పార్టీ నేతల పూజలు

### తెలంగాణ ఫలితాలకోసం పొరుగు

### రాష్ట్రాల్లోనూ భారీ బెట్టింగులు

### రేపటి ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్1:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ చెదురుమదురు ఘటనలు తప్ప ప్రశాంతంగా ముగిసింది. ఈవీఎంలన్నీ ఇప్పుడు స్ట్రాంగ్ రూమ్‌లో భద్రంగా ఉన్నాయి. డిసెంబర్ 3న కౌంటింగ్ కేంద్రాలలో ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్లను లెక్కిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 49 ఓటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ అలా ముగిసిందో లేదో పలు మీడియా సంస్థలు, సోషల్ మీడియా వాళ్లు ఎగ్జిట్ పోల్స్ ప్రకటించారు. ఎగ్జిట్ పోల్స్‌ను చూసి అభ్యర్థులు అందోళనకు గురవుతున్నారు. ఎగ్జిట్ పోల్స్‌ను నమ్మవచ్చా? లేదా? ఏదీ నిజం అంటూ సొంత సర్వేలు చేసుకుంటున్నారు. పోలింగ్ ఫలితాలు ఎలా ఉంటాయోనని టెన్షన్‌లో పడ్డారు. 3వ తేదీ వరకు అభ్యర్థులు టెన్షన్‌లో ఉండే పరిస్థితి ఏర్పడింది. పలువురు అభ్యర్థులు దేవాలయాలకు వెళ్లి పూజలు చేసుకుంటున్నారు. తామే గెలిచేలా చూడాలని దేవుడిని కోరుకుంటున్నారు. గ్రామాలకు వెళ్లిన ఓటర్లు ఓటును వినియోగం చేసుకోకని స్వంత స్థలాలకు చేరుకున్నారు.

ఇప్పుడు అభ్యర్థులు తమ గెలుపు ఎలా ఉంటుందోనని అంచనాలు వేస్తున్నారు. పొరుగు రాష్ట్రాలల్లోనూ, రాష్ట్రంలోనూ పలువురు బెట్టింగ్‌లు కడుతున్నారు. బిఆర్ఎస్ మళ్లీ హ్యాట్రిక్ సాధిస్తుందా? కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందా? హంగ్ వస్తుందా? హంగ్ వస్తే ఎవరు ఎవరితో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తారంటూ ప్రజల్లో చర్చ సాగుతోంది. ఎగ్జిట్ పోల్స్ చూసిన అభ్యర్థులు మాత్రం తమ గెలుపు ఓటములపై స్పష్టతకు వచ్చేందుకు సమయం తీసుకుంటున్నారు. అన్ని అత్యధిక ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపగా, అధికారంలో ఉన్న బిఆర్ఎస్ మాత్రం తామే హ్యాట్రిక్ సాధిస్తామని లెక్కలు వేసుకుంటోంది. బిజెపి మాత్రం తాము ఈసారి సమర్థవంతంగా వ్యవహరించి డబుల్ డిజిట్ ఓట్లు సాధిస్తున్నామని ≫2



## సాగర్ వివాదంపై నేడు చర్చలు

### తెలంగాణ, ఎపి సిఎస్‌లతో కేంద్ర కేబినెట్ సెక్రటరీ భేటీ

### రెండు వైపులా సిఆర్‌పిఎఫ్ దళాల పర్యవేక్షణలో డామ్

### ఎపి రెండోసారి అతిక్రమణ: సిఎస్ శాంతకుమారి

2లో

# రేపు సంబురాలు చేసుకుందాం..

### ప్రభుత్వం బిఆర్ఎస్‌దే.. ఆందోళన వద్దు: సిఎం కెసిఆర్

### చాలా కాలం తర్వాత కంటినిండా నిద్రపోయా: మంత్రి కెటిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్1:** రాష్ట్రంలో ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో పరేషాన్ కావొద్దని... బిఆర్ఎస్ మళ్లీ విజయం సాధించబోతుందని పార్టీ నేతలతో ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేర్కొన్నారు. ప్రగతి భవన్‌లో శుక్రవారం ఉదయం నుంచి 25 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు, పార్టీ నేతలు సిఎం కెసిఆర్‌ను కలిశారు. ≫2

## 4న కేబినెట్ భేటీ

2లో



# రేవంత్.. భట్టి!



## కాంగ్రెస్ గెలిస్తే ఎవరు సిఎం?

**హైదరాబాద్, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే సిఎం ఎవరు ? టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి అవుతారా? లేదా సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క అవుతారా? అనే విషయం ఆసక్తికరంగా మారింది. గురువారం ఎన్నికలు పూర్తయిన తర్వాత ఎగ్జిట్ పోల్స్‌లో పేరున్న సంస్థలన్నీ కాంగ్రెస్ పార్టీకే మెజారిటి స్థానాలు రానున్నాయని ప్రకటించడంతో కాంగ్రెస్ సిఎం అభ్యర్థి ఎవరనేది రాష్ట్రంలోనే గాక దేశవ్యాప్తంగా అన్ని వర్గాలు, రాజకీయ పార్టీల్లో చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు, భట్టివిక్రమార్క సోద ≫2







ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ శుక్రవారం దుబాయ్‌లో ప్రధాని మోదీతో భేటీ దృశ్యం

# చేసుకుందాం..

≫ ఈ సందర్భంగా ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై సిఎం వారితో మాట్లాడారు. ఫలితాలపై జరుగుతున్న ప్రచారంతో ఆందోళన చెందవద్దని... రాష్ట్రాన్ని పాలించబోయేది బిఆర్ఎస్ పార్టీయేనని చెప్పినట్లు సమాచారం. రెండు రోజులు ఓపిక పడితే 3వ తేదీన సంబురాలు చేసుకుందామని పార్టీ నేతలతో వ్యాఖ్యానించినట్లు తెలిసింది. తెలంగాణలో మళ్లీ అధికారంలోకి రావడంపై బిఆర్ఎస్ అధినేత, సిఎం కెసిఆర్ ధీటుగా ఉన్నట్లు తెలుస్తోంది. హ్యాట్రిక్ కొడతామని ప్రస్తుత ఎమ్మెల్యేలు, మంత్రులకు ఆయన భరోసా ఇచ్చినట్లు సమాచారం. పోలింగ్ సరళి, గెలుపు అవకాశాలపై చర్చించిన గులాబీ దళపతి... ఎగ్జిట్ పోల్స్ ఇస్తున్న ఫలితాలను కొట్టిపారేసినట్లు తెలుస్తోంది. రైతు బంధు, రైతు భీమా,కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్... వృద్ధాప్య పెన్షన్లకు జనం ఫిదా అయ్యారని, రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని వివరించారు. త్వరలో చేపట్టే సంక్షేమ పథకాలకూ ఓటర్లు ఆహ్వానం పలికారని,అభివృద్ధికి పెద్దపీట వేశారని, మహిళా ఓటర్లు చెప్పారని ఎమ్మెల్యేలు వివరించారు. ఎగ్జిట్ పోల్స్ అంతా మాయాజాలం అని, నాటికి నూరు శాతం బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యేలు చెప్పారు. ఈ సందర్భంగా సిఎం స్పందిస్తూ ఎగ్జిట్ పోల్స్ గురించి కామెంట్ కంగారు పడవదని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని, నేతలు ఆగం కావొద్దంటూ ధైర్యం నింపారు. 3వ తేదీన సంబురాలకు పిలుపునిచ్చారు. విజయం మనదే... ఆందోళనకు పని లేదని, గ్రామీణ ప్రాంతంలో ఓటర్లందరూ బిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టారని సిఎం కెసిఆర్‌కు పార్టీ అభ్యర్థులు తెలిపారు. ఇదిలా ఉండగా, ఎగ్జిట్ పోల్స్ అంచనాలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రమారావు ఇప్పటికే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్ తమకు వ్యతిరేకంగా ఉండటం ఇది తొలిసారి కాదని, ఎగ్జిట్ పోల్ తప్పు అని నిరూపించడం మాకు కొత్తేమీ కాదని తెలిపారు. కొన్ని మీడియా సంస్థల సర్వేలు చేయకుండా... ఏదో 200మందిని అడిగినట్లు చేసి... దాన్ని గొప్పగా చేసి చూపిస్తారని, గతంలో ఐదు మీడియా సంస్థల సర్వేలు చేస్తే అందులో ఒక్కటే నిజమైందని మంత్రి కెటిఆర్ స్పష్టం చేశారు. అసలు ఏ లాజిక్‌తో ఎగ్జిట్ పోల్స్ ఇస్తున్నారో అర్థం కావట్లేదని, ఇది చాలా హాస్యాస్పదంగా అనిపిస్తోందని అన్నారు. ప్రస్తుతం 88కి పైగా స్థానాలు వస్తాయని అంచనా వేసినప్పటికీ కొన్ని కారణాల వల్ల 70కి పైగా స్థానాల్లో బిఆర్ఎస్ విజయం సాధిస్తుందన్నారు. పోలింగ్ జరుగుతుండగానే ఎగ్జిట్ పోల్స్ సర్వే జరుగుతుందని, ఎగ్జిట్ పోల్స్ అంచనాలు చూసి కార్యకర్తలు ఆందోళన చెందవద్దని సూచించారు. ఒకవేళ డిసెంబర్ 3న ఎగ్జిట్ పోల్స్ తప్పు అయితే... తప్పు జరిగిందని తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెబుతారా? అని ఎగ్జిట్ పోల్స్ ప్రచురించిన మీడియా సంస్థలను ప్రశ్నించారు. ఎగ్జిట్ పోల్స్ సర్వే చూసి కార్యకర్తలు ఆందోళన చెందవద్దని మంత్రి కెటిఆర్ సూచించారు. అదేవిధంగా కెటిఆర్ విజయంపై ధీమాను పునరుద్ఘాటిస్తూ శుక్రవారం మరో ట్వీట్ చేశారు. ఎగ్జిట్ పోల్స్ ఫలితాల్లో అతిశయోక్తులు ఉన్నాయని, అసలైన ఫలితాలు మాకు శుభవార్త చెబుతాయని కెటిఆర్ పేర్కొన్నారు. చాలా కాలం తర్వాత తాను రాత్రి కంటి నిండా నిద్రపోయినట్లు కెటిఆర్ వ్యాఖ్యానించారు.



శుక్రవారం రేవంత్‌కు పుష్పగుచ్ఛాన్ని బహూకరించిన సీనియర్ నేత మల్లురవి

## రేవంత్‌ను కలిసిన పలువురు ప్రముఖులు

**హైదరాబాద్,డిసెంబర్1,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే వాతావరణం వుండటంతో పలువురు కాంగ్రెస్ నేతలు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసి అభినందనలు తెలుపుతున్నారు. శుక్రవారం ఆయన ఇంటికి పలువురు సీనియర్‌నేతలు ,ప్రజాసంఘాల నాయకులు ప్రజాస్వామిక వాదులు చేరుకొని పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి, మల్‌రెడ్డి రంగారెడ్డి రేవంత్‌రెడ్డి ఇంటికి చేరుకొని పుష్పగుచ్ఛం ఇచ్చిఅభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 75సీట్లతో గెలవబోతున్నదని రేవంత్‌రెడ్డి ధీమా ను వ్యక్తంచేశారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా అప్రమత్తంగా వుండాలని ఆయన కోరారు.

# హై టెన్షన్!

≫భరోసాతో ఉంది. పల్లెల్లో పొద్దంతా పనులు చేసుకుని వచ్చిన ప్రజలు సాయంత్రం... పోలింగ్ కేంద్రాలకు రావడం కనిపించింది. పలు చోట్ల బూత్‌లకు ఓటర్లు ఎంసెట్ పరీక్షకు పరుగెత్తినట్లు... ఉరుకులు, పరుగులతో వస్తూ కనిపించారు. సాయంత్రం 4 గంటల తర్వాత చాలా పార్టీల వారు... ఓటర్ల తరలింపు చేపట్టారు. జాబితాను ముందు పెట్టుకుని ఇంకా ఎవరు ఓటుకు రాలేదో ఆరా తీసి... వారి కోసం వాహనాలు పంపారు. వ్యాన్లు, ఆటోలు, చివరకు ద్విచక్ర వాహనాలు పంపి... ఓటర్లను తీసుకొచ్చారు. ఇలా ఆయా పార్టీల వారు శ్రమించినందుకు రాష్ట్ర వ్యాప్తంగా 70శాతం పోలింగ్ దాటింది. సాయంత్రం 5లోగా 67శాతం మాత్రమే నమోదైంది. లైన్‌లో ఉన్నవాళ్లు ఓటు వేయడంతో పోలింగ్ శాతం పెరిగింది. ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని కైవసం చేసుకునేందుకు అధికార బిఆర్ఎస్ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంది. 2014,2018 ఎన్నికల్లో ఘన విజయంతో రాష్ట్ర పాలనా పగ్గాలు దక్కించుకొన్న కెసిఆర్ నేతృత్వంలోని గులాబీ దళం... హ్యాట్రిక్ విజయంపై కన్నేసింది. పదేళ్లుగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో పాటు కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అన్న నినాదంతో ఎన్నికలు ఎదుర్కొంది. పార్టీ అధినేత కెసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కెటిఆర్,హరీశ్‌రావు మంత్రులు,అభ్యర్థులు విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినప్పటికీ రెండు ఎన్నికల్లో అధికారాన్ని దక్కించుకోలేకపోయిన కాంగ్రెస్... ఈసారి ఎలాగైనా గెలిచి తీరాలని శ్రమించింది. ఇటీవలి కర్ణాటక ఎన్నికల గెలుపు స్ఫూర్తితో రాష్ట్రంలోనూ అదే తరహా వ్యూహంతో ముందుకెళ్లింది. ఆరు వర్గాల లక్ష్యంగా గ్యారంటీలు ప్రకటించి... గతానికి భిన్నంగా ముందుగానే వెళ్లిందని చెప్పవచ్చు. పొత్తులో భాగంగా సిపిఐకి ఒక స్థానాన్ని కేటాయించిన కాంగ్రెస్ పార్టీ... కోదండరాం నేతృత్వంలోని జన సమితి మద్దతు పొందింది. షర్మిల నేతృత్వంలోని వైఎస్సార్‌టీపీ సంఘీభావం ప్రకటించింది. మార్పు కావాలి. కాంగ్రెస్ రావాలి అంటూ ప్రజల్లోకి వెళ్లింది. అభ్యర్థిత్వాల విషయంలో సుదీర్ఘ కసరత్తు చేసిన పార్టీ సర్వేల ఆధారంగా కాంగ్రెస్ ఎంపిక చేసింది. బిఆర్ఎస్‌లో అవకాశం రాని సీనియర్ నేతలు,బిజెపిలో అసంతృప్తిగా ఉన్న నేతలను పార్టీలో చేర్చుకొని వారికి ఎన్నికల్లో అవకాశం ఇచ్చింది. ఆర్థికంగా,ఇతర రకాలుగా బలంగా ఉన్న నేతలకు టిక్కెట్లు ఇచ్చి బరిలో దింపింది. డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదంతో బిజెపి ఎన్నికలపై కమలం అధినాయకత్వం దృష్టి సారించింది. రెండు చోట్ల బిజెపి ప్రభుత్వం ఉంటే అభివృద్ధి మరింత పరుగులు పెడుతుందంటూ ప్రజలకు వివరించే ప్రయత్నం చేసింది.సర్కార్ వైఫల్యాలను ఎండగడుతూ... కేంద్రంలోని ఎన్డిఎ సర్కార్ కార్యక్రమాలు ప్రధాన అస్త్రాలుగా ఎన్నికలకు వెళ్లింది. జనసేనతో కలిసి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తోంది. బీసీ సిఎం నినాదంతో కమలం ఈ ఎన్నికలను ఎదుర్కొంది. పాతబస్తీలో అధిపత్యాన్ని కొనసాగిస్తూ వస్తున్న మజ్లిస్ పార్టీ... మరోమారు అదే వ్యూహంతో ముందుకెళ్లింది. ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలను తప్పించిన మజ్లిస్ పార్టీ కొత్తవారికి అవకాశం కల్పించింది. సిపిఎం ఒంటరిగానే 19 చోట్ల అభ్యర్థులను నిలబెట్టింది.

# రీపోలింగ్ లేదు..

≫ 49 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు ఉంటుంద న్నారు. రాష్ట్రంలో రీపోలింగ్‌కు అవకాశం లేదని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.27,094 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, 7591 కేంద్రాల వెలుపల సీసీ టీవీ సదుపాయం కల్పించామన్నారు. లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని, 40 కంపెనీల బలగాలతో భద్రత కల్పిస్తున్నామని, స్ట్రాంగ్ రూంల వద్ద సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. లెక్కింపు కేంద్రాల్లో 1766 లెక్కింపు టేబుళ్లు, 131 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు ఉంటాయని తెలిపారు. ఆరు నియోజకవర్గాలలో 500కి పైగా పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అక్కడ 28 టేబుళ్లు ఉంటాయని తెలిపారు. కౌంటింగ్ రోజు ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభమవుతుందని, 8-30 గంటల నుంచి ఈవీఎం లెక్కింపు మొదలవుతుందని స్పష్టం చేశారు. మొదటి అధిక్యం 10.30 ప్రాంతంలో తెలిసే అవకాశం ఉందని తెలిపారు. చిన్న నియోజకవర్గాల్లో ఉదయం 10.30కు తొలిరౌండ్ ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ప్రతి టేబుల్‌పై మైక్రో అబ్జర్వర్, ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, ఇద్దరు అసిస్టెంటు ఉంటారు. ప్రలోభాలు,ఉల్లంఘనలకు సంబంధించి గతం కంటే ఈసారి ఎక్కువ కేసులు నమోదయ్యాయి. 2018లో 2,400 కేసులు ఉంటే, ఇప్పుడు 13,000 కేసులు నమోదయ్యాయి. కొందరు మంత్రులపై కూడా పోలీసులు కేసులు నమోదు చేశారని ఆయన వివరించారు.

## 4న కేబినెట్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్1:** డిసెంబర్ 4న కేబినెట్ సమావేశం జరగనున్నట్లు తెలంగాణ సిఎంఓ పేర్కొంది. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన... మధ్యాహ్నం 2 గంటలకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో కేబినెట్ భేటీ కానున్నట్లు సిఎంఓ ప్రకటన జారీ చేసింది. ఆదివారం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను వెలువడనున్న వేళ.. మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేయడం ఆసక్తికరంగా మారింది. ఎన్నికల ఫలితాలు వచ్చే మరుసటి రోజే కేబినెట్‌ను ఎందుకు సమావేశ పరుస్తున్నారన్న విషయం అందరిలోనూ ఆసక్తి రేపుతోంది. అయితే ఫలితాల అనంతరం జరగాల్సిన సాధారణ ప్రక్రియలకు సంబంధించి భేటీ ఉండవచ్చని అంటున్నారు. రాష్ట్ర శాసనసభ గడువు జనవరి 16వ తేదీ వరకు ఉంది.ఫలితాలు వెలువడిన అనంతరం అసెంబ్లీ, మంత్రివర్గానికి సంబంధించి చేయాల్సిన తీర్మానాలు చేసే అవకాశం ఉందని అంటున్నారు. నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడనున్నాయి.

## రేవంత్.. భట్టి!

≫రుదు మల్లు రవి మీడియాతో మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. శుక్రవారం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మల్లు రవి కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.సిఎంగా రేవంత్ రెడ్డికే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వెల్లడించారు. ఒకవేళ రేవంత్ కాకపోతే మాత్రం భట్టి విక్రమార్కకు అవ కాశం ఉంటుందని తేల్చేశారు. ఎన్నికల ప్రచారాన్ని ఒంటి చేతితో నడిపించడంద్వారాఅధిష్టానందృష్టిలో ఏకైక నేతగా గుర్తింపు పొందారని చెబుతున్నారు.

## సుప్రీంకోర్టులో కృష్ణాజలాల వివాదం కేసు విచారణ వాయిదా

**హైదరాబాద్,డిసెంబర్ 1,ప్రభాతవార్త:** కృష్ణా జలాల వివాదం కేసు శుక్రవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కేంద్ర జలశక్తి విజ్ఞప్తి మేరకు ఈ వివాదంపై కేసు విచారణ జనవరి 12కు వాయిదా వేశారు. కృష్ణా నూతన విధివిధానాలు ఇవ్వడాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీమ్ కోర్టులో సవాల్ చేసింది. ఈక్రమంలో విచారణ సందర్భంగా కౌంటర్ దాఖలు చేసేందుకు మరింత సమయం కావాలని జలశక్తి న్యాయవాది సుప్రీం కోర్టును కోరారు. దీనితో విచారణను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం వాయిదా వేసింది.

## పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇంటి వద్ద భద్రత పెంపు

**హైదరాబాద్, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీకి గురువారం జరిగిన ఎన్నికలకు సంబంధించిన ఎగ్జిట్ పోల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశాలున్నాయని వార్తలు రావడంతో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇంటివద్ద శుక్రవారం ఉదయం నుంచి భద్రత పెంచారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వుందని వార్తలు రావడంతో జూబ్లీహిల్స్‌లోని ఆయన ఇంటి వద్ద భద్రతను పెంచడంతో పాటు కొందరు సాయుధ పోలీసులను కూడా నియమించారు. గురువారం సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువడిన వెంటనే రేవంత్ రెడ్డి ఇంటికి కాంగ్రెస్ నాయకులు మొదలుకుని పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వస్తుండడంతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. దీంతో పోలీసులు ఆయన ఇంటి వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి, ట్రాఫిక్‌ను క్రమబద్దీకరిస్తున్నారు. నిఘా వర్గాల అధికారులు అందించిన సమాచారం మేరకు రేవంత్‌రెడ్డి ఇంటివద్ద భద్రతను పెంచడంతో పాటు ఆయనకు వ్యక్తి గతంగా వున్న రక్షణను సైతం పెంచారు. దీనిపై ఉన్నతాధికారులు మాట్లాడుతూ ఇదంతా సాధారణ ప్రక్రియలో భాగంగా జరిగేదేనని వెల్లడించారు.

# సాగర్ వివాదంపై నేడు చర్చలు

## తెలంగాణ, ఎపి సిఎస్‌లతో కేంద్ర కేబినెట్ సెక్రటరీ భేటీ

**హైదరాబాద్,డిసెంబర్ 1,ప్రభాతవార్త:** నాగార్జున సాగర్ నుంచి నీటి విడుదల విషయంలో యథాస్థితి కొనసాగించాలని కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా ఆదేశించారు. నాగార్జున సాగర్ జలాల విడుదలపై ఎపి, తెలంగాణ మధ్య నెలకొన్న వివాదం కేంద్ర హోంశాఖ స్పందించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రభుత్వ కార్యదర్శులు, డిజిపిలతో శుక్రవారం కేంద్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శి అజయ్‌కుమార్ భల్లా విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సాగర్ జలాల విడుదల విషయంలో నవంబర్ 29కి ముందు ఉన్న పరిస్థితి కొనసాగిస్తూ డ్యామ్ నిర్వహణన బాధ్యత కృష్ణానదియాజమాన్య బోర్డుకు, రక్షణ బాధ్యతలు సిఆర్‌పిఎఫ్‌కు అప్పగించస్తున్నట్లు కేంద్రహోంశాఖ కార్యదర్శి ప్రతిపాదించారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలు అంగీకరించాయి. తెలంగాణ ముఖ్యకార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ నవంబర్ 29వ తేది రాత్రి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దాదాపు 500 సాయుధ పోలీసులు ఎన్‌ఎస్‌పి డ్యామ్‌పైకి వచ్చి సిసి కెమెరాలు ధ్వంసం చేయడంతోపాటు 5,7నంబర్‌గేట్లు తెరి దాదాపు ఐదువేత క్యూసెక్కుల నీటిని విడుదలచేశారని ఆరోపించారు. తెలంగాణశాసన సభ ఎన్నికల నిర్వహణలో ఉండగా ఏపి ప్రభుత్వం చేసిన చర్య రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించింది. ఏపి ప్రభుత్వం ఈ విధమైన అతక్రమణలకు పాల్పడటం ఇది రెండోసారి. ఏపి చర్యలతో హైదరాబాద్ నగరంతో పాటు పరిసరప్రాంతాకు చెందిన రెండు కోట్ల మంది ప్రజల తాగునీటి అసరాలపై తీవ్ర ఆటంకం కలుగుతోందని ఆమె వివరించారు. 2014 నుంచి కొనసాగుతున్న మాదిరిగానే స్టేటస్‌కోని కొనసాగించాలని అనిశాంతికుమారి కోరారు. సిఎస్‌తో శాంతికుమారతో పాటు డిజిపి అంజనీకుమార్, నీటిపారుదల కార్యదర్శి స్మితా సబర్వాల్,సాధారణ పరిపాలన అధికారి శేషాద్రీ, హోంశాఖ కార్యదర్శి ముఖ్య జితేందర్,అదనపు డిజి ఎస్కే జైన్ ఐజి షానవాజ్‌కాశీం, ఈఎన్‌సి మురళీధర్ ఓఎస్‌డీ శ్రీధర్‌పాండే హాజరయ్యారు.

**నేడు ఉదయం హైబ్రీడ్ మోడ్‌లో ఏపి,తెలంగాణ సిఎస్‌లతో కేంద్ర కేబినెట్ సమావేశం**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కృష్ణానది జలాల వివాదంపై కేంద్రం ప్రత్యేక దృష్టిసారించింది. శనివారం ఉదయం 11గంటలకు హైబ్రీడ్‌మోడ్‌లో ఏపి తెలంగాణ ముఖ్య కార్యదర్శులతో కేంద్ర కేబినెట్ సమావేశం అవుతున్నారు. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి రెండు రాష్ట్రాల సిఎస్‌లకు సమాచారం అందింది. శ్రీశైలం,నాగర్జునసాగర్ నీటి విడుదల విషయంలో ఈ సమావేశం వుంటుంది. నాగార్జున సాగర్ వద్ద గురువారం తెల్లవారు జామున ఆంధ్రప్రదేశ్ పోలీసులతో నీటిపారుదల శాఖ అధికారులు దౌర్జన్యం సృష్టించారని తెలంగాణ సిఎస్ శాంతి కుమారి ఫిర్యాదు చేయడంతో ఈ సమావేశంఏర్పాటు చేస్తున్నారు. ఏపి మాత్రం తాము శాంతియుతంగా గేట్లు తీయాలని కోరామని కానీ వారు గేట్లు తెరవక పోవడంతో మేము తెరుచుకోవాల్సి వచ్చిందని వివరణ ఇస్తున్నారు.

# సాగర్ కుడికాలువనుంచి నీరు తీసుకోవద్దు

## ఎపి సర్కార్‌కు కృష్ణా బోర్డు లేఖ

**హైదరాబాద్,డిసెంబర్ 1,ప్రభాతవార్త:** నాగార్జున సాగర్ కుడికాలువ నుంచినీరు తీసుకోకుండా ఆపాలని ఏపి ప్రభుత్వానికి కృష్ణాబోర్డు ఆదేశించింది. ఏపి జలవనరుల శాఖ ముఖ్యకార్యదర్శికి కెఆర్ ఎంబి సభ్య కార్యదర్శి లేఖరాశారు. అక్టోబర్ నెల కోసం అడిగిన 5టిఎంసిల నీటిలో ఇప్పటికే 5.01 టిఎంసిల నీటినివిడుదలచేసిన్ల లేఖలో పేర్కొంది. నవంబర్ 30 తరువాత నీటివిడుదలపై ఎపి ప్రభుత్వం నుంచి ఏలాంటి వినతి అందలేదని కెఆర్‌ఎంబి స్పష్టం చేసింది. మరోవైపు నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ డ్యామ్ వద్ద పోలీసుల పహారా కొనసాగుతోన్నది. కృష్ణాబోర్డు అధికారులు సాగర్‌వద్ద పరిస్థితి సమీక్షిం చారు. రాష్ట్ర విభజన సమయంలో కృష్ణాగోదావరి నదిబోర్డులు ఏర్పాటు అయినవి ఎపి శ్రీశైలం, తెలంగాణ నాగార్జునసాగర్ నిర్వహించాలని విభజన చట్టంలో నిర్ణయించారు. తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ఎడమ గట్టుపై వున్న విద్యుదుత్పత్తి కేంద్రాలను స్వాధీనం చేసుకొని విద్యుదుత్పత్తి చేసకుంటున్నది. ఇది ఏపి కి అభ్యంతమరైంది. నాగార్జునసాగర్ 26గేట్లకు 13గేట్లు ఆంధ్రప్రదేశ్ భూభాగంలో వున్నాయి. కుడికాలువనుంచి ఎపికి నీళ్ల విడుదలచేసే అధికారం తెలంగాణకు వుంది గతంలో కృష్ణాబోర్డు కోరినా తెలంగాణ నీరు విడుదల చేయని సందర్బాలు వుండేవి తాజాగా ఇలాంటి సమస్యలు

## వారం - వర్జ్యం

తేది : 02-12-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
పంచమి సా.5.14,
పుష్యమి సా.6.54, వర్జ్యం లేదు,
దు.ఉ.6.21-7.05
శుభసమయం లేదు, అనురాధ కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఉన్నతాధికారులతో సంబంధాలను బలపరచుకుంటారు. ఆర్థికంగా అదనపు భారం ఉండవచ్చు.

**వృషభం:** కుటుంబ పురోభివృద్ధికి విశేషంగా కృషి చేస్తారు. ఋణాలు సద్వినియోగం అవుతాయి.

**మిథునం:** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలు మీకు అనుకూలంగానే ఉంటాయి. వాహన యోగం.

**కర్కాటకం:** జీవితభాగస్వామికి విలువైన బహుమతులు కానుకగా ఇస్తారు. ఋణాలు చేస్తారు.

**సింహం:** పొదుపు పై దృష్టి సారించి మంచి ఫలితాలు సాధిస్తారు. వాహన సౌఖ్యం.

**కన్య:** విద్యా విషయాలకు సంబంధించిన కృషి ఫలిస్తుంది. సంతాన పురోగతి బాగుంటుంది.

**తుల:** మీపై వైరివర్గం చేసే ప్రచారాలు మీ మీద ఏమాత్రం ప్రభావం చూపవు. ధనలాభం.

**వృశ్చికం:** వృత్తి, ఉద్యోగాల పరంగా అదనంగా బాధ్యతలు నిర్వహించవలసి వస్తుంది.

**ధనుస్సు:** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. దూరప్రాంత వ్యవహారాలు అనుకూలం.

**మకరం:** వ్యాపారంలో రొటేషన్ బాగుంటుంది. ప్రతి రోజూ హనుమాన్ చాలీసా పఠించండి.

**కుంభం:** నామినేటెడ్ పదవులు లభించే సూచనలు ఉన్నాయి. శాశ్వత విరోధం కొందరితో తప్పదు.

**మీనం:** ఆత్మీయ వర్గం, మీరు ఆశ పెట్టుకున్న వాళ్ళు మీ ఊహలను తలక్రిందులు చేస్తారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:01/12/23

| DAY - SINGAM SERIES Dr No:215 | DAY - KUIL SERIES Dr No:215 |
|---|---|
| 1st Prize Rs.100000/- 368859 | 1st Prize Rs.100000/- 415193 |
| 2nd Prize Rs.7000/- 36710 | 2nd Prize Rs.7000/- 21430 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03464 06165 07228 08357 09045 | 00193 05072 16977 19376 40478 |
| 35076 52733 57565 63038 96123 | 55279 63295 84676 94526 98230 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1057 1253 3583 3688 4189 5393 5941 | 0789 1169 2654 3048 4624 5038 5712 |
| 6193 6273 8694 | 6744 7635 9998 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1063 3752 4637 5253 5460 5512 5716 | 0958 2927 4058 4255 4286 4496 5978 |
| 7017 8134 9218 | 6762 6934 8409 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0032 1455 2515 3990 6013 7714 9250 | 0259 1987 3072 4459 5865 7592 8805 |
| 0162 1517 2654 4162 6022 7771 9254 | 0282 2002 3368 4633 5925 7639 8814 |
| 0166 1599 2727 4380 6156 7927 9276 | 0549 2108 3379 4649 6046 7658 8869 |
| 0187 1683 2809 4593 6280 7965 9359 | 0592 2165 3457 4756 6081 7662 8894 |
| 0222 1712 2856 4738 6345 8015 9372 | 0722 2252 3462 4826 6119 7665 9083 |
| 0469 1754 3015 5125 6599 8239 9457 | 0795 2277 3510 4847 6270 8000 9242 |
| 0528 1783 3028 5394 6667 8334 9546 | 0834 2293 3788 5223 6838 8169 9384 |
| 0850 1804 3061 5560 6934 8504 9847 | 0961 2297 3930 5291 6873 8194 9583 |
| 1005 1814 3108 5606 6946 8508 9896 | 0972 2406 3966 5384 6932 8338 9654 |
| 1033 1986 3329 5693 7066 8522 9998 | 1009 2526 4046 5388 6945 8349 9842 |
| 1047 2221 3373 5737 7122 8549 | 1062 2567 4158 5393 6978 8364 |
| 1145 2255 3406 5818 7263 8700 | 1382 2793 4167 5467 7053 8498 |
| 1335 2308 3534 5823 7321 8759 | 1450 2797 4196 5689 7140 8570 |
| 1416 2432 3953 5850 7591 8942 | 1568 2851 4328 5702 7158 8778 |
| 1454 2460 3956 5976 7606 9184 | 1837 3014 4429 5818 7206 8804 |

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:01/12/23

| DAY - ROSA SERIES Dr No:215 | DAY - DEAR SERIES Dr No:215 |
|---|---|
| 1st Prize Rs.100000/- 682964 | 1st Prize Rs.100000/- 574351 |
| 2nd Prize Rs.7000/- 91051 | 2nd Prize Rs.7000/- 53560 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00625 19029 46925 47877 53064 | 24588 34829 56489 56499 66522 |
| 60501 65951 73854 84229 93284 | 66940 69555 70709 83623 96550 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0929 1254 2163 3039 3714 4488 6736 | 0160 2366 2443 2909 5804 6683 6841 |
| 7111 7233 9443 | 7740 7932 8905 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0035 2818 5012 6778 7248 7418 8246 | 0093 1039 2811 3891 4494 5822 6845 |
| 8386 8460 9517 | 6962 8995 9559 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0168 2255 3423 4155 5676 7047 8335 | 0106 0801 2521 4273 6559 7738 9363 |
| 0386 2329 3555 4408 5722 7070 8438 | 0185 0808 2941 4704 6574 7775 9415 |
| 0947 2339 3641 4728 5780 7451 8511 | 0203 1283 3059 5063 6603 8160 9494 |
| 0957 2489 3666 4763 5820 7464 8769 | 0260 1290 3248 5173 6718 8166 9560 |
| 0971 2538 3667 4809 5953 7733 8890 | 0293 1397 3301 5184 6792 8185 9742 |
| 1354 2597 3676 4892 6008 7781 9008 | 0346 1458 3354 5211 6799 8379 9776 |
| 1379 2713 3814 5033 6017 7783 9138 | 0363 1459 3418 5240 6910 8413 9786 |
| 1596 2962 3828 5103 6278 7835 9338 | 0418 1670 3427 5242 7093 8516 9891 |
| 1709 2976 3831 5195 6545 7858 9626 | 0428 1735 3440 5372 7199 8662 9991 |
| 1745 3098 3845 5334 6611 7875 9793 | 0449 1918 3541 5522 7244 8684 9998 |
| 1774 3112 3862 5347 6617 7925 | 0616 1927 3565 5606 7273 8688 |
| 1929 3116 3867 5405 6650 8123 | 0661 2051 3854 5619 7431 8779 |
| 2039 3210 3934 5497 6675 8133 | 0685 2138 3914 5826 7524 8933 |
| 2207 3313 4085 5547 6847 8145 | 0698 2452 4034 6170 7544 9270 |
| 2237 3330 4107 5589 7007 8225 | 0774 2512 4036 6283 7547 9349 |

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:01/12/23

| DAY - THANGAM SERIES Dr No:215 | DAY - VAIRAM SERIES Dr No:74 |
|---|---|
| 1st Prize Rs.100000/- 316435 | 1st Prize Rs.50000/- 952673 |
| 2nd Prize Rs.7000/- 70027 | 2nd Prize Rs.7000/- 87111 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19601 24230 31871 32835 34514 | 18942 27063 40019 41995 43947 |
| 44601 51857 53242 58802 92662 | 46390 55025 61232 62232 95804 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0332 0950 2060 2972 3443 5901 6171 | 0323 1369 1505 1647 1851 4530 5255 |
| 6324 7369 8935 | 6245 8349 9657 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0396 1701 1950 2155 2345 3587 5484 | 0187 1445 1565 2076 5339 6858 7262 |
| 6097 8237 9722 | 7452 8982 9767 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0057 1576 2725 4035 5601 7301 9375 | 0225 1550 3007 4392 5606 7335 9052 |
| 0310 1581 2814 4093 5623 7426 9488 | 0245 1592 3119 4413 5838 7421 9069 |
| 0347 1705 2938 4137 5777 7545 9571 | 0314 1604 3285 4444 5861 7591 9139 |
| 0359 1830 2974 4152 5903 7731 9580 | 0340 1681 3291 4646 5952 7754 9215 |
| 0478 1892 3060 4247 6414 8124 9674 | 0444 1886 3318 4704 6345 7903 9328 |
| 0579 2041 3142 4355 6501 8598 9678 | 0463 1917 3372 4778 6381 7920 9535 |
| 0685 2192 3237 4389 6579 8648 9681 | 0481 1958 3378 4919 6505 8054 9777 |
| 0697 2208 3293 4475 6600 8679 9887 | 0639 2070 3579 4983 6541 8067 9780 |
| 0734 2212 3322 4476 6897 8725 9902 | 0783 2267 3609 5050 6549 8178 9840 |
| 0869 2237 3400 4651 6957 8858 9938 | 1165 2315 3759 5226 6680 8193 9904 |
| 0908 2273 3577 4819 6985 8991 | 1310 2591 3774 5264 6975 8405 |
| 1077 2413 3620 4932 7182 9046 | 1374 2628 3806 5300 7097 8445 |
| 1244 2487 3657 5275 7202 9053 | 1386 2847 3948 5375 7099 8575 |
| 1286 2643 3663 5324 7234 9282 | 1404 2856 4329 5393 7160 8888 |
| 1306 2701 4024 5419 7281 9302 | 1531 2903 4356 5527 7254 9012 |

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:01/12/23

| DAY - NALLANERAM SERIES Dr No:215 | DAY - MANI SERIES Dr No:74 |
|---|---|
| 1st Prize Rs.50000/- 771882 | 1st Prize Rs.50000/- 863475 |
| 2nd Prize Rs.7000/- 18625 | 2nd Prize Rs.7000/- 62410 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06534 20033 33385 72209 72987 | 13583 28456 41859 53072 53801 |
| 83543 90746 94275 94524 99893 | 58463 63207 84939 92873 99640 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0245 3565 4183 4350 6828 7003 9074 | 0022 0201 0480 1326 2295 3408 5357 |
| 9146 9589 9805 | 7425 7460 8114 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0373 0902 1144 1264 1611 1847 3025 | 3397 4216 4416 4879 6842 7349 7484 |
| 8291 8304 9104 | 8099 8403 8758 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0047 1511 2484 4473 5679 7747 8883 | 0020 2004 3090 4103 5428 7663 9206 |
| 0077 1630 2556 4554 5700 7754 8922 | 0241 2017 3108 4143 5537 7856 9222 |
| 0276 1638 2734 4680 5730 8186 8948 | 0255 2072 3140 4461 5581 7865 9253 |
| 0363 1650 2735 4792 5882 8242 9056 | 0497 2137 3144 4580 5805 7967 9384 |
| 0452 1869 2764 4807 6026 8362 9068 | 0531 2180 3405 4680 6121 8075 9423 |
| 0485 1879 2986 4821 6443 8364 9115 | 0548 2322 3424 4747 6181 8266 9511 |
| 0643 1905 2993 4887 6549 8537 9183 | 0672 2400 3447 4762 6295 8282 9571 |
| 0656 1943 3261 4976 6584 8562 9255 | 0732 2589 3467 4769 6472 8395 9579 |
| 0757 1951 3331 5142 6773 8586 9710 | 0889 2918 3476 4831 6523 8520 9677 |
| 0851 2281 3507 5152 6928 8609 9945 | 0971 2949 3477 4860 6526 8590 9739 |
| 0876 2297 3561 5187 7116 8631 | 1136 2950 3485 5040 6614 8657 |
| 1166 2374 3648 5306 7239 8745 | 1672 2951 3497 5086 6782 8803 |
| 1174 2404 4252 5382 7477 8765 | 1687 2991 3523 5090 7358 9019 |
| 1440 2406 4351 5606 7546 8784 | 1754 3003 3920 5381 7404 9033 |
| 1485 2468 4375 5622 7580 8835 | 1811 3009 4089 5385 7473 9175 |

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:01/12/23

| DAY - KUMARAN SERIES Dr No:215 | DAY - VISHNU SERIES Dr No:215 |
|---|---|
| 1st Prize Rs.50000/- 724210 | 1st Prize Rs.50000/- 132727 |
| 2nd Prize Rs.7000/- 38871 | 2nd Prize Rs.7000/- 53780 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 23483 25598 34677 44034 63227 | 01569 12365 16860 49074 63128 |
| 74004 74969 75439 92273 95259 | 75354 84589 84932 85696 88852 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1015 1959 2192 2386 2516 4179 6014 | 0543 0976 0985 1757 1940 2515 7116 |
| 8222 8766 9056 | 7920 8904 9171 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1551 2950 4050 4415 4749 6032 6440 | 0195 1066 1346 1875 2144 2187 2251 |
| 6632 7500 7669 | 2585 3426 5269 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0002 2180 3400 4704 5956 7348 8892 | 0063 1367 2773 4950 5842 6782 8700 |
| 0101 2223 3422 4719 5990 7404 8899 | 0333 1439 3097 4970 5974 7117 8777 |
| 0563 2257 3429 4759 6009 7432 8919 | 0397 1494 3148 5169 6025 7287 8813 |
| 0688 2309 3562 4767 6042 7468 8961 | 0570 1552 3197 5196 6089 7606 8834 |
| 0738 2670 3575 4774 6070 7480 9009 | 0600 1905 3269 5207 6263 7610 8907 |
| 1033 2770 3622 4920 6218 7769 9143 | 0883 2216 3559 5236 6310 7628 9033 |
| 1079 2777 3695 5048 6290 8027 9257 | 1005 2247 3631 5345 6396 7632 9104 |
| 1334 3027 3846 5249 6303 8071 9743 | 1089 2287 3655 5381 6490 7646 9557 |
| 1370 3064 3918 5273 6382 8228 9845 | 1099 2380 3779 5411 6532 7699 9635 |
| 1378 3083 4120 5310 6657 8329 9859 | 1188 2517 3782 5416 6598 7749 9878 |
| 1647 3174 4187 5316 6882 8389 | 1254 2608 3787 5610 6629 7801 |
| 1730 3184 4207 5367 6977 8432 | 1279 2656 4163 5614 6683 7951 |
| 1764 3225 4213 5497 6994 8454 | 1290 2658 4279 5789 6694 7953 |
| 1859 3263 4540 5581 7034 8465 | 1295 2676 4466 5815 6721 8042 |
| 1918 3304 4661 5872 7224 8672 | 1356 2741 4654 5820 6748 8560 |

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:01/12/23

| SWARNALAXMI SERIES Dr No:215 | DAY - LION SERIES Dr No:74 |
|---|---|
| 1st Prize Rs.50000/- 929746 | 1st Prize Rs.50000/- 241848 |
| 2nd Prize Rs.7000/- 86243 | 2nd Prize Rs.7000/- 63745 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18701 29420 31330 42430 53505 | 17480 28501 39549 41217 52456 |
| 64303 75204 75613 86925 97262 | 63544 74264 85792 96359 96894 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0768 2087 2395 3588 3698 4916 6021 | 0210 0501 1714 2634 3843 4346 4696 |
| 6823 7273 8714 | 5884 6949 7115 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0881 0886 2056 5804 6140 6211 6795 | 1188 1702 3812 4030 5784 6635 8119 |
| 6854 7945 8357 | 8127 8794 9347 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0188 2202 3609 5316 6614 7899 8864 | 0032 1861 2957 4040 5319 6614 8458 |
| 0249 2307 3644 5511 6627 7953 8871 | 0051 1950 2967 4053 5349 6697 8520 |
| 0369 2428 3706 5572 6654 8010 8905 | 0096 1960 2979 4267 5361 6836 8541 |
| 0453 2548 3793 5616 6679 8062 8919 | 0540 1982 2983 4271 5427 6901 8587 |
| 0493 2635 3969 5628 7008 8089 9002 | 0587 2062 3006 4287 5434 6952 8686 |
| 0778 2725 4369 5636 7263 8166 9238 | 0783 2227 3070 4359 5644 7127 9058 |
| 0829 2821 4487 5700 7270 8201 9250 | 0916 2235 3384 4550 5698 7133 9310 |
| 0970 2887 4505 5857 7321 8354 9340 | 0917 2263 3553 4564 5922 7139 9430 |
| 0975 2976 4540 5905 7391 8401 9811 | 0939 2367 3639 4723 5982 7378 9670 |
| 1018 3016 4592 6132 7394 8404 9816 | 1043 2416 3724 4871 5999 7626 9675 |
| 1434 3052 4623 6330 7499 8459 | 1503 2504 3729 5049 6003 7659 |
| 1505 3257 4673 6391 7522 8506 | 1517 2574 3737 5109 6135 7684 |
| 1848 3284 4855 6419 7738 8570 | 1649 2578 3844 5153 6256 7842 |
| 1927 3389 5073 6463 7763 8736 | 1689 2892 3924 5244 6362 7885 |
| 1933 3433 5177 6543 7855 8859 | 1774 2928 3991 5309 6466 7988 |




శుక్రవారం టిజెఎస్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ అధ్యక్షుడు ప్రొ. కోదండరామ్

# గుండెల మీదున్న టన్నుల బరువు దిగిపోయినట్లుంది!

## పార్టీలు మారితే ఎమ్మెల్యేల ఇళ్ల ముందు ధర్నాలు చేస్తాం

### టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరామ్

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజలంతా ఏకమై అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం అన్నారు. గుండెల మీద ఉన్న టన్నుల కొద్దీ బరువు దిగిపోయి తెలంగాణ ఊపిరి పిల్చుకున్నట్లు అనిపిస్తోందని వ్యాఖ్యానించారు. శుక్రవారం ఇక్కడి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఓ అవకాశం కలిగిందనీ, ఇక ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం కోరుకోవాలన్నారు, ప్రజల చైతన్యం చూసిన తరువాత ఇంకా ఎవరైనా పార్టీల ఫిరాయింపులకు దిగితే ప్రజలు సహించరనీ, ఇది తప్పకుండా గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. అలాంటి చర్యలకు పాల్పడే ఎమ్మెల్యేల ఇళ్ల ముందు ప్రజలు ధర్నాలు చేస్తారని హెచ్చరించారు. నాయకుల దోపిడీ, అవినీతి వల్ల బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఏర్పడిందనీ, 1978లో ఎమర్జెన్సీ ఎత్తివేసిన తరువాత జరిగిన ఎన్నికలకు ఈ ఎన్నికలకు కొంత సారూప్యత ఉందన్నారు. అప్పటి ఎమర్జెన్సీ పై తిరుగుబాటులో ప్రతిపక్షాలు ఏకమై అప్పటి వరకు నిరాటంకంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ఓడించారని చెప్పారు. ఇప్పుడు కూడా కేసీఆర్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు ఏకమై తిరుగుబాటు చేశారనీ, ఈ తిరుగుబాటు దేశంలో ఎక్కడా చూడలేదన్నారు. కృష్ణానదీ వివాదాన్ని రేకెత్తించి ప్రయోజనం పొందాలని కేసీఆర్, జగన్ వేసిన ఎత్తుగడ భగ్నం అయింద న్నారు. ఏపీ ప్రభుత్వం అనుసరించిన పద్ధతి చట్ట వ్యతిరేకమనీ, దీనిపై కేంద్ర జల శక్తికి ఉత్తరం రాస్తామన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఈ సందర్భంగా కోదండరాం డిమాండ్ చేశారు.

# సాగర్ డ్యాం వద్ద రగడ.. ఎపి పోలీసులపై కేసు

## ● కేసుల నమోదు సరే.. విచారణకు వారు సహకరించేనా?

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త :** రాష్ట్ర అసెంబ్లీకి ఓవైపు ఎన్నికల హడావిడి నెలకొన్న తరుణంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో నాగార్జున డ్యాంపై ఎపి పోలీసులు సాగించిన దౌర్జన్యకాండకు సంబంధించి తెలంగాణ పోలీసులు రెండు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఐపిసి 447,427 సెక్షన్ల కింద ఎపి పోలీసు వి భాగాన్ని ఎ1గా చూపుతూ దౌదర్జన్యానికి దిగిన పోలీసులను సహ నిందితులుగా పేర్కొంటూ నాగార్జునసాగర్ విజయపురి టౌన్ పోలీసు స్టేషన్‌లో శుక్రవారం ఈ కేసు నమోదయ్యింది.

బుధవారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన గురువారం ఉదయం రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న వేళ వెలుగు చూడడం సంచలనం రేపడం తెలిసిందే. ఈ ఘటనలో ఎపి పోలీసులు నాగార్జాన సాగర్ డ్యాంలో ఎపి వైపు వున్న 13 గేట్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు ఆ ప్రాంతంలో ఎవరూ రాకుండా బారికేడ్లను ఏ ర్పాటు చేశారు. దీంతో పాటు అడ్డుకున్న తెలంగాణ పోలీసులపై ఎపి పోలీసులు దౌర్జన్యం చేయడం, వారి సెల్ ఫోన్లను పగులగొట్టడ, డ్యాం వద్ద వున్న సిసి కెమెరాల ను ధ్వంసం చేయడం వంటివి చేశారు. ఈ ఘటనపై నాగార్జునసాగర్ డ్యాం భద్రతను పర్యవేక్షిస్తున్న తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పిఎఫ్) విజయపురి పోలీ సు స్టేషన్‌లో చేపిన ఫిర్యాదు మేరకు ఎపి పోలీసులపై కేసు నమోదు చేశారు.

**కేసుల నమోదు సరే.. విచారణకు ఎపి పోలీసులు సహకరించేనా?**

కాగా నాగార్జునడ్యాంపై బుధవారం అర్ధరాత్రి సమయంలో ఎపి పోలీ సులు సాగించిన దౌర్జన్యంపై టి.పోలీసులు కేసు నమోదు చేయడంపై న్యాయ నిపుణులు భిన్న వాదనలు వినిపిస్తున్నారు. నాగార్జున డ్యాంపై ఎపి, తెలంగాణ పోలీసులు ఇంతకు ముందు కూడా పలుమార్లు గొడవపగా ఒకసారి పర్పస్పరం దాడులు కూడా చేసుకు న్నారు. ఉమ్మడి ఎపి విడిపోయి తెలంగాణ, ఎపిగా ఏర్పాటయ్యాక శ్రీశైలం, నాగార్జునసాగర్ డ్యాంలలో నీటి వాటాల విషయంలో రెండు రాష్ట్రాల తరపున అనేకమా ర్లు రగడ జరగడం విదితమే. ఈ క్రమంలో రెండు రాష్ట్రాలు పోటీపోటీగా పోలీసు బలగాలను మొహరింపుకున్న ఉదంతాలు కూడా వున్నాయి. ఇదే సమయంలో రెం డు డ్యాంల నుంచి ఇరు రాష్ట్రాలు పోటాపోటీగా నీటిని విడుదల చేసిన ఘటనలు కూడా వున్నాయి.

ఇక తాజా విషయానికి వస్తే నాగార్జునసాగర్ డ్యాం పర్యవేక్షణ బా ధ్యతలను కృష్ణా రివర్ బోర్డు యాజమాన్యం ఆదేశాల మేరకు తెలంగాణ పోలీసు శాఖ చూస్తోంది. అయితే తమకు సరైన నీటి వాటా లభించలేదని ఆరోపిస్తూ ఎపిఇ స ర్కారు బుధవారం అర్ధరాత్రి దౌర్జన్యంగా 13 గేట్లను స్వాధీనం చేసుకుని, కృష్ణా రివర్ బోర్డుకు కనీస సమాచారం కూడా ఇవ్వకుండా ఎపిలోని గ్రామీణ ప్రాంతాలకు నీ టిని విడుదల చేసింది. దీనిపై టి. పోలీసుల వినతిని ఎపి సర్కారు పట్టించుకోలేదు. దీంతో టి. పోలీసులు ఎపి పోలీసులపై రెండు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

కాగా ఎపి పోలీసులపై కేసు నమోదు చేసిన టి. పోలీసులు తదుపరి ఎలా వ్యవహరించాలనే దానిపై మల్లగుల్లాలు పడుతు న్నారు. ఎపి పోలీసులపై నమోదైన 447, 427 సెక్షన్లు బెయిలబుల్‌వే కావడం గమనార్హం, ట్రెస్ పాస్, ఇతరుల వస్తువులను ధ్వంసం చేయడం వంటి



నేరాల కిందకు ఈ రెండు సెక్షన్లు వర్తిసాయి. ఈ సెక్షన్ల కింద ఎవరిని అరెస్టు చేసినా వారికి పోలీసు స్టేషన్‌లోనే బెయిల్ లభిస్తుంది. ఒకవేళ సంబంధిత అధికారులు స్టేషన్‌లో బెయిల్ ఇవ్వకుంటే కోర్టులో లభిస్తుంది. ఇక ఈ అభి యోగాలు రుజువైతే రెండు వేల రూపాయల వరకు జరిమానా పడే అవకాశం వుంటుంది. విచారణాధికారి ఛార్జిషీట్ పగడ్బందీగా దాఖలు చేస్తే కోర్టు ఈ కేసును తీవ్రం గా పరిగణించి జరిమానాను పెంచే వీలుంది. అయితే ఇదంతా వెంటనే తేలే వ్యవహారం కాదు. ఇక ప్రస్తుతం ఎపి పోలీసులపై నమోదైన కేసుకు సంబంధించి నింది తులుగా వున్న వారికి మొదట దీనిపై సమాచారం ఇవ్వాలి.

సమాచారం ఇవ్వడం కుదరకపోతే ఎఫ్ఐఆర్ కాపీని నిందితులుగా వున్న ఎపి పోలీసులకు మధ్యవర్తుల ద్వారా అందించాల్సి వుంది. దీని తరువాత ఎపి పోలీసులు తెలంగాణలోని కోర్టులో బెయిలు తీసుకుని విచారణకు రావాల్సి వుంటుంది. ఇదంతా అంత సులభంగా జ రిగే అవకాశాలు కనిపించడం లేదు.

నాగార్జునసాగర్ డ్యాంపై ఇంతకు ముందు ఒకసారి జరిగిన గొడవలో ఎపి పోలీసులపై టి.పోలీసులు కేసు నమోదు చేసినా ఈ కేసు ఏ స్థాయిలో వుందనేది అధికారులే చెప్పలేక పోతున్నారు. ఇప్పుడు నమోదైన కేసు కూడా ఇలాగే వుంటుం దని న్యాయ నిపుణులు చెబుతున్నారు. కేవలం రికార్డుల్లో వుంచేందుకే ఈ తరహా కేసులు నమోదవుతుంటాయని వారంటున్నారు.

# సిఎంతో గవర్నర్ భేటీ కావాలి.. అనిశ్చితి పోవాలి

## తమిళనాడు బిల్లుల జాప్యంపై సుప్రీం బెంచ్



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** అసెంబ్లీ తీర్మానంచేసి ఆమోదం కోసం గవర్నర్‌కు పంపించిన బిల్లులపై జరుగుతున్న జాప్యం పట్ల సుప్రీంకోర్టు జోక్యంచేసుకుంది. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన రవిని వెంటనే ఈ విషయమై ముఖ్యమంత్రి స్టాలిన్‌తో సమావేశం ఏర్పాటుచేసి ఈ అప్రకటిత జాప్యాన్ని నివారించుకోవాలని సూచించింది. ప్రస్తుతం నెలకొన్న అనిశ్చితిని గవర్నర్ పరిష్కరించాలని సుప్రీం అభిప్రాయపడింది. ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటుకు గవర్నర్‌కు అభ్యంతరం ఉండక పోవచ్చని సుప్రీం బెంచ్ వెల్లడించింది. సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి రాష్ట్రప్రభుత్వం తరపున హాజరయి తన వాదనలు వినిపించారు. ప్రభుత్వం మొత్తం పది బిల్లులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపారని ఈ పది బిల్లులు రెండోసారి ఆమోదించి శాసనసభద్వారా గవర్నర్‌కు పంపించవనేనని వాదించారు. జస్టిస్ డివైచంద్రచూడ్ ఆధ్వర్యం లోని బెంచ్ జోక్యంచేసుకుంటూ సీఎంతో సమావేశం ఏర్పాటుచేసి చర్చించాలని సూచిం చింది. ఈనెల 11వ తేదీకి ఈ విచారణను వాయిదా వేసింది. అంతకుముందు ఇదేనెలలో గవర్నర్‌రవి పది బిల్లులు వెనక్కిపంపించారు. వీటిలో రరెండు బిల్లులు ఎఐఎడిఎంకె ప్రభుత్వం ఆమోదించినవే ఉన్నాయి. ఈ తిప్పి పంపించిన బిల్లులకోసం తమిళనాడు ప్రభుత్వం అత్యవసర సమావేశం ఏర్పాటుచేసి మరోసారి ఆమోదించి గవర్నర్‌కు పంపించింది. బిజెపి ప్రభుత్వం నియమించిన గవర్నర్ కావాలనే బిల్లులను జాపనయంచేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధిపై ఆయనకు శ్రద్ధలేదన్నారు. ఎన్నికైన ప్రభుత్వాన్ని తక్కువచేసి చూస్తున్నట్లు విమర్శిం చింది. ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా పంపించిన పది బిల్లులను స్తంభింపచేయడం ఆమోదనీయం కాదని ముఖ్యమంత్రి స్టాలిన్ సైతం పేరొనకన్నారు. ఆయన వ్యక్తిగత ప్రయోజనాల కోసమే పది బిల్లులను వెనక్కిపంపించారని, అయితే గవర్నర్‌కు బిల్లులను తనవద్దనే ఉంచుకునే వెసులుబాటు లేదని, ఈ బిల్లులు ఆమోదం పొంది మరోసారి గవర్నర్‌కు పంపించాలేకానీ గవర్నర్ తనవద్దనే ఉంచుకోకూడ దన్నారు. రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులను రాష్ట్రాల గవర్నర్లు పదేపదే పెండింగ్‌లో ఉంచడం, జాప్యం చేయడం ఆందోళనకలిగించే అంశమని అన్నారు. 2020నుంచి ఈ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, మూడేళ్లపాటు ఆయన ఏంచేస్తున్నట్లని సుప్రీం బెంచ్ గత విచారణలో మండిపడింది.

# అసోం పబ్లిక్ సర్వీస్ కుంభకోణం

## 21 మంది అధికారులపై వేటు





**గువాహాతి, డిసెంబరు 1:** క్యాష్‌ఫర్‌జాబ్ కుంభకోణంలో నిందితులుగా తేలిన ఉన్నతాధికారులను అస్సాం ప్రభుత్వం సస్పెండ్‌చేసింది. మొత్తం 21 మంది ఉన్నతపదవుల్లో ఉన్న ప్రభుత్వ అధికారులు ఈ కుంభకోణంలో పాలుపంచుకున్నట్లు తేలింది అస్సాం పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పరంగా వీరంతా పలు అవకతవకలు, అనరకమాలకు పాల్పడటంతో వీరందరినీ సస్పెండ్‌చేసింది. ససెనపండ్ అయినవారిలో 11 మంది అస్సాం పోలీస్ అధికారులు, నలుగురు అస్సాం సివిల్ సర్వీస్ అధికారులు కూడా ఉన్నారు. ఇద్దరు పోలీస్ అధికారులను ఇటీవలే అరెస్టులుచేసారు. మరికొందరికి సిట్‌ముందు హాజరుకావాలంటూ సమన్లు జారీచేసారు. ఎపిఎస్‌సిలో జరిగిన సొమ్ములిస్తే ఉద్యోగం కేసులో వీరంతా లబ్ధిపొందినట్లు ఆధారాలున్నాయని, సిట్ వెల్లడించింది. ఎపిఎస్‌సి సిఫారసుల ఆధారంగానే ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమిచ్చడం జరుగుతుంది. కంబైన్డ్ కాంపిటీటివ్ ఎగ్జామినేషన్‌ను 2013లో నిర్వహించారు. సిట్ తన తుదినివేదికలో 34 మంది అధికారులను అనుమానితులుగా తేల్చింది. సిట్ తాను జారీచేసిన సమన్లలో 29మందిని అరెస్టుచేసినట్లు తెలపిఇంది. కోట్లాదిరూపాయల ఈ స్కామ్‌ను ఆంఫుష్మిత గగోయ్ అనే వైద్యుడు వెలుగులోకి తెచ్చారు. 2016లో జరిగిన ఈ కుంభకోణం చివరకు విచారణకు వచ్చి మొత్తం సస్పెన్షలకు దారితీసపింది ఒక అసిస్టెంట్ ఇంజనీరును కూడా ఇందుకు సంబంధించి అరెస్టుచేసారు. గగోయ్‌నుంచి పదిలక్షలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఆ తర్వాత నేరారంగీకారంతో ఇంజనీరు మరిన్ని అంశాలను చెప్పారు.ఎపిఎస్‌సి ఛైర్మన్ ఈ కుంభకోణంలో కీలకపాత్రధారి అని తేలింది. ప్రధాన నిందితుడు రాకేష్ పాల్ మరికొందరిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆరేళ్లపాటు పాల్ జైలులోనేగడిపి ఇటీవలే బయటకు వచ్చాడు.

# రూ.20 లక్షలు లంచం తీసుకుంటూ

# పట్టుబడిన ఇడి అధికారి

**చెన్నై, డిసెంబరు 1:** దక్షిణ తమిళనాడులోని మదురైలో పనిచేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారి రూ.20 లక్షల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఈ అధికారి ఒక ప్రభుత్వవైద్యుడికి ఆదాయానికి మించి ఆస్తులున్నాయన్న కేసుల్లో ఆతనిపై కేసులునమోదుకావడంతో తనకు కోటిరూపాయలు ఇస్తేనే కేసును ఉపసంహరించు కుంటానని డిమాండ్‌చేసాడు. ఇందుకోసం ముందుగా 20 లక్షల రూపాయలు లంచం తీసుకుంటుండగా అంకిత్ తివారి అనే ఈ ఇడి అధికారి పట్టుబడ్డాడు. ఇందుకు సంబంధించి విజిలెన్స్ యాంటికరప్షన్ డైరెక్టరేట్ ప్రకటన విడుదలచేయాల్సి ఉంది. అయితే డిఎవిసి వర్గాలకథనం ప్రకారం తివారిని హైస్పీడ్ కార్‌ను వెంటాడి పట్టుకుని అరెస్టుచేసినట్లు తేలింది. లంచం ఇస్తూ పట్టుబడే వీలుగా ఆతనిపై వలపన్నారు.

రాష్ట్ర హైవేలోని ఒక డ్రాప్ పాయింట్‌వద్ద 20 లక్షల రూపాయలు ఉంచాలని తివారి స్పష్టంచేసాడు. తమిళనాడులో మొట్టమొదటిసారి ఒక ఇడి అధికారి పట్టుబడిన సంఘటన సంచలనం కలిగించింది. ఐదుగురు జిల్లా కలెక్టర్లకు సమన్లు జారీచేసిన కేసునుంచి కూడా కేంద్ర దర్యాప్తుసంస్థలు, రాష్ట్ర దర్యాప్తుసంస్థలమధ్య వార్ నడుస్తోంది. అక్రమ ఇసుక తవ్వకాలకు సంబంధించి మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని వీరికి సమన్లుజారీచేయడంతో తమిళనాడు డిఎంకె ప్రభుత్వం మండిపడింది. అయితే ముఖ్యమంత్రి స్టాలిన్‌ప్రభుత్వం, మద్రాసు హైకోర్టులు కూడా




వారం రోజులపాటు ఈసమన్లపై స్టే ఉత్తర్వులు జారీచేసాయి. అయితే దర్యాప్తుపై స్టే ఇవ్వలేదు. అరియలూరు, వెల్లూరు, తంజావూర్; కరూర్; తిరుచిరాపల్లి జిల్లాలకు చెందిన కలెక్టర్లకు ఈడీ నోటీసులు జారీచేయడం రాష్ట్రప్రభుత్వాన్ని కూడా ఆందోళనకు గురిచేసింది అప్పటినుంచి కేంద్ర, రాష్ట్ర దర్యాప్తు ఏజెన్సీలమధ్య కోల్డ్‌వార్ నడుస్తోంది. ఇడి అధికారి పట్టి బడిన వెంటనే డిఎంకె పక్షపత్రిక మురసోలి బిజెపిపై మండి పడింది. తమ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఇలాంటి ంస్థలను వినియోగించిందని, డిఎంకెకు మచ్చతేవాలని ఇడిని వినియోగించిందని, ఆయన ఆరోపించారు.

# ధరణిలో అసైన్డ్ భూములు అక్రమంగా నమోదు?

## ఓట్ల లెక్కింపు ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలి

### సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** అపద్ధర్మ ప్రభుత్వం అధికారాన్ని దుర్వినియోగపరుస్తూ ప్రజలకు ఇచ్చిన అసైన్డ్ భూములను ధరణిలో తప్పు డుగా నమోదు చేస్తున్నారని సిఎల్‌పి నేత భట్టీ విక్రమార్క ఆరోపించారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి భారీగా ఓట్లు వేసిన ప్రజలకు సహకరించిన మీడియాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై అభిమానంతో ప్రజలు కాంగ్రెస్ పక్షాన నిలిచారు. చాలాసర్వే సంస్థలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రకటించారు. అనంతరం వేరే వ్యక్తుల పేర్ల మీదకు మార్చేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నది. రైతులకు రైతుబంధు పథకాన్ని నిలిపివేసిన పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. రాష్ట్రంలో అభివృద్ధి నిధులను పనులు పూర్తి కాకుండానే కాంట్రాక్టర్లకు దారి మల్లించే చర్యలుచేపడుతున్నారు. ఒక ప్రభుత్వం నుంచి ఇంకో ప్రభుత్వం మారుతున్న సమయంలో ప్రస్తుత ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరించ కుండా ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదుచేస్తాం అనిఆయన తెలిపారు. కౌంటింగ్ సమయంలో అప్రమత్తంగా వుండాలని ఆయన కోరారు. రాష్ట్రంలో గత ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ధర్మపురి హుజుర్‌నగర్, మంచిర్యాల, ఇబ్రహింపట్నం తుంగతుర్తి ఇబ్బందులు నెలకొన్నాయి. ప్రస్తుతం కోర్టులలో కేసులు కూడా ఇంకా నడుస్తున్నాయి. కావున కౌంటింగ్ పూర్తయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలి అని ఆయన అన్నారు. ప్రజలు మార్పు కోసం తీసుకున్న నిర్ణయాన్ని కాపాడుకోవాల్సి న అవసరం కాంగ్రెస్ పార్టీకి ఉంది.

అనుబంధం-III

**భారత ప్రభుత్వం**

**వ్యక్తిగత, ప్రజా ఫిర్యాదులు మరియు పెన్షన్‌లు**

**పాలనా సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల యొక్క**

**విభాగ మంత్రిత్వ శాఖ**

**ఇ-గవర్నెన్స్ కొరకు జాతీయ అవార్డులు-2024**

**నామినేషన్‌లు ఆహ్వానిస్తూ ప్రకటన**

ఇ-పాలనా చొరవల అమలులో ఉత్తమ అభివృద్ధి ప్రోత్సాహం మరియు గుర్తించే ఉద్దేశంతో భారత ప్రభుత్వం ప్రతీ సంవత్సరం ఇ-పాలనా అత్యుత్తమతకు జాతీయ స్థాయి అవార్డులు ప్రదానం చేస్తోంది.

**కేంద్ర మంత్రిత్వ శాఖలు/విభాగాలు, రాష్ట్ర/UT ప్రభుత్వాలు, జిల్లాలు, స్థానిక సంస్థలు/ కేంద్ర మరియు PSUలు, విద్యా సంబంధిత మరియు పరిశోధనా సంస్థలు (ప్రభుత్వ సంబంధమైనా లేదా ప్రభుత్వ సంబంధం కాకపోయినా) www.nceg.gov.inపై 1వ డిసెంబర్, 2023 నుండి అవార్డ్ పథకంలో వివరించబడిన అర్హతా ప్రమాణాల ప్రకారం 5 కేటగిరీలలో పరిగణన నిమిత్తం నామినేషన్‌లు ఆహ్వానించబడుతున్నాయి.**

విభాగం యొక్క వెబ్‌సైట్ www.darpg.gov.in/ www.nceg.gov.in పై నామినేషన్ పంపడానికి నమూనాలు మార్గదర్శకాలతో మరియు అవార్డు పథకం యొక్క ఇతర వివరాలతోసహా అందుబాటులో ఉంచడమైనది. అవార్డ్ పథకంలో పేర్కొనబడిన వివరాల ప్రకారం, అన్ని నామినేషన్‌లు ఆన్‌లైన్‌లో దాఖలు చేయవలెను. ఇ-మెయిల్/చేతితో/పోస్ట్/కొరియర్/ఫ్యాక్స్ లేదా హార్డ్ కాపీ యొక్క ఏ ఇతర రూపంలో అయినా పంపిన గుర్తింపు నామినేషన్‌లు తీసుకొనబడవు. దాఖలు యొక్క చివరి తేదీ వరకు ఎడిటింగ్/మార్పులు అనుమతించబడతాయి.

నామినేషన్‌ల దాఖలుకు చివరి తేదీ: **29వ డిసెంబర్, 2023**

**సంప్రదించవలసిన వివరాలు:** డిప్యూటీ సెక్రటరీ, (e-Gov-I) పాలనా సంస్కరణలు & ప్రజా ఫిర్యాదుల విభాగం, 5వ అంతస్తు, సర్దార్‌పటేల్ భవనం, సన్సద్ మార్గ్, న్యూ ఢిల్లీ-110001. టెలిఫోన్: +91-11-23401429

CBC 32101/11/0003/2324

# రాష్ట్రంలో హాంగ్ వచ్చే అవకాశం లేదు

## కాంగ్రెస్‌కు దక్కనున్న పూర్తిస్థాయి మెజారిటీ

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ




శుక్రవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న పార్టీ జాతీయ కార్యదర్శి కె. నారాయణ

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో హంగ్ వచ్చే అవకాశమే లేదని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకీ పూర్తిస్థాయి మెజారిటీ వస్తుందని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో శుక్రవారం పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు బాలమల్లేష్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తమ ఎమ్మెల్యేల క్యాంపు ఏర్పాటు చేసుకోనున్నట్టు వార్తలు వస్తున్నాయని.. అయితే సీపీఐ మాత్రం క్యాంప్‌కు వెళ్లబోదని నారాయణ స్పష్టం చేశారు. ఎగ్జిట్ పోల్స్ న అన్నీ కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండటం, తమకు అనుకూలంగా లేకపోవడంతో కేటీఆర్ వాటిపై కోపం వచ్చిందన్నారు. ఆదివారం ప్రజాస్వామ్యం గెలుస్తుందని, అహంభావం ఓడిపోనుందని నారాయణ అన్నారు. అవినీతినైనా సహిస్తారేమో కానీ ప్రజలు అహంభావాన్ని సహించబోరని చెప్పారు. అహంభావమే కేసీఆర్, కేటీఆర్ ఓడిస్తున్నదని, ముఖ్యంగా కేటీఆర్ అహంభావం కొట్టొచ్చినట్టు కనపడుతుందన్నారు. 9 ఏళ్లుగా ఉద్యోగాలు కల్పించకుండా యువతకు తీవ్ర అన్యాయం చేశారని, యువకులు, రైతులు, దళితులంతా బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా కసితో ఓటేశారని నారాయణ తెలిపారు. గతంలో రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏదో మాట అన్నాడని బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయనను అసెంబ్లీ నుంచి మెడపట్టి బైటికి గెంటేశారని నారాయణ గుర్తు చేశారు. కానీ ఇవాళ అదే రేవంత్‌రెడ్డికి సభా నాయకుడిగా ప్రతిపక్షంలో ఉండే కేసీఆర్ స్వాగతం పలికే పరిస్థితి కేసీఆర్‌కు వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా ఎవరిని నిర్ణయించినా సీపీఐ మద్దతు ఇస్తుందన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజు తెల్లవారు జామునే నాగార్జునసాగర్ డ్యామ్ ఏపీ పోలీసులను పంపించారన్నారు. నీటిని అడ్డంపెట్టుకొని కేసీఆర్‌ను గెలిపించేందుకు జగన్ ఆడిన నాటకమిదని నారాయణ మండిపడ్డారు. సీపీఐ పోటీ చేసిన కొత్తగూడెంలో కూనంనేని సాంబశివరావు గెలుస్తున్నాడని నారాయణ తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకీ అనుకూల పవనాలు వీచినట్లు పోలింగ్ సరళిని బట్టి స్పష్టమైందని చాడ వెంకట్‌రెడ్డి అన్నారు.

**కుట్రతోనే పర్యాటక శాఖ కార్యాలయం దగ్ధం చేశారు: నారాయణ**

ప్రభుత్వం మారితే తమ అవినీతి బైటపడుతుందనే భయంతోనే తెలంగాణ పర్యాటక కార్పొరేషన్ కార్పొరేట్ కార్యాలయం దగ్ధం చేశారని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. మొదటి అంతస్తులో ఉన్న అడ్మిన్ సెక్షన్ ముఖ్యమైన ఫైల్స్ ను కుట్రతోనే దగ్ధం చేశారని షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన అగ్నిప్రమాదం కాదన్నారు.

వార్త


గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కానీ, మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.

-విల్ రోగర్స్

# ప్రజారోగ్యాన్ని పీలుస్తున్నదెవరు?


జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో దేశప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశాం, చేస్తూనే ఉన్నాం. అటు కేంద్ర ప్రభుత్వంకానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలేనన్ని పథకాలు ప్రవేశ పెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యలగూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అందరికీ ఆరోగ్యవసతులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకుతాముగా తెచ్చుకొని సమాజంపై వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నట్లుగా చెప్పొచ్చు. ఇవన్నీ కలిసి ప్రజారోగ్యంపై దాడులపరంపర కొనసాగిస్తూనే ఉన్నాయి. ఇందులో కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యంకావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవ జాతిపై ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూవీరూ అని తేడా లేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తిముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. కొత్తకొత్త మందులు, చికిత్సలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకుంటున్నా అంతకురెట్టింపు స్థాయిలో కొత్తకొత్త వ్యాధులు వస్తున్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. మొన్నటివరకు ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా బారినపడినవారు మందుల ప్రభావం నుండి ఇప్పటికీ కోలుకోలేకపోతున్నారు. ఇవికాక దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీఇన్నీకావు. గతంలో వచ్చిన స్వైన్‌ఫ్లూ, ఎబోలా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఒకటేమిటి రకరకాల విషజ్వరాలు విస్తరిస్తూనే ఉన్నాయి. అయితే ఈ వ్యాధుల నుండి రోగనిరోధకశక్తి ఉన్నవారు బయటపడిన అవకాశాలు ఉన్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లేకాదు ఆయుర్వేదం హోమియో, తదితర అన్ని విభాగాల డాక్టర్లు, వైద్యరంగ నిపుణులు శరీరంలో ఇమ్యూనిటీ పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు. ఇప్పుడు ఈ విషయం కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెబుతున్నారు. అయితే ప్రజలకు ఈ వాస్తవాలు తెలిసి కూడా రోగనిరోధక శక్తి ఎందుకు పెంచుకోలేకపోతున్నారు. ఈ రోగాలకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? తదితర అంశాలు పరిశీలించాల్సిన తరుణమిది. రోగనిరోధక శక్తి ఒక్కరోజులోనో, వారంలోనో, నెలరోజుల్లో పెరిగేదికాదు. బాల్యం నుంచి సమతుల్యమైన మంచి పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారం అందించాలి. ఏమేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పౌష్టికాహార లోపంతో ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్థాకలితో అలమటిస్తున్న వారు కోట్ల సంఖ్యలోనే ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడి నుంచి వస్తుంది? మరొకపక్క కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది. కాలుష్యనియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వాయు, నీటి కాలుష్యాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. మొన్న ఢిల్లీలో వాయుకాలుష్యం అదుపుతప్పిపోవడంతో పాఠశాలలకు సెలవులు ఇవ్వాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఢిల్లీని చలికాలంలో వాయు కాలుష్యం చుట్టుముట్టడం ఇది మొదటిసారి కాదు. ప్రతియేడాది జరుగుతున్నదే. ఎందరో అనారోగ్యానికి గురై బలైపోతున్నారు. ఒక్క ఢిల్లీయే కాదు భారతదేశంలో దాదాపు వందనగరాలకుపైగా వాయుకాలుష్యంతో అతలాకుతలం అవుతున్నాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. మరొకపక్క వాహనాలు వదులుతున్న పొగ దీనికితోడవుతున్నది. ఇంకొకపక్క ధూమపానం కూడా ప్రజారోగ్యాన్ని పాడుచేస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా 130కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నట్లు చెబుతున్నారు. భారత్‌లో ఇరవైకోట్ల మందికిపైగా పొగాకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువ. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల మైనర్లు కూడా ఈ బీడీలకు అలవాటుపడడం ఆందోళన కలిగించేఅంశం. దేశంలో దాదాపు ఐదువేల మందికిపైగా కొత్తగా ధూమపానానికి అలవాటుపడుతున్నారని అనేక అధ్యయనాలువెల్లడిస్తున్నాయి. బీడీ, చుట్టా, సిగరెట్, హుక్కా రూపురేఖలు విలాసాల్లో తేడాలే కానీ వాటన్నింటికి మూలంపొగాకే. ప్రపంచ వ్యాప్తంగా అనారోగ్యకారణాల్లో ధూమపానం ఇప్పుడు రెండో స్థానానికి చేరుకున్నది. ధూమపానం చేసే వారికే కాదు వారి చుట్టుపక్కల ఉన్నవారికి కూడా రకరకాల వ్యాధులను వ్యాపింప చేయగల శక్తిదానికి ఉంది. సిగరెట్‌పొగలో దాదాపు నాలుగువేల ఎనిమిదివందలకు పైగా విషవాయువులు ఉన్నట్లు గుర్తించారు. ఇవి అనేకరోగాలకు కారణాలు అవుతున్నాయి. మద్యపానం కూడా ప్రజారోగ్యానికి హాని కలిగిస్తున్న విషయం పెద్దలకు తెలియందికాదు. ప్రజాసంక్షేమమే తమ లక్ష్యమని పదేపదే చెప్పుకునే పాలకపెద్దలు ఆ ప్రజారోగ్యాన్ని పణంగాపెట్టి ధనార్జన చేయడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. ఇవేకాదు కల్తీకూడా ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతున్నది. ఇలాంటివి ఎన్నో ప్రజల అనారోగ్యాలకు కారణాలవుతున్నాయి. రోగనిరోధకశక్తి తగ్గిపోతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో రోగనిరోధకశక్తి ఎలా పెరుగుతుందో, ఎలా పెంచుకోవాలో పాలకపెద్దలు మనస్సుపెట్టి ఆలోచించాలి.

సంపన్నమైన హృదయం లేనప్పుడు, ఎంత సంపద ఉన్నప్పటికి అది వికారమైన బిచ్చగాడిలా కన్పిస్తుంది.



ఎమర్సన్

భూమి మీద నరకం అంటూ ఉంటే అది విషాదంలో మునిగిన మనిషి హృదయంలోనే ఉంటుంది.



రాబర్ట్ బర్టన్

## ప్రజావాక్కు

### ధరల పెరుగుదల మధ్యతరగతికి అశనిపాతం

నియంత్రణలేని ధరలపెరుగుదల ప్రజలబతుకులను నిర్వీర్యం చేస్తోంది. అక్షరాస్యత లేని కుటుంబాలైతే పూట గడవడం కోసం ఇంటిల్లిపాది రోజువారి కూలిపనులకు వెళ్లి సంపాదించవలసి వస్తోంది. మధ్యతరగతి వాళ్లైతే కనీసం భార్యాభర్తలిద్దరూ పని చేస్తేనే మోతుకు తినగలిగేది. ఒకప్పుడు ఉత్పత్తి తక్కువైతే వేరే ప్రాంతం నుండి దిగుమతి చేసుకున్న వస్తువులకు మాత్రమే ధరలు పెరిగేవి. కానీనేడు అన్ని వస్తువులు ఉత్పత్తి మనదేశంలోనే నాలుగింతలు పెరిగినా ఉత్పాదక వ్యయం పెరగడం, పెరిగినజనాభా డిమాండ్‌కు సరిపోకపోవడం కారణంగా కూడా ధరలు పెరుగుతున్నాయి. దశాబ్దాల క్రితం గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చులేని సేంద్రీయ ఎరువులు, పురుగుమందులతోను, సకాలంలో వర్షాలు పడడంతో తక్కువ ఖర్చుతో పంటలు పండేవి. కానీ నేడు విత్తనాలు, ఎరువులు పురుగుమందులు ఎక్కువ భాగం దిగుమతి చేసుకోవడం, ఆఖరుకు మనవద్ద నీటి లభ్యత సైతం ఖర్చుతో కూడుకున్నదై వ్యవసాయ రంగంలో వ్యయం బాగా పెరిగిపోయింది. వర్షాభావం, అకాల వర్షం, పంటనష్టం, పంట దిగుబడి తగ్గడం ఇవన్నీ రేట్లు పెరగడానికి కారణం.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### రహదారులు బాగు చేయండి

ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం రాష్ట్రంలో ఎక్కడ చూసినా రోడ్లు గోతుల మయంతో కూడుకొని ఉండటమే. నిరంతరం రద్దీగా ఉండే విజయనగరం జిల్లా రాజాం నుండి పాలకొండ వెళ్లే రహదారి మరీఘోరాతిఘోరం. ప్రజలు పాలకులను తిట్టుకుంటూ భయం భయంగా ప్రయాణాలు చేస్తున్నా పాలకులు మాత్రం స్పందించడంలేదు. ప్రభుత్వం స్పందించి త్వరిత గతిన రోడ్డు పునర్నిర్మాణ పనులు చేపట్టాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

### విమాన సౌకర్యం కల్పించాలి

తెలుగురాష్ట్రాల నుండి అమెరికా దేశంలో స్థిరపడ్డవారు, ఉన్నత విద్యకోసంవెళ్లే వారిసంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. నిత్యం అనేక మంది అమెరికాకు ప్రయాణం చేస్తూ ఉన్నారు. హైదరాబాద్ నుండి అమెరికా దేశానికి నేరుగా విమానసౌకర్యంలేదు. హైదరాబాద్ నుండిఖతార్, జర్మనీ, లండన్, దోహాల మీదుగా అమెరికా వెళ్లడానికి ఎక్కువసమయం పడుతుంది. ప్రయాణం కన్నా ఆయా విమానాశ్రయంలలో ఆగే సమయం ఎక్కువగా ఉంది. లగేజీ మళ్లీ వేరే విమానంలోకి మార్చడం, ఎక్కడం ఇబ్బందిగా ఉంది.

-ఎన్.కిష్టయ్య, నల్గొండ జిల్లా

### వృద్ధులను ఆదుకోవాలి

నేడు వృద్ధులు సమాజానికి పెద్ద బరువు అయ్యారని అనుకుంటున్నారు వారిపిల్లలు. వారిని రోడ్లమీద, రైల్వే మెట్లపై దూరంగా తీసుకువెళ్లి ఎక్కడో వదిలి వేసి, వారి భారం తగ్గించుకుంటున్నారు. కాస్తో, కూస్తో మానవత్వం ఉన్నవాళ్లు డబ్బులు చెల్లించి వృద్ధులగృహంలో చేరుస్తున్నారు. ఇక పింఛన్ వచ్చే వృద్ధులకు ఏసమస్యా లేదు. పేద వృద్ధులు వేలకు వేలు చెల్లించి, వృద్ధాశ్రమంలో ఉండలేరుకదా. కనుక వాళ్లకు ప్రభుత్వం ఉచిత వృద్ధాశ్రమం నెలకొల్పాలి. ఉచితంగా భోజన, వైద్యసదుపాయాలు కల్పించాలి. ఉచిత గ్రంథాలయం, భక్తి ప్రవచనాలు కల్పించాలి. ఓల్డ్ ఈజ్‌గోల్డ్ అనే నానుడితో ఇటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు వృద్ధులకు ఆసరా కల్పించాలి.

-వి.కనకమ్మ, విశాఖజిల్లా

### సామాజిక భద్రత కల్పించాలి

సామాజిక భద్రతలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలకింద దేశంలోని వయోధికులకు వితంతువులకు ఒంటరి మహిళలకు దివ్యాంగులకు, ఇతరులకు వారు ఇతరులపై ఆధారపడకుండా ఉండటానికి సగౌరవంగా జీవనయానం సాగించడం కోసం కొంత మొత్తం ప్రతినెల చెల్లిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆసరాపథకం కింద ప్రతినెల కొంత మొత్తాన్ని ఏవిధమైన ఆసరాలేని వ్యక్తులకు చెల్లిస్తున్నది. బొగ్గు ఉద్యోగులు దేశీయంగా బొగ్గు డిమాండ్‌ను తీర్చడం, దేశంలోని అన్ని గృహాలను విద్యుదీకరించడానికి దిగుమతిని తగ్గించడం వంటి సవాళ్లను స్వీకరిస్తున్నారు. ఇది ప్రభుత్వం ఆశించిన విధంగా పెరుగుతోంది. బొగ్గు మైనింగ్ చాలా ప్రమాదకరమైన ఉద్యోగం. ఇక్కడ ప్రతి రోజూ మైనింగ్ పరిస్థితి మారుతుంది. జీవితం ఎల్లప్పుడూ ప్రమాదంలో ఉంటుంది. బొగ్గుగనుల భవిష్యత్తు నిధిపై 2021 లో ఉభయ సభలలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదికను వివరణాత్మకంగా సమర్పించారు. కానీ ఈ నివేదిక ప్రకారం ఇప్పటికి కూడా కేంద్రప్రభుత్వం తగు చర్యలు తీసుకొనడం లేదు.

-డి. రాంచందర్‌రావు, హైదరాబాద్

### రైతు భరోసా డబ్బులేవి?

ఈయేడాది రెండోవిడత వైయస్సార్ రైతుభరోసా సాయాన్ని గతనెలఏడున అట్టహాసంగాముఖ్యమంత్రి జగనోమోహన్ రెడ్డి బటన్ నొక్కి అమౌంట్ విడుదల చేసినా ఇంతవరకు రైతులఖాతాల్లో అమౌంట్ జమ కాలేదు. బ్యాంక్‌ల చుట్టూ రైతులు డబ్బులు పడ్డాయో లేదో అని పదేపదే తిరిగి ఇదేం రైతుప్రభుత్వం అని విసుగు చెందుతున్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలి.

-టి. రమణ, రాజాం, విజయనగరం జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇవిఎంల చుట్టూ అంతరంగాలు!

**పథకాలు, పాపాలు పక్కనపెట్టి కొన్ని ప్రాంతాల్లో అభ్యర్థులను కులప్రాతిపదికన చూసి ఓట్లు వేసినట్లు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఏ ఓటు ఎటో చెప్పలేని స్థితి. పైకి ఎంత గంభీరంగా కన్పించినా పత్రికావిలేకరుల సమావేశాలు పెట్టి తమ పార్టీకే విజయమని ఎవరికివారు చెప్పుకుంటున్నా ప్రతి నాయకుడిలో అనుమానం, భయం రాజ్యమేలుతున్నది. దీనికితోడు కొందరిలో ఇవిఎంల మీద కూడా అనుమానాలున్నాయి. వాటి భద్రత విషయంలో ఎన్నికల కమిషన్ ఎంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా నమ్మకం లేక తమ పార్టీకి చెందిన కార్యకర్తలను ఇరవైనాలుగు గంటలపాటు స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ కేంద్రాలకు తీసుకువచ్చే వరకు కాపలా ఉండేవిధంగా ఎవరికివారు ఏర్పాటు చేసుకుంటున్నారు.**

దామెర్ల సాయిబాబ

టెన్షన్... టెన్షన్ అందులోనూ మామూలు టెన్షన్ కాదు. కొందరు రాజకీయ నాయకులకు, కార్యకర్తలకు, బెట్టింగ్ రాయుళ్లకు నరాలు చిట్లిపోయే టెన్షన్. ఒకటి, రెండు గంటలు కాదు. ఏకంగా డెబ్భై, ఎనభై గంటలకుపైగా టెన్షన్ భరించడం అనేది మామూలు విషయం కాదు. అది అనుభవించే వారికే తెలుస్తుంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాలకు ఒక ఎత్తైతే తెలంగాణలో జరిగిన ఎన్నికల ఫలితాలపై పెరుగుతున్న టెన్షన్ అంతా ఇంతా కాదు. గురువారం రాత్రి పోలింగ్ ముగిసినప్పటి నుండి కొందరు రాజకీయ నాయకులు పడిన, పడుతున్న మానసిక సంఘర్షణ మాటల్లో వర్ణించలేం. టెన్షన్ తగ్గించుకునేందుకు ఎన్నెన్నో ప్రయత్నాలుచేస్తున్నా మనసును మరల్చేందుకు ఎంతగా ప్రయత్నించినా వారి అంతరంగాలు మాత్రం ఇవిఎంల చుట్టే తిరుగుతున్నాయి. గురువారం రాత్రి నుంచే లెక్కల మీద లెక్కలు, అంచనాల మీద అంచనాలు, కాగితాలపై వేయడం, చించడం, అటూఇటూ తిప్పి తమకు అనుకూలంగా తయారు చేసుకోవడం, గెలుపు మనదే అన్నట్లు తాత్కాలికంగా తృప్తిచెందడం, మరుక్షణం లోనే అనుమానం, ఇతరులు వేసిన లెక్కలపైనే కాదు తాము రాత్రింబవళ్లు వేసుకున్న లెక్కలపైనే సందేహం. ఇక సెల్‌ఫోన్‌లకు విరామం లేకుండాపోతున్నది. అనుచరులకు, అభిమానులకు కార్యకర్తలకు నిర్విరామంగా ఫోన్ చేయడం, గ్రామాలవారీగా, బూత్‌ల వారీగా పోలింగ్ అయిన ఓట్ల వివరాలు సేకరించడం, తమ పార్టీకి ఎన్ని ఓట్లు పడి ఉంటాయో తెలుసుకోవడం, అడిగిందే అడగడం, చెప్పే మాటలతో సంతృప్తి చెందడం, మళ్లీఅంతలోనే అనుమానం. ప్రత్యర్థిపార్టీ లెక్కలు ఎలా ఉన్నాయో ఆరాతీయడం, ఆదివారం మధ్యాహ్నం వరకు ఈ టెన్షన్ భరించాల్సిందే. అంతేకాదు కౌంటింగ్ సమయం దగ్గరకు వచ్చేసరికి టెన్షన్ మరింత పెరుగుతుంది. పోటీలోఉన్న అభ్యర్థులేకాదు, పార్టీనేతలు, సహచరులు, కుటుంబ సభ్యులు, అభిమానులు పడుతున్న టెన్షన్ వర్ణనాతీతం. ఎక్కడికి వెళ్లినా, ఎవరిని కదలించినా ఎన్నికల ముచ్చట్లే తప్ప మరో ప్రశ్నకు తావులేకుండాపోతున్నది. ఏ పార్టీ గెలుస్తుందోననే ప్రశ్నలే. పలాన పార్టీగెలిచే అవకాశంలేదని చెబితే అలా ఎందుకుని లెక్కలు వేసి, వాదనలు వినిపించి ఏదోఒకటి, రెండు శాతం ఓట్ల మెజార్టీతోనైనా గెలవదా? గెలుస్తుందనే విధంగా మెప్పించి, ఒప్పించి వారికివారే సంతృప్తి చెందుతున్నారు. ఇక రాజకీయ పరిశీలకులు, పత్రికావిలేకరులు, కేంద్ర, రాష్ట్ర నిఘా విభాగం అధికారులు ఎవరికితోచిన అంచనాలు వారు జనంపైకి వదులుతున్నారు. వాట్సాప్‌లు అందుబాటులో ఉండ డంతో అంచనాలకు అంతులేకుండాపోతున్నది. ఇవి చాలవన్నట్లు ఎవరికివారు సొంత సర్వేలు చేయించుకొని లెక్కలువేసుకొని సంతృప్తి చెందుతున్నారు. కేవలం కొన్ని గంటలవ్యవధిలో ఆదివారం ఫలితాలు వెలువడుతున్న దశలో సర్వేలతో, అంచనాలతో ఆటలాడుకోవడం ఎంత సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. ఈదశలో వారు ప్రకటించిన అంచనాలు, ఫలితాలు తారు మారైతే వారి పరిస్థితి ఏమిటి? బాధ్యతగల పదవుల్లో ఉన్ననేతలు సైతం ఈసర్వేలపై మాట్లాడడం దురదృష్టకరం. ఈ సర్వేలు పూర్తిగా బోగస్ అన్నట్లుగా ఒక పార్టీ నేత వ్యాఖ్యానిస్తే, మరొకరు ఆ సర్వేల ఆధారంగా తాము అధికారంలోకి వస్తున్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఎవరు ఎన్ని సర్వేలు చేసినా అవన్నీ వాస్తవానికి ఏమేరకు దగ్గరగా ఉంటాయో చెప్పలేం. సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందిన అమెరికా లాంటి దేశంలో మొదటిసారి డొనాల్డ్‌ట్రంప్ పోటీచేసినప్పుడు ఆయన అధ్యక్షపీఠాన్ని అధిష్టిస్తారని ఒక్కసర్వే కూడా అంచనా వేయలేకపోయింది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఒక రాజకీయ నాయకుడు నిర్వహించిన ఒకటి, రెండు సర్వేలు దాదాపు ఫలితాలకు దగ్గరగా ఉండడంతో ఆయన సర్వేలకు ఎక్కడలేని ప్రాధాన్యత వచ్చింది. ఆ తర్వాత ఆయన జరిపిన సర్వేలు ఘోరంగా విఫలం కావడంతో జీవితంలో సర్వేలు చేయనని రాజకీయాల నుంచే విరమించుకుంటున్నానని, అన్నమాట ప్రకారం నిష్క్రమించారు. గతంలో ఎన్నోసార్లు అంచ నాలలో అపార అనుభవం ఉన్న

## ఒక్క మాట

కొమ్ములు తిరిగిన పండితులు సైతం బోర్లపడిన సంఘటనలు కోకొల్లలు. అలాని అన్నిసర్వేలు తప్పని చెప్పడంలేదు. కొన్నిసార్లు కరెక్ట్ అయి ఉండవచ్చు. రకరకాల సర్వేలు వెల్లడైనప్పుడు ఏదో ఒక సర్వే నిజంకాక తప్పదు. ప్రస్తుతం తెలంగాణలో ప్రధానంగా మూడు పార్టీలు పోటీపడు తున్నాయి. అందులోనూ కాంగ్రెస్, బిఆర్‌ఎస్ ప్రధాన పార్టీలనే చెప్పొచ్చు. భారతీయ జనతాపార్టీ కొన్ని స్థానాల్లోనే పోటీ ఇస్తు న్నది. ప్రధానంగా పోటీపడుతున్న బిఆర్‌ఎస్, కాంగ్రెస్‌లో ఎవరోఒకరు అధికార పీఠాన్ని దక్కించుకుంటారు. అధికశాతం సర్వేలు కాంగ్రెస్‌కు మేజిక్‌మార్క్ ఇస్తున్నాయి. ఒకటి, రెండు సర్వేలు మాత్రం హంగ్‌వైపు మొగ్గుచూపుతున్నాయి. బిఆర్‌ఎస్‌కు కేవలం రెండు సర్వేలు మాత్రమే అనుకూలంగా ఉన్నాయి. ఏదోఒకటి కచ్చితంగా నిజంకాకతప్పదు. కరెక్ట్ అయినవారు తమ సర్వేనే వాస్తవమని, తాము ఎంతో సైంటిఫిక్‌గా సర్వేలు నిర్వహించామని పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటారు. అంచనాలు తప్పినవారు రకరకాల కారణాలు వెతికి సమర్థించుకునే ప్రయత్నం చేస్తారు. ప్రజలు కూడా పెద్దగా పట్టించుకోరు. గత రెండు, మూడు దశాబ్దా లుగా జరుగుతున్న తంతు ఇదే. మొత్తం మీద కొందరి నేతలకు కలలో కూడా ఇవిఎంలు కన్పిస్తున్నాయి. ఓటర్లు మాత్రం చాలా గుమ్మనంగా ఉన్నారు. ఎవరు మీటింగులు పెట్టినా తండోపతండా లుగా వెళ్లారు. ఎవరు అడిగినా మీకే మా ఓటు అన్నారు. ఎవ రెన్ని డబ్బులు ఇచ్చినా తీసుకున్నారు. మరికొందరు ఎందుకుఇంత తక్కువ ఇస్తున్నారని నిలదీశారు. ఓటు మాత్రం ఎవరికి వేశారో ఆ పరమాత్ముడికే తెలియాలి. ఎన్ని నిబంధనలు ఉన్నా, మరెంత నిఘా ఉన్నా పెద్దఎత్తున డబ్బు వెదజల్లారు. మద్యం పారించారు. చివరి రెండు రోజులు ఇంటింటికి డబ్బులుపంచారు. కోట్లాది రూపాయలు గుమ్మరించినా, వేలాదిలీటర్ల మద్యం పారించినా మరొకపక్క అంతోఇంతో ఓటు బ్యాంకు ఉందని చెప్పుకున్నా, కచ్చితంగా గెలుస్తామనే నమ్మకం చాలామంది నేతల్లో లేదు. మనకే ఓటువేశారా? పోటీచేస్తున్న అందరి అభ్యర్థుల వద్ద డబ్బులు తీసుకున్నారని, మనకే ఓటు వేశారనే నమ్మకం ఏమిటి? తదితర ప్రశ్నలు అన్నిపార్టీలను కలవరపరుస్తున్నాయి. అంతేకాదు తాము పంపిణీ చేసిన డబ్బు ఓటర్లకు చేరిందా? మధ్యలోవారు భోంచేశారా? అనే అనుమాలు తీర్చుకోవడం కోసంమళ్లీ పరిశీలకులను పంపుతున్నారు. వీళ్ల చెప్పేది వాస్తవమా? కాదా? మళ్లీ అనుమా నమే. ఒక జిల్లాలో అభ్యర్థి ఓటుకు రెండువేల చొప్పున పంచాలని డబ్బుఇచ్చి పంపితే కానీ పంచింది వెయ్యి రూపాయలని తెలియడంతో విస్తుపోయారు. చేసేదిఏమీలేక మిగిలిన వెయ్యి రూపాయలు తానేస్వయంగా పంపిణీచేసివచ్చారు ఓ అభ్యర్థి. ఎన్నో నియోజకవర్గాల్లో మధ్యవర్తులు లక్షలాది రూపాయలు భోంచేసినట్టు ఆరోపణలు రావడంతో ఘర్షణలు కూడా జరిగాయి. కొన్ని పోలీసు స్టేషన్‌వరకు వెళ్లాయి. మరి కొన్నిసార్లు రవాణా చేస్తున్నప్పుడు పోలీసులు పట్టుకున్న డబ్బును నిందితులు తారుమారు చేసి కొంత స్వాహా చేసినట్లుకూడా కొన్ని ప్రాంతాల నుంచి సమాచారం. పోలీసుల లోపాయికారీతనంతో చేతులు కలిపి డబ్బులు భోంచేసినట్లు కూడా కథనాలు వెలువడ్డాయి. ఈసారి తెలంగాణలో కులాలవారీగా కూడా ఓట్లుచీలిపోయినట్లు చెబుతున్నారు. పైకి కన్పించకపోయినా ఓట్ల రూపంలో ఇవి ఎంలలో చేరుకున్నట్లు చెబుతున్నారు. సమాజంలో నిర్లక్ష్యానికి గురవుతూ అణగదొక్కబడుతున్న వర్గాలన్నింటినీ ఏకం చేయాలనే ప్రయత్నం ఈసారికూడా సఫలీకృతంకాలేదనే చెప్పొచ్చు. ఏదిఏమైనాపథకాలు, పాపాలు పక్కనపెట్టి కొన్నిప్రాంతాల్లో అభ్యర్థులను కులప్రాతిపదికన చూసి ఓట్లు వేసినట్లు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఏ ఓటు ఎటోచెప్పలేనిస్థితి. పైకి ఎంతగంభీరంగా కన్పించినా పత్రికా విలేకరుల సమావేశాలుపెట్టి తమపార్టీకే విజయమని ఎవరికివారు చెప్పుకుంటున్నా ప్రతి నాయకుడిలో అనుమానం, భయం రాజ్యమేలుతున్నది. దీనికితోడు కొందరిలో ఇవిఎంల మీద కూడా అనుమానాలున్నాయి. వాటి భద్రత విషయంలో ఎన్నికల కమిషన్ ఎంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా నమ్మకం లేక తమ పార్టీకి చెందిన కార్యకర్తలను ఇరవైనాలుగు గంటలపాటు స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్‌కేంద్రాలకు తీసుకు వచ్చేవరకు కాపలా ఉండే విధంగా ఎవరికివారు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇక ఈ ఎన్నికల ఫలితాలపై కోట్లాది రూపాయల పందాలు కడుతున్నారు. తెలంగాణవారే కాదు పొరుగునున్న ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి వచ్చి కోట్లాది రూపాయల బెట్టింగ్ కాస్తున్నారు. కొందరు క్రికెట్ బుకీ లను రంగంలోకి దించినట్లు చెబుతున్నారు. మొత్తం మీద ఈ ఎన్నికల్లో పెట్టిన ఖర్చు, పంపిణీ జరిగిన తీరతో ప్రస్తుతం పడుతున్న టెన్షన్ చూస్తే మన ప్రజాస్వామ్యం ఎలా వర్ధిల్లుతున్నదో అద్దంపడుతున్నది. ●

# తాత్కాలిక ఉపశమనం శాశ్వతం కావాలి


డి.కోలాహలం రామ్‌కిశోర్

ఇజ్రాయెల్ తన బలమైన సైనిక శక్తితో గాజాపై ప్రతీకార దాడులతో విరుచుకుపడింది. గాజాలోని హమాస్ తీవ్రవాదులను అంతం చేస్తున్నామనే నెపంతో గాజా పౌరులపై కూడా దాడులు చేసింది. బాంబుల వర్షం కురిపించింది. మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు వేల సంఖ్యలో మరణించారు. మొత్తంగా 13వేల మంది చనిపోయారని చూచాయగా లెక్క తేలింది. అసలు ఎన్ని మరణాలు సంభవించాయో ఇంకా పూర్తి సమాచారం గణాంక వివరాలతో బయటకు రాలేదు. ప్రస్తుతం తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం కాస్త గాజా ప్రజలకు ఊపిరిపీల్చుకునే అవకాశం దక్కింది. యుద్ధ విరమణకు మరో రెండు రోజులు పొడిగించేందుకు ఇజ్రాయెల్ హమాస్‌ల మధ్య తాజాగా తాత్కాలిక అంగీకారం కుదరటం మంచిదే అయింది. సుమారు 23 లక్షల గాజా ప్రజలకు తాత్కాలిక ఉపశమనం దొరికింది. ఇరుపక్షాలు బందీలను విడుదల చేయడం మంచిదే. ఆ సంఖ్య సంపూర్ణంగా జరగాలి. గాజా బాధితులకు ఈ శాంతియుత పరిణామాలు కొంత ఊరటను కలిగించాయి. పలు దేశాలు అందించే మానవతా సహాయం ఎలాంటి ఆటంకాలు లేకుండా బాధితులకు చేరటంలో అనేక అవరోధాలు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం అరకొర సహాయం వారికి ఏ మాత్రం సరిపోవడం లేదు. ఐక్యరాజ్యసమితి విభాగాలు, ఇతర దేశాలు తమకు తోచిన సహాయం చేస్తున్నాయి. ఆహారం, మెడిసిన్, పాలు, దుస్తులు, నీరు, పెట్రోలు, ఇతర నిత్యవసర వస్తువులు అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నాయి. మన భారతదేశం కూడా తనవంతు సహాయం నిండుమనసుతో చేస్తుంది. యుద్ధ మారణకాండను చూసి ప్రపంచ ప్రజల సానుభూతి వెల్లువలా గాజా బాధితుల పక్షాన నిలిచింది. ఇజ్రాయెల్ జనవాసాలపై, ఆస్పత్రులపై, స్కూళ్లపై విచక్షణారహితంగా బాంబుల వర్షం కురిపించటాన్ని ప్రపంచ ప్రజలు ర్యాలీలు నిర్వహిస్తూ తమ నిరసనను తెలుపుతున్నారు. యుద్ధం పూర్తిగా ఆగిపోవాలి. ఇజ్రాయెల్ ఆగడాలను పూర్తిగా బలపరుస్తున్న అమెరికా, ఇతర ఐరోపా దేశాలు తమ దృష్టి కోణాన్ని మార్చుకోవాలి. గాజాలో శాశ్వత శాంతికోసం ఇజ్రాయెల్‌పై తమ ఒత్తిడిని పెంచాలి. ఇజ్రాయెల్‌పై యుద్ధ నేరారోపణలను చేయాలి అని వారి స్వదేశ పౌరులు ప్రదర్శనల ద్వారా వారి ప్రభుత్వాలను డిమాండు చేస్తున్నాయి. అలాగే హమాస్, ఇజ్రాయెల్‌పై చేసిన అమానుష, ఆకస్మిక దాడులను జరిపి మారణకాండను, కిడ్నాపింగ్‌లను కూడా బలంగా ప్రపంచ దేశాలు ఎలాంటి షశభిషలు లేకుండా ఖండించాలి. దానితోపాటు ఈ దాడులకు గత 76 యేళ్లుగా ఇజ్రాయెల్ పాలస్తీనా ప్రజల పట్ల అనుసరించిన అక్రమ నిర్బంధాలు, అణచివేతలే కారణమన్న సత్యాన్ని కూడా ప్రపంచ ప్రజలకు ఆదేశాలు ప్రకటించాలి. గడిచిన చరిత్ర తేటతెల్లగా ప్రపంచం ముందు ఉంది. చరిత్రను ఎవరు వక్రీకరించినా నిజాలు దాగవు. సత్యాన్ని ఎవరు ఎన్ని రకాలుగా తమ మీడియాల శక్తి ద్వారా మసిబూసి మారేడు కాయ చేయాలన్నా అది నేటి ఆధునిక యుగంలో అసాధ్యం. సత్యాన్ని ప్రకటించడానికి అదేశాలకు ధైర్యం, నిజాయితీ కావాలి. తమ దేశాల ఆర్థిక ప్రయోజనాల కోసం ఆ దేశాలు ఇజ్రాయెల్‌ను బలపరుస్తున్నాయనేది ప్రపంచానికి తెలుసు. మొదటి నుంచి అమెరికా ప్రపంచ దేశాలపై తన గుత్తాధిపత్యం కోసం నాటో కూటమి ద్వారా చేస్తున్న ప్రయత్నాలు ప్రపంచానికి తెలిసిందే. ఇందులో దాపరికం లేదు. ఇజ్రాయెల్‌ను బలపర్చడంలో నాటో కూటమి ఆర్థిక సామ్రాజ్య విస్తరణనే కారణం. యుద్ధ విరమణ సంధికాలం ముగిసిన వెంటనే తమ సైన్యం గాజాను తిరిగి చెరపడతామని, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చేసిన ప్రకటన ఆయన తన కర్కశత్వాన్ని, కృరత్వాన్ని, మరోసారి వెల్లడిచేశారు. ఈ యుద్ధోన్మాది ప్రకటన పశ్చిమాసియాతోపాటు ప్రపంచ శాంతి సుస్థిరతకు కూడా తీవ్రంగా చేటుచేస్తాయి. ఈ విషయంలో అలసత్వం ప్రదర్శిస్తే, వాస్తవాలను విస్మరిస్తే ప్రపంచానికే ప్రమాదం. ఈ పరిస్థితులు మరింతగా దిగజారకుండా ఉండాలంటే మరో ప్రపంచ యుద్ధం జరగకూడదనుకుంటే తాత్కాలిక ఒప్పందాలు లాంటి కంటితుడుపు చర్యలు సరిపోవు. గాజాలో మారణకాండ పూర్తిగా ఆగిపోవాలి. తక్షణం యుద్ధ విరమణ పూర్తిస్థాయిలో జరగాలి. మొన్న స్పెయిన్‌లో ఈయూ, అరబ్, ఉత్తర ఆఫ్రికా దేశాలు పిలుపిచ్చినట్లు ఇజ్రాయెల్ తన యుద్ధోన్మాదాన్ని తక్షణం విరమించాలి. గాజా పునర్నిర్మాణానికి, శాంతికి ఆర్థికంగా నిలదొక్కకోవడానికి ప్రపంచదేశాల సహకారం అవసరం. ఈ విషయంలో అమెరికా, నాటో కూటమి కూడా మానవత్వంతో ముందుకు రావాలి. ●

# బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడమే మార్గం!

ఎస్. కిష్టయ్య

ఇష్టం లేని పనిని వివిధ కారణాల వల్ల బలవంతంగా చేయిస్తూ శ్రమ దోపిడీకి గురి చేయడమే బానిసత్వం. పిల్లలతో బలవంతంగా పనిచేయించుకోవడం, బలవంతపు పెళ్లిళ్లు, ఇళ్లల్లో వెట్టిచాకిరి, వ్యవసాయ కూలీలు, పిల్లలను అమ్మడం, ఇటుక బట్టీలు, బలవంతపు పడుపు వృత్తి, పిల్లల అక్రమ రవాణా లాంటి వివిధ రూపాలలో బానిసత్వం కనిపిస్తున్నది. భయపెట్టి హింసించి, మోసగించి, బెదిరించి వివిధ రకాలుగా శ్రమదోపిడీ జరగడం అనునిత్యం జరుగుతున్నదే. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి జరిగితే తప్ప పరిష్కారం లేదని విజ్ఞుల భావన. ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విధిలేక బాలకార్మికులుగానే ఉండిపోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కారణాల రీత్యా బడికి వెళ్లలేక మరికొందరు బాలలు తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడిపడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్తోమత లేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హోటళ్లు, కిరణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పనులకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్ల వదిలి, వెట్టిచాకిరి చేస్తున్న బాలలకు విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం. యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని భారత రాజ్యాంగంలోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసిపిల్లల బంగారు కలలు చెదిరిపోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత



పని చేయించుకునే యాజమాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించకపోవడం ఆక్షేపణీయం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజ్యాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగచేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించుకోవడం అపరాధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాలలో గనులలో ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని శక్తికి మించిన పనులలో నియమించరాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియమించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశించింది. కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలా మంది పిల్లలు బాలకార్మికులుగానే మిగిలిపోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈ నాటికీ ఫలించని కలగానే మిగిలిపోతున్నది. ప్రపంచ బాలకార్మికుల్లో మూడో వంతు మంది మనదేశంలోనే ఉన్నారని ఒకఅంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. ఐదు నుండి పదిహేను సంవత్సరాలలోపు వయసు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాలలో నమోదు కాని, మధ్యలో మానివేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండుగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవత్సరం నవంబరు 24 నుండి 29వరకూ బడి బయట ఉన్న పిల్లలనందరినీ పాఠశాలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత యేటా ఆ కార్యక్రమాన్ని అమలు చేస్తూనే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడంలేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి, నిర్బంధప్రాథమిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవగాహన కల్పించాలి. బాలకార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధారపడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి. ●

### అమెరికాలో ఘోరం: భారతీయ విద్యార్థిని బంధించి..

# పైపులతోకొట్టి హింసించిన దుండగులు



**వాషింగ్టన్, డిసెంబరు 1 :** అమెరికాలో కొన్ని నెలల పాటు కొందరు వ్యక్తుల చేతిలో తీవ్ర హింసలకు గురైన భారత విద్యార్థిని పోలీసులు రక్షించారు. ఏడు నెలలపాటు తీవ్ర వేదనకు గురైన ఒక భారతీయ విద్యార్థిని తాజాగా అమెరికా పోలీసులు రక్షించారు. అతడిని బంధించి మూడు ఇళ్లలో బలవంతంగా పని చేయించారని, కనీసం అతడికి బాత్రూమ్ సదుపాయం లేకుండా వేదనకు గురిచేశారని గుర్తించారు. పీవీసీ పైపులతో అతడిని శారీరకంగా హింసించినట్లు తెలుస్తోంది. మిస్సోరి రాష్ట్రంలోని సెయింట్ చార్లెస్ కౌంటీలో జరిగిన ఈ ఘటనలో పోలీసులు ముగ్గురు వ్యక్తుల్ని అరెస్టు చేశారు. వారిపై కిడ్నాప్, మానవ అక్రమ రవాణా, దాడి వంటి నేరాభియోగాలు మోపారు. ప్రస్తుతం బాధితుడిని రక్షించిన పోలీసులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుడు వెల్లడించిన వివరాలు, కోర్టు పత్రాల ప్రకారం బాధితుడి పేరును పోలీసులు బయటకు వెల్లడించలేదు. అతడు మిస్సోరి యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో చదువుకునేందుకు ఎన్నో ఆశలతో గతేడాది అమెరికా వచ్చాడు. ఈ ఏప్రిల్‌లో సదరు విద్యార్థిని నిందితుడు వెంకటేశ్ ఆర్ సత్తారు తన ఇంటికి తీసుకువచ్చాడు. వారిద్దరూ బంధువులు కూడా. ఆ తర్వాత నుంచి బలవంతంగా ఇంటి పనులు చేయించడం మొదలు పెట్టాడు. రోజంతా పనిచేయాల్సి వచ్చేదని బాధితుడు తెలిపాడు. సత్తారు తన ఐటీ సంస్థతోపాటు అతడికున్న మూడు ఇళ్లలో కూడా పనులు చేయించేవాడు. గత ఏడు నెలలుగా అతడిని ఒక బేస్‌మెంట్‌లో బంధించారు. అక్కడే కాంక్రీట్ ఫ్లోర్‌పైనే నిద్రించాల్సి వచ్చేది. అక్కడ కనీసం బాత్రూమ్ సదుపాయం లేదని ఆ అభియోగాలను బట్టి తెలుస్తోంది. కేవలం మూడు గంటలు మాత్రమే నిద్రపోనిచ్చేవారని, సరిగా తిండి కూడా పెట్టలేదని బాధిత విద్యార్థి తెలిపాడు. బంధించి కూడా తనపై సిసికెమెరాల ద్వారా నిఘా పెట్టారన్నాడు. ఇచ్చిన పని సరిగా చేయకపోతే, ముగ్గురు నిందితులు అతడిని తీవ్రంగా కొట్టేవారు. కొన్నిసార్లు దుస్తులు తీయించి, ఒళ్లంతా కుళ్లబొడిచేవారు. ఎలక్ట్రిక్ వైర్లు, పివిసి పైపులతో దాడి చేసేవారు. అతడి ఒంటిపై గాయాలున్నాయని, పలుచోట్ల ఎముకలు చిట్లాయని, ఇదొక అమానవీయ ఘటన అని కోర్టు పత్రాల్లో అధికారులు పేర్కొన్నారు. 911 వచ్చిన ఫోన్ కాల్ ద్వారా పోలీసులు సత్తారు ఇంటికి వెళ్లారు. అయితే వారిని లోపలికి రానివ్వలేదు. అదే సమయంలో బేస్‌మెంట్ నుంచి బాధిత విద్యార్థి పరిగెత్తుకొచ్చాడని, అప్పుడు అతడు ఒంటినిండా గాయాలతో, వణుకుతూ కనిపించాడని వెల్లడించారు. సత్తారుతోపాటు మిగతా ఇద్దరు నిందితులు నిఖిల్‌వర్మ, శ్రావణ్ వర్మ తన స్టూడెంట్ వీసా కోసం సహకరిస్తున్నారని భావించానని, అయితే వారు తన పత్రాలను ధ్వంసం చేశారని ఆ విద్యార్థి ఆరోపించాడు.

సత్తారు ధనవంతుడని, భారత్‌లోని రాజకీయ నేతలతో సంబంధాలున్నట్లు చెప్పాడు. అతడు ఒక రింగ్‌లీడర్ అని పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం అతడిపై మానవ అక్రమ రవాణాకు దోహదం చేసేలా పత్రాలను దుర్వినియోగం చేస్తున్నాడనే అభియోగాలను మోపారు.

# భారత్‌లోనే కర్బన ఉద్గారాలు తక్కువ

## కాప్28 సదస్సులో మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ, డిసెంబరు 1 :** ప్రపంచవ్యాప్తంగా కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు సమిష్టికృషితో ముందుకురావాల్సి ఉందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రీన్‌క్రెడిట్ కార్యాచరణ అనేది సాధ్యం అవుతుందని, కర్బన ఉద్గారాల తగ్గింపులో ప్రజలభాగస్వామ్యం కూడా అనివార్యమన్నారు. దుబాయిలో జరిగిన కాప్28 వాతావరణ సదస్సులో ప్రధానిమోడీ ప్రసంగించారు. జనాభా తక్కువ ఉన్న ఇతర దేశాలతోపోలిస్తే భారత్‌లో కర్బన ఉద్గారాలు అత్యంత తక్కువ అని అన్నారు. ప్రపంచ జనాభాలో 17శాతంగా భారత్ జనాభా ఉందని, ప్రపంచస్థాయి కర్బన ఉద్గారాల విడుదలలో భారత్ వాటా కేవలం నాలుగుశాతం మాత్రమేనన్నారు. ఎన్డీసీ లక్ష్యాల సాధనలో భారత్ శరవేగంగా ముందుకు వెళుతోందన్నారు. శిలాజ ఇంధన లక్ష్యాలను గడువుకు తొమ్మిదేళ్ల ముందే సాధించామని ప్రధానిమోడీ అన్నారు. గతశతాబ్దంచేసిన తప్పులను సవరించుకునేందుకు మనకు ఎంతో సమయం లేదని, ప్రతి దేశం కూడా ఇందుకోసం ఎన్డీసీ లక్ష్యసాధనకోసం శరవేగంగా ముందుకు కదలాలని సూచించారు. కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్(కాప్)అనేది ఐక్యరాజ్య సమితి పరానయవరణ పరిరక్షణ, వాతావరణలో మార్పులపై చేసే కార్యాచరణను రూపకల్పనలో నిర్ణయాత్మక మండలిగా పనిచేస్తోంది. పర్యావరణ మంత్రిత్వశాఖ ఇప్పటికే భారత్‌లో సానుకూలథృక్పథంతో ముందుకు పోతున్నట్లు మోడీ తెలిపారు. జీవనశైలి పర్యావరణ ఉద్యమాన్ని నడపించేందుకు మోడీ 2021లోనే స్వయంగాప్రకటన చేసారు. ఎన్డీసీ నిర్ణయించిన భూతాపం కట్టడికి భారత్ ముందుగానే కృషిని ప్రారంభించింది. ప్రపంచవ్యాప్తంగా భూతాపం 1.5 డిగ్రీలు సెల్సియస్‌గా ఉండేవిధంగా కృషిజరగాలని ఎన్డీసీ నిర్ణయించింది. ఈ సదస్సులో మోడీతోపాటు కాప్ 28 అధ్యక్షుడు సుల్తాన్ అల్‌జబేర్, సమితి వాతావరణ మార్పుల కమిటీ అధ్యక్షుడు సైమన్ స్టీల్‌కూడా పాల్గొన్నారు. సంపన్న దేశాలు తమ వద్ద ఉన్న సాంకేతికపరిజ్ఞానాన్ని ఇతర దేశాలకు అందించాలని, దీనివల్ల వాతావరణ మార్పులపై అన్ని దేశాలు సమిష్టికృషి చేసేందుకు వీలుకలుగుతుందనిమోడీ నొక్కిచెప్పారు.

# మహిళా శక్తిని తొక్కిపెడుతున్న ఆర్ఎస్ఎస్

## కేరళలో వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ



**వాయనాడు, డిసెంబరు 1:** బిజెపి సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ కూడా రాజకీయాల్లో మహిళలు ఎదగాలనికోరుకోలని, అధికారంలో మహిళల భాగస్వామ్యాన్ని వ్యతిరేకించిందని రాహుల్ గాంధీ అన్నారు. అదే కాంగ్రెస్ పార్టీ అయితే అధికారంలో మహిళల భాగస్వామ్యం పెరగాలని ముందునుంచీ కోరుకుంటున్నదని పేరొనకన్నారు. వచ్చే పదేళ్లలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పదిశాతం మహిళలకు కేటాయిస్తుందని అన్నారు. కేరళ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించినసదస్సులో రాహుల్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ మొత్తం చరిత్రలో మహిళల భాగస్వామ్యం కోరుకున్న దాఖలాలులేవని అన్నారు. ఆర్ఎస్ఎస్ విభాగాల్లోని వివిధ పదవుల్లోకి మహిళలను ఇప్పటివరకూ అనుమతించలేదన్నారు. తాను ఇదే ప్రస్తావనకు తెస్తే ఆర్ఎస్ఎస్ నాయకత్వం తమకు మహిళా విభాగాలూ ఉన్నాయని చెప్పారని గుర్తుచేసారు. అయితే వారికి ఇలాంటి మహిళా సంఘాలు ఉన్నాయా అన్నది కాదని, ఆర్ఎస్ఎస్ అధికారపదవుల్లో మహిళల భాగస్వామ్యం ఉన్నదా అన్నదే ప్రశ్నిస్తున్నామని రాహుల్ అన్నారు. తమ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా వచ్చే పదేళ్లలో కనీసం 50 శాతం మంది మహిళలు ముఖ్యమంత్రులు కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. పార్టీకి ఇదొక మంచి లక్ష్యమని లక్ష్యసాధనకు కృషిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నేటినుంచి పదేళ్లలోపే ఈ లక్ష్యం సాధనకు కార్యోన్ముఖం అవుతుందన్నారు. ప్రస్తుతం మనకు ఒక్కరు కూడా మహిళా ముఖ్యమంత్రి లేరని అయితే కాంగ్రెస్ పార్టీలో ఉన్న మహిళా నేతల్లో మంచి లక్షణాలున్నవారున్నారని, వారికి ముఖ్యమంత్రి అయ్యే సాధన సంపత్తి కూడా మెండుగా ఉందన్నారు.

# గాజాపై ఇజ్రాయెల్ కృత్రిమమేధతో టార్గెట్ల ప్రయోగం



**గాజా(పాలస్తీనా), డిసెంబరు 1:** ఇజ్రాయెల్, పాలస్తీనా హమాస్ మధ్య జరుగుతున్న పోరాటంలో గాజా ప్రాంతం నలిగిపోతోంది. వారం రోజుల తర్వాత మళ్లీ ఇజ్రాయెల్ కాల్పులు, బాంబుదాడులు ముమ్మరం కావడంతోప్రజలు భీతిల్లిపోతున్నారు. రెండు నెలలుగా జరుగుతున్న పోరాటంలో ఇప్పటివరకూ 14 వేలమంది వరకూ చనిపోయినట్లు తెలుస్తోంది ఇజ్రాయిల్ గాజాపై వైమానిక దాడులకు పూనుకోవడంతో అనేకమంది సమిధలుగా మారిపోతున్నారు. అటు భూమిపై నుంచి గగనతలం మీదునుంచి కూడా దాడులు నిర్వహించడంతో గాజా వాసులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. 11రోజుల పోరాటంలో కూడా ఫస్ట్ కృత్రిమ మేధ వార్'గా పిలుస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న యుద్ధంలో ఇజ్రాయిల్ రక్షణశాఖ మొత్తం కృత్రిమ మేధను వినియోగిస్తోంది. టార్గెట్లను ఎంచుకునేందుకు ఎఐఎంతో ఉపకరిస్తోందని చెపుతోంది. గాస్పెల్, ఆల్కెమిస్ట్, డెప్త్ ఆఫ్ విజడమ్ వంటి వ్యవస్థలను ఇందుకోసం వినియోగించింది. గాస్పెల్ వనయవస్థలో ఆటోమేటిక్ ఆయుధాలు లక్ష్యం ఛేదించేందుకు శరవేగంగా కదులుతాయి. ఇజ్రాయిల్ డిఫెన్స్ పరంగా చూస్తే ఇప్పటికే 27 రోజుల్లో 12వేల టార్గెట్లు ఛేదించామని చెపుతోంది. సగటున రోజుకు 444 టార్గెట్లు ఛేదించామని వెల్లడించింది. హమాస్‌వేట కోసం, హమాస్ స్థావరాలకోసం కూడా ఈ గాస్పెల్ టార్గెట్లనే వినియోగిస్తోంది. 30వేలనుంచి 40వేలమందివరకూ సందేహాస్పద మిలిటెంట్లు ఉన్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ డేటా విభాగం అనుమానిస్తోంది. వీరందరినీ అంత మొందించడమే లక్ష్యంగా ఇపుడు ఇజ్రాయిల్ గాస్పెల్ ఎఐ వ్యవస్థను వినియోగిస్తోంది. గతంలో ఇజ్రాయిల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్‌కు మ్యాట్రిక్స్ డిఫెన్స్ భాగస్వా మ్యంతో కృత్రిమ మేధ టూల్స్ అభివృద్ధి చేసారు. టార్గె ట్లను అవే ఎంపిక చేసుకుని లక్ష్యాలను ఛేధి స్తుంటాయి. స్పైస్ బాంబుల్లోకి ఇప్పటికే రాఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ కృత్రిమ మేధనుచొప్పించింది. బాంబుల విభాగం తోపాటు నిఘాకోసం వినియోగించి అన్ని టెక్నాలజీల్లోను కృత్రిమమేధను అమలు చేస్తోంది.

## ఒడిశాలో ఘోరప్రమాదం, ఎనిమిది మంది మృతి



**భువనేశ్వర్,డిసెంబరు 1:** ఒడిశాలో ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. కియోంఝర్ జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఆగి ఉన్న ట్రక్కును వేగంగా దూసుకొచ్చిన వ్యాన్ ఢీకొట్టడంతో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. 20వ జాతీయ రహదారి బలిజోడి గ్రామ సమీపంలో ఉదయం ఐదు గంటలకు ఈప్రమాదం జరిగింది. ఈఘటనలో 12 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. వీరిలో ముగ్గురిపరిస్థితి విషమంగా ఉండటంతో కలకత్తా ఆసుపత్రికితరలించారు. ప్రమాదంధాటికిజీపు ముందుభాగం నుజునుజ్జుఅయింది. ప్రమాదానికి కారణమయిన వ్యాన్‌డ్రైవర్ పరారీలో ఉన్నాడు. ఆతని కోసం గాలిస్తున్నారు. ఘటగావ్‌లో ఉన్న మాతాతారిణి ఆలయానికి వెళుతుండగా ఈప్రమాదం జరిగిందన్నారు. మృతుల్లో ముగ్గురు మహిళలున్నారని వారంతాగంజాం జిల్లాలోని పొడమరి గ్రామానికి చెందినవారని అన్నారు. బాధితుల్లో పలువురు మాజీ రాజ్యసభ సభ్యుడురేణు బాలప్రధాన్ బంధువులు ఉన్నారని పోలీసులు చెప్పారు.



### కైలాస దేశంతో ఒప్పందం..

# పరాగ్వేలో కీలక అధికారి పదవికి గండం!

**బ్యూనస్ ఎయిర్స్, డిసెంబరు 1:** వివాదాస్పద స్వామిజీ నిత్యానంద మళ్లీ వార్తల్లో నిలిచారు. ఆయన స్థాపించిన యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాసతో ఒప్పందం చేసుకున్నందుకు పరాగ్వే వ్యవసాయ శాఖమంత్రి పదవికి రాజీనామా చేశారు. మరోవైపు ఇదే తరహాలో నిత్యానంద దక్షిణ అమెరికాలోని పలువురు ప్రభుత్వాధికారులను తప్పుదోవ పట్టించినట్లు సమాచారం. ఈ యేడాది మొదట్లో యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాస ప్రతినిధులు జెనీవాలో నిర్వహించిన ఐరాస సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కైలాసతో దౌత్యసంబంధాల ఏర్పాటుకు కృషి చేస్తానని అంతర్జాతీయ వేదికలపై కైలాసదేశ సార్వభౌమత్వానికి గుర్తింపు లభించేలా మద్దతు ఇస్తామని పరాగ్వే వ్యవసాయ మంత్రిత్వశాఖలోని ముఖ్యఅధికారి ఆర్నాల్డ్ చమర్రో ఓ ప్రకటనపై సంతకం చేశారు. అయితే దీనిపై పరాగ్వేలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. మరోవైపు ఇదో కుంభకోణమని ఆరోపిస్తూ నెటిజన్లు సామాజిక మాధ్యమాల్లో తూర్పారపట్టారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఆర్నాల్డ్ తన పదవికి రాజీనామా చేశారు. అమెరికా, కెనడాకు చెందిన స్థానిక నాయకులతో కూడా కైలాస ప్రతినిధులు ఇదే తరహాలో పలు ఒప్పందాలు చేసుకున్నట్లు సమాచారం. ఈ ప్రకటన గురించి ఆర్నాల్డ్ చమర్రో స్థానిక వార్తాసంస్థతో మాట్లాడుతూ 'యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాస ఎక్కడుందో నాకు తెలియదు. మౌలిక సదుపాయాలు, నీటి పారుదలకు సంబంధించి పరాగ్వేకు సాయం చేస్తామని కైలాస ప్రతినిధులు ముందుకు రావడంతో నేను ప్రకటనా పత్రాలపై సంతకం చేశాను' అని తెలిపారు. మరోవైపు పరాగ్వేలోని స్థానిక మున్సిపాలిటీలతో చేసుకున్న ఒప్పందాలకు సంబంధించిన ప్రతులను కైలాస సామాజిక మాధ్యమ ఖాతాల్లో ఉంచడంతో దానిపై తీవ్ర దుమారం చెలరేగింది. గతంలో అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రంలోని నెవార్క్ నగర యంత్రాంగాన్ని కూడా కైలాస ప్రతినిధులు ఇదే తరహాలో మోసం చేశారు. ఈ మేరకు నెవార్క్ నగర యంత్రాంగం ఒక ప్రకటన విడుదల చేసింది.


నిత్యానంద భారత్‌లో అత్యాచారం సహా వివిధ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే ఆయన 2019లో దేశం విడిచి పారిపోయారు. తర్వాత ఈక్వెడార్ సమీపంలోని ఓ ద్వీపంలో ఉన్నట్లు ఇంటర్‌పోల్ వర్గాలు తెలిపాయి. ఆ ద్వీపానికే యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాస అని పేరు పెట్టి తనను తాను ప్రధానిగా ప్రకటించుకున్నారు. కైలాసకు సొంతంగా డాలర్, రిజర్వ్ బ్యాంకు, జెండా, పాస్‌పోర్టును తీసుకొచ్చారు. అనంతరం కైలాస ప్రతినిధిగా చెబుతూ విజయప్రియ నిత్యానంద అనే మహిళ ఈ యేడాది ఫిబ్రవరిలో జెనీవాలో జరిగిన ఐరాస సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ నిత్యానందను భారత్ వేధిస్తోందని ఆరోపించారు.

# మణిపూర్‌లో భారీ చోరీ రూ.18.85కోట్లు దోచుకెళ్లిన సాయుధ దుండగులు

**ఇంఫాల్,డిసెంబరు 1 :** గత కొన్ని నెలలుగా రెండు జాతుల మధ్య నెలకొన్న ఘర్షణలతో అట్టుడుకుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో భారీ చోరీ జరిగింది. గత కొన్నినెలలుగా రెండు జాతుల మధ్య నెలకొన్న ఘర్షణలతో అట్టుడు కుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో భారీ చోరీ జరిగింది. ఉఖ్రుల్ జిల్లాలలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో దుండగులు కోట్ల కొద్దీ నగదు దోచుకెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బ్యాంక్ మేనేజర్, సిబ్బంది రోజు లావాదేవీలు, డిపాజిట్ కార్యకలాపాలను ముగించారు. కస్టమర్లు లోపలికి రాకుండా బ్యాంకు బయట ఉన్న మెయిన్ డోర్‌ను మూసేసి లోపల పనిచేసుకుంటున్నారు. ఆ సమయంలో సుమారు 10 మంది గుర్తు తెలియని సాయుధ దుండగులు అకస్మాత్తుగా లోపలికి ప్రవేశించారు. స్ట్రాంగ్ రూమ్ దగ్గర విధుల్లో ఉన్న బ్యాంక్ మేనేజర్, సెక్యూరిటీ సిబ్బందిపై దాడి చేశారు. అనంతరం బ్యాంకులో ఉన్న రూ.18.85కోట్ల నగదును దోచుకుని అక్కడి నుంచి ఉడాయించారు. ఈ దొంగతనానికి సంబంధించిన దృశ్యాలు బ్యాంకులోని సీసీటీవీ ఫుటేజ్‌లో నిక్షిప్తమయ్యాయి. దుండగులు ఏకే రైఫిల్స్ సహా పలు ఆయుధాలతో లోపలికి ప్రవేశించినట్లు సీసీటివిలో రికార్డయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దుండగుల్ని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాగా, మే3న జాతి ఘర్షణలు చెలరేగిన తర్వాత మణిపూర్ రాష్ట్రంలో ఇది మూడో భారీ బ్యాంకు దోపిడీ ఘటన కావడం గమనార్హం.

# బెంగళూరులో 44 స్కూళ్లకు బాంబు బెదరింపులు


**బెంగళూరు,డిసెంబరు 1:** బెంగళూరులో పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. రెండు విడతలుగా ఈ బెదిరింపులు రావడం సంచలనంగా మారింది. కర్ణాటక రాజధాని




బెంగళూరులోని పదుల సంఖ్యలో పాఠశాలలకు శుక్రవారం బాంబు బెదిరింపులు వచ్చాయని పోలీసులు తెలిపారు. పాఠశాలల్లోనే బాంబులు పెట్టామని సదరు ఈ మెయిళ్లలో పేర్కొనడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వణికిపోయారు. నేటి ఉదయం తొలుత ఏడు ప్రైవేటు స్కూళ్లకు ఈ బెదిరింపు మెయిళ్లు రాగా ఆ తర్వాత కొద్దిసేపటికే మరికొన్ని విద్యాసంస్థలకు అదే తరహాలో బెదిరింపులు వచ్చాయి. తొలుత ఆ సంఖ్య15 అని ఉండగా తర్వాత 44కు చేరింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులను పాఠశాలలను నుంచి బయటకు పంపించారు. తర్వాత వారు బాంబుస్క్వాడ్ తనిఖీలు చేపట్టింది. వైట్‌ఫీల్డ్, కోరమంగళ, బసవేశ్వరనగర్, యెళహంక సదాశివకుమార్‌లోని పాఠశాలలకు ఈ బెదిరింపులు వచ్చాయి. ఒక స్కూల్ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నివాసానికి అతి సమీపంలోని పాఠశాలకు కూడా ఈ మెయిల్ రాగా .. ఆయన స్వయంగా అక్కడకు వెళ్లి దానిని పరిశీలించారు. ఈ క్రమంలో ఒక పాఠశాల విద్యార్థి తల్లిదండ్రులకు అడ్వైజరీ జారీ చేసింది.ఈ రోజు మన పాఠశాల అనూహ్య పరిస్థితిని ఎదుర్కొంది. గుర్తు తెలియని వర్గాల నుంచి ఒక మెయిల్ వచ్చింది. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని.. తక్షణమే వారిని ఇళ్లకు పంపివేయాలని నిర్ణయించుకున్నా అని పేర్కొంది. గత ఏడాది కూడా బెంగళూరులోని ఏడు పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. అయితే, తర్వాత అవి నకిలీ బెదిరింపులే అయి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే ఈ మెయిళ్లు పంపిన వారికోసం గాలిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు బెదిరింపులు వచ్చిన పాఠశాలల సంఖ్య పెరగడం ఆందోళన కలిగిస్తోంది.

# ఎక్కువ మంది పిల్లల్ని కనండి..

# రష్యన్ మహిళలకు పుతిన్ విజ్ఞప్తి



**మాస్కో,డిసెంబరు 1 :** రాబోయే రోజుల్లో రష్యా జనాభా పెంచడమే లక్ష్యంగా పెట్టుకోవాలని దేశ మహిళలను అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ విజ్ఞప్తి చేశారు. రష్యా రాజధాని మాస్కోలో జరిగిన వరల్డ్ రష్యన్ పీపుల్ కౌన్సిల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ 1990 నుంచి రష్యాలో జననాల రేటు పడిపోయిందని, ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి సుమారు మూడు లక్షలకు పైగా ప్రాణనష్టం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో రష్యా జనాభాను పెంచడమే లక్ష్యంగా పెట్టుకోవాలని దేశ మహిళలను కోరారు. పాత తరంవారు నలుగురు, ఐదుగురు పిల్లల్ని కనడం వల్ల మన సమాజం బలంగా ఉంది. మన అమ్మమ్మలు, నానమ్మలకు ఏనిమిది మంది పిల్లలు ఉండేవారనే విషయాన్ని గుర్తుంచుకోండి. ఈ సంప్రదాయాన్ని మనం కాపాడుకుందాం. పెద్ద కుటుంబాలుగా ఉండటం అనేది దేశంలో ప్రామాణికంగా మారాలి. కుటుంబం అనేది కేవలం సమాజానికి పునాది మాత్రమే కాదు. ఆధ్యాత్మికతకు, నైతికతకు నిదర్శనం. భవిష్యత్తు తరాలు రష్యా జనాభాను పెంచడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. ఇది ప్రపంచంలో రష్యాని బలోపేతం చేస్తుంది అని పుతిన్ తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి ఇరువైపులా సుమారు లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయి ఉంటారని బ్రిటన్ రక్షణ మంత్రిత్వ శాఖ అంచనా వేస్తోంది. సుమారు ఎనిమిది నుంచి తొమ్మిది లక్షల మంది సాధారణ పౌరులు దేశం వీడి ఉంటారని 'రష్యా పాలసీ గ్రూప్' తెలిపింది. మరోవైపు ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా పలు పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షల కారణంగా రష్యా తీవ్రమైన కార్మికుల కొరతను ఎదుర్కొంటోంది. ఇది ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనానికి కారణమవుతోందని అంతర్జాతీయ ఆర్థికరంగ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



# ఆహ్వానం అందక.. అరగంటపాటు విమానం డోర్ వద్దే నిల్చున్న అధ్యక్షుడు!

**దోహా,డిసెంబరు 1 :** జర్మనీకి ఖతార్ నుంచి దౌత్యపరమైన ఎదురు దెబ్బ తగిలింది. అయితే, అది ఉద్దేశపూర్వకంగా జరిగిందా? లేదా తేలియాల్సి ఉంది. విదేశీ నేతలకు వారి స్థాయి ప్రకారం ప్రొటోకాల్ స్వాగతం ఉంటుంది. ఇందుకోసం ముందస్తు ఏర్పాట్లు ఉంటాయి. అయితే ఇటీవల ఖతార్ పర్యటనకు వెళ్లిన జర్మనీ అధ్యక్షుడు ఫ్రాంక్ వాల్టర్ స్టీన్ మీర్‌కు ఇదే విషయంలో చేదు అనుభవం ఎదురైంది. అందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇటీవల జర్మనీ అధ్యక్షుడు ఫ్రాంక్ వాల్టర్ ఖతార్ రాజధాని దోహాకు వెళ్లారు. అయితే, ఆ సమయంలో విమానం వద్ద ఆయన్ను ఆహ్వానించేందుకు ఖతార్ అధికారులు ఎవరూ లేరని మీడియా కథనాలు వెలువడ్డాయి. దాంతో వాల్టర్ విమానం డోర్ వద్దే ఆగిపోయారు. అర్థగంట పాటు చేతులుకట్టుకొని అక్కడే నిల్చుండిపోయారు. అయితే అప్పటికే అక్కడ ఖతార్‌లోని జర్మనీ దౌత్యవేత్తతో పాటు గౌరవవందనం ఇవ్వడానికి సిబ్బంది సిద్ధంగానే ఉన్నప్పటికీ ఈ పరిస్థితి ఎదురైంది. ఖతార్ విదేశాంగ శాఖకు చెందిన మంత్రి ఒకరు వచ్చే వరకు జర్మనీ అధినేత ముందడుగు వేయలేదు. దీని తర్వాత కూడా ఆయన అనుకున్న సమయానికే వాల్టర్.. ఖతార్ పాలకుడు షేక్ తమీమ్ బిన్ హమాద్ అల్‌థనీతో భేటీ అయ్యారు. కేవలం మూడుగంటలపాటు జరిగిన పర్యటనలో ఆయన హమాస్ చెరలో ఉన్న జర్మనీ పౌరుల గురించి ప్రధానంగా చర్చించారు. వారి విడుదలకు ఖతార్ తన వంతు కృషి చేస్తుందని అనుకుంటున్నాను. క్లిష్టమైన చర్చల సమయంలో.. ఎవరూ హామీలు ఇవ్వలేదరు అని భేటీ అనంతరం మీడియాతో అన్నారు. అక్టోబర్ 7వ తేదీన హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి జరిపి 240 మందిని బందీలుగా తీసుకెళ్లింది. వారిలో ఇజ్రాయెల్ వాసులతోపాటు విదేశీయులు కూడా ఉన్నారు. గాజాలో ఇజ్రాయెల్ కాల్పుల విరమణ, బందీల విడుదలకు ఖతార్ రెండు వర్గాల మధ్యవర్తిత్వం చేస్తోంది. ఈ క్రమంలో తమదేశీయులు విడిపించుకునేందుకు వాల్టర్ ఖతార్ వచ్చారు. అయితే, ప్రస్తుత పరిణామం షెడ్యూల్ లోపంవల్లా? లేక ఉద్దేశపూర్వకమా? అనేది స్పష్టత లేదు.



# సిబిఎస్ఇ 10,12వ తరగతి ఫలితాల్లో మార్కుల డివిజన్ ప్రకటించం: బోర్డు

**న్యూఢిల్లీ,డిసెంబరు 1 :** 10,12వ తరగతి పరీక్షల ఫలితాల్లో మార్కులకు సంబంధించి ఎటువంటి డివిజన్లు/డిస్టింక్షన్ తాము కేటాయించమని సెంట్రల్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ స్పష్టం చేసింది. మార్కుల శాతాన్ని కూడా పేర్కొనమని స్పష్టం చేసింది. ఒకవేళ ఐదుకంటే ఎక్కువ సబ్జెక్టులను ఎంచుకున్న విద్యార్థుల విషయం కూడా వారు తర్వాత చేరాలనుకున్న ఉన్నత విద్యాసంస్థలు/కంపెనీలే వాటిలో ఉత్తమ పరిగణనలోకి తీసుకొని నిర్ణయం వెలువరిస్తాయని పేర్కొంది. ప్రస్తుతం సీబీఎస్ఇ మార్కులు, పొజిషనల్ గ్రేడ్‌లు ఇస్తున్న విషయం తెలిసిందే. బోర్డు పరీక్షల్లో మార్కుల శాతాన్ని గణించే విధానం గురించి తెలియజేయాలంటూ కొందరు విద్యార్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తులపై సీబీఎస్ఈ పైవిధంగా స్పందించింది. ఫలితాల్లో భాగంగా ఎటువంటి డివిజన్, డిస్టింక్షన్ లేదా మార్కుల శాతాన్ని ప్రకటించం. ఒకవేళ విద్యార్థి ఐదుకంటే ఎక్కువ సబ్జెక్టులను ఎంచుకున్నట్లయితే వాటిలో ఐదు ఉత్తమ సబ్జెక్టులను గుర్తించడంపై సదరు ఇన్‌స్టిట్యూట్ లేదా నియామక సంస్థ నిర్ణయం తీసుకోవచ్చు అని సీబీఎస్ఈ ఎగ్జామినేషన్ కంట్రోలర్ సన్యమ్ భరద్వాజ్ పేర్కొన్నారు. మార్కుల శాతాన్ని లెక్కించడం, ప్రకటించడం లేదా వెల్లడించడం వంటివి బోర్డు చేయదని భరద్వాజ్ స్పష్టం చేశారు. ఉన్నత విద్యా లేదా ఉద్యోగ సమయంలో ఒకవేళ మార్కుల శాతం అవసరమైతే సదు ఇన్‌స్టిట్యూట్/నియామక సంస్థ వాటిని గణించుకోవచ్చన్నారు. ఇక మెరిట్‌లిస్ట్ ప్రకటించే విధానానికి బోర్డు గతంలోనే స్వస్తి చెప్పిన విషయం తెలిసిందే.



కోర్టులో లొంగిపోయిన మాజీ మంత్రి వివేకా హత్య కేసులో నిందితుడు భాస్కర్‌రెడ్డి

# కోర్టులో లొంగిపోయిన భాస్కర్‌రెడ్డి

## చంచల్‌గూడ జైలుకు తరలింపు

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడుగా వున్న వైఎస్ భాస్కర్‌రెడ్డి శుక్రవారం నాంపల్లిలోని సిబిఐ కోర్టులో లొంగిపోయారు. గత సెప్టెంబరు 22వ తేదీ నుంచి నవంబర్ 30వ తేదీ వరకు అనారోగ్య కారణాలతో వైద్యం పొందేందుకు ఆయన ఎస్కార్ట్ బెయిల్ పొందడం తెలిసిందే. ఈ సమయంలో ఆయన కంటికి చికిత్స చేయించుకుకుని కోర్టు ఆదేశాల మేరకు హైదరాబాద్‌లోనే వున్నారు. ఈ క్రమంలో భాస్కర్ రెడ్డికి మొదట 15రోజుల ఎస్కార్ట్ బెయిల్ మాత్రమే ఇచ్చిన సిబిఐ కోర్టు ఆ తర్వాత దానిని రెండు విడతలుగా నవంబరు 30వతేదీ వరకు పొడి గించింది. ఈ గడువు గురువారంతో ముగి యడంతో ఆయన శుక్రవారం తన న్యాయ వాదులతో కలిసి సిబిఐ కోర్టులో లొంగి పోయా రు. కాగా ఈ కేసును విచారించిన కోర్టు భాస్కర్ రెడ్డికి ఈ నెల 20వ తేదీవరకు రిమాండు విధించారు. అనంతరం భాస్కర్‌రెడ్డిని భద్రత మధ్య సిబిఐ అధికారులు చంచల్‌గూడ జైలుకు తరలించారు.

# అమలులోకి కొత్త మద్యం పాలసీ

## రెండేళ్లపాటు కొనసాగింపు

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా కొత్త మద్యం పాలసీ శుక్రవారం నుంచి అమలులోకి వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2620 మద్యం దుకాణాల లైసెన్సు గడువు ముగియడంతో కొత్త పాలసీ అమలులోకి వచ్చింది. దీంతో ఇటీవల కొత్త మద్యం దుకాణాల కోసం నిర్వహించిన టెండర్లలో షాపులు దక్కించుకున్న వారు రెండేళ్ల పాటు మద్యం దుకాణాలను నిర్వహించనున్నారు. తెలంగాణ ప్రభుత్వం తొలి సారిగా మద్యం దుకాణాల నిర్వహణకు సంబంధించి సామాజికవర్గాల వారీగా రిజర్వేషన్లను ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా 786 దుకాణాలు గౌడ్స్, ఎస్సీ, ఎస్టీలకు దక్కాయి. డిసెంబర్ 1న నుంచి కొత్త మద్యం పాలసీ అమలు కానున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఒక్క నవంబర్ నెలలోనే మద్యం విక్రయాల ద్వారా ఒక్క నవంబర్ నెలలోనే రూ.2200 కోట్ల విక్రయాలు జరిగినట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు కూడా నవంబర్ నెలలోనే జరగడంతో భారీగా అమ్మకాలు జరిగాయి. కాగా, తెలంగాణలో కొత్త మద్యం పాలసీలో భాగంగా జనాభా వారీగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో మద్యం దుకాణానికి దరఖాస్తు ధర రూ.2 లక్షలుగా ప్రకటించింది. అయితే, కొత్త మద్యం పాలసీలో భాగంగా దుకాణాలు దక్కించుకున్న వారికి డిసెంబర్ 1 నుంచే స్టాక్ ఇస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# ఖనిజేతరాల ద్వారా 500 గిగావాట్ల విద్యుదుత్పత్తి లక్ష్యం

## కొత్త విద్యుత్ ప్రాజెక్టులకు అందలం
## 18 యేళ్లపాటు ట్రాన్స్‌మిషన్ చార్జీల మాఫీ
## రుణాల మాఫీ, రాయితీలపై మార్గదర్శకాలు

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** దేశంలో ఖనిజేతర ఎనర్జీ ఆధారిత వనరుల ద్వారా 500 గిగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన యూనిట్లను ఏర్పాటు చేసేందుకు కేంద్రం ప్రణాళికను రూపొందించింది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించించిన వివరాల ప్రకారం ప్రధానంగా కొత్త జల విద్యుత్ ప్రాజెక్టుల కోసం 18 ఏళ్ల పాటు వీలింగ విద్యుత్‌పై అంతరాష్ట్ర ట్రాన్స్ మిషన్ చార్జీలను మాఫీ చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే సౌర (సోలార్), పవన (విండ్) విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులకు రుణాల మాఫీ అందుబాటులో ఉంది. ఈ ప్రణాళికలో భాగంగా వచ్చే 2030 సంవత్సరం నాటికి నాన్ ఫాసిల్ ఎనర్జీ (ఖనిజేతర ఎనర్జీ) ఆధారిత వనరుల నుండి 500 గిగావాట్ల ఉత్పత్తి సమార్థ్యం కలిగి ఉండాలని అందులో స్పష్టం చేసింది. పునరుత్పాదక ఇంధన వనరుల నుండి విద్యుత్ అవసరాన్ని సాధించేందుకు విద్యుత్ మంత్రిత్వ శాఖ కొత్త జల విద్యుత్ ప్రాజెక్టుల నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్ ప్రసారంపై ఇంటర్ స్టేట్ ట్రాన్స్ మిషన్ సిస్టం (ఐఎస్‌టిఎస్) చార్జీలను రద్దు చేస్తూ తాజాగా ఉత్తర్వులు సైతం జారీ చేసింది. అంతంత మాత్రంగా ఉండే సౌర, పవన విద్యుత్‌ను ఏకీకృతం చేయడానికి జల విద్యుత్ ప్రాజెక్టులు అవసరమని తెలిపింది. అయిత సౌర, పవన్ విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులకు అందించిన అంతరాష్ట్ర ప్రసార చార్జీల మినహాయింపును జల విద్యుత్ ప్రాజక్టులకు విస్తరించ లేదు. ఈ వ్యత్యాసాన్ని తొలగించడానికి, హైడ్రో ప్రాజెక్టులకు లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్‌ను అందించడానికి ఇక నుండి కొత్త జల విద్యుత్ ప్రాజెక్టులకు ఐఎస్‌టిఎస్ (ఇంటర్ స్టేట్ ట్రాన్స్ మిషన్ సిస్టం) చార్జీల మినహాయింపును సైతం పొడిగించాలని విద్యుత్ మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో చేపట్టే విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల నిర్మాణం పనులు మంజూరు చేయడంతోపాటు, వాటికి సంబంధించి 2025 జూన్ 30వ తేదీ నాటికి లేదా అంతకు ముందు వరకూ విద్యుత్ కొనుగోలు ఒప్పందం (పిపిఎ) కుదుర్చుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టింది. అయితే 2025 జూన్ 30వ తేదీ తర్వాత నిర్మాణ పనులు మంజూరు చేయబడిన విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లకు పిపిఎ విషయంలో సంబంధిత ప్లాంట్ల నుండి విద్యుత్ ప్రసారం కోసం ఐఎస్‌టిఎస్ చార్జీలు వివిధ దశలలో ఉన్న వాటికి నిర్ణీత విధంగా వసూలు చేయబడతాయని స్పష్టంగా పేర్కొంది. కాగా పనులు మంజూరు చేయబడిన మరియు పిపిఎలు 2025 జూన్ 30కు జూలై 1వ తేదీకి మధ్య సంతకం చేయబడిన జల విద్యుత్ ప్రాజెక్టుల కోసం 25 శాతం వరకూ అంతరాష్ట్ర విద్యుత్ ప్రసార చార్జీలు వసూలు చేయబడతాయి. అదే విధంగా 2026 జూలై 1 నుండి 2027 జూలై 1వ తేదీ మధ్య కాలంలో విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల నిర్మాణ పనులు మంజూరు చేయబడి, విద్యుత్ సరఫరాకై పిపిఎ సంతకాలు చేయబడిన ప్రాజెక్టులకు 50 శాతం, 2028 జూన్ 30వ తేదీ వరకూ అయితే 75 శాతం చొప్పున ఇంటర్ స్టేట్ ట్రాన్స్ మిషన్ చార్జీలు అమలు చేయనున్నట్లు వెల్లడించింది. అంతేకాకుండా 2028 జూలై 1వ తేదీ నుండి హైడ్రో విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులకు 100 శాతం ఐఎస్‌టిఎస్ చార్జీలు వర్తిస్తాయని ప్రణాళికలో పేర్కొంది. ఇక జల విద్యుత్ కేంద్రాలను ప్రారంభించిన తేదీ నుండి 18 సంవత్సరాల కాలానికి రుణాల మాఫీ, రాయితీ చార్జీలు వర్తించనున్నాయి. ఈ మాఫీ అంతరాష్ట్ర చార్జీలకు మాత్రమే అనుమతించబడుతుందని, నష్టాలకు మాత్రం కాదని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు తెలియచేశారు.

## ఎన్నికల వేళ సాహసంగా వ్యవహరించిన

# మహిళా ఎస్ఐ సహా ముగ్గురు పోలీసులకు సత్కారం

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీకి గురువారం జరిగిన ఎన్నికల సందర్భంగా షా..ఇనాయత్‌గంజ్ వద్ద విధులు నిర్వహించిన మంగల్‌హాట్ పోలీస్ స్టేషన్‌కు చెందిన మహిళా ఎస్ఐ అంబిక రెండు గ్రూపులు అల్లర్లకు యత్నించగా వారిని ఆమె ధైర్యంగా ఎదుర్కొని, దీనిపై ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో అదనపు బలగాలు వెంటనే రంగంలో దిగి రెండు గ్రూపులను చెదరగొట్టి అల్లర్లు కాకుండా చూశాయి.

మరో ఘటనలో హబీబ్‌నగర్ పరిధిలో వినయ్ కుమార్ అ నే కానిస్టేబుల్ దొంగ ఓట్లు వేసేందుకు వచ్చిన వారిని ధైర్యంగా అడ్డుకుని అక్కడి అధికారులకు పట్టించారు. మరో ఘటనలో ఫలక్‌నుమా పోలీసు స్టేషన్‌కు చెందిన మహిళా కానిస్టేబుల్ కృష్ణకుమారి భోస్లే కాలాపత్తర్‌లో కొందరు దొంగ ఓట్లు వేసేందుకు రాగా ఆమె వారిని ధైర్యంగా నిలువరించారు. కాగా ఈ ముగ్గురిని శుక్రవారం నాడు కొత్వాల్ సందీప్ శాండిల్యా బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో గల తన కార్యాలయంలో సత్కరించారు. ఈ సందర్భంగా వారి సేవలను ఆయన కొనియా డారు. ఈ కార్యక్రమంలో అదనపు పోలీసు కమిషనర్లు విక్రం సింగ్ మాన్ (శాంతి భద్రతలు), విశ్వప్రసాద్ (స్పెషల్ బ్రాంచి) తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల వేళ సాహసంగా వ్యవహరించిన పోలీసులను సత్కరించిన కొత్వాల్ సందీప్ శాండిల్య. చిత్రంలో అదనపు పోలీసు కమిషనర్లు విక్రం సింగ్ మాన్ (శాంతి భద్రతలు), విశ్వప్రసాద్ (స్పెషల్ బ్రాంచి)

# హైటెక్స్‌లో ఎస్‌బిఐ మెగా ప్రాపర్టీ షో

## ప్రారంభించిన చీఫ్ జనరల్ మేనేజర్ ఉషా




**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** హైదరాబాద్ కొండాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ హాల్‌లో ఎస్‌బి మెగా బిల్డర్ల హోస్ట్‌ను (ప్రాపర్టీ షో) నిర్వహిస్తోంది. మూడు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమాన్ని శుక్రవారం ఎస్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ ఉషాగౌతమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడేళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా ప్రముఖ బిల్డర్లను ఒకే వేదికపై తీసుకురావడం జరిగిందన్నారు. రియల్ ఎస్టేట్ పరిశ్రమకు తమ బ్యాంకు ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. రియల్ ఎస్టేట్ పరిశ్రమకు మద్దతు ఇవ్వడంమే కాకుండా నిబద్ధతతో వ్యవహరిస్తోందన్నారు. ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ పరిధిలో రెండు సంవత్సరాల్లో రియల్‌ఎస్టేట్‌కు సంబంధించిన ఫైనాన్స్ మూడు రెట్లు పెరగిందని వివరించారు. అలాగే వాణిజ్య సంబంధిత స్థలాల విషయంలో కూడా వృద్ధి జరుగుతోందన్నారు. హైదరాబాద్ సర్కిల్‌లో 57 వేల కోట్ల రూపాయల పోర్ట్‌పోలియోను దాటిందని, గత మూడేళ్లలో 23 వేల కోట్ల రూపాయలు పెరిగిందని పేర్కొన్నారు. మార్కెట్ సర్వే ప్రకారం రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో 40 శాతం వృద్ధి నమోదవుతోందని వెల్లడించారు. ఈ ప్రాపర్టీ షో సందర్భంగా మంజూరు చేసే రూణాలపై 0.25 శాతం వడ్డీ రాయితీ, ప్రాసెసింగ్ ఫీజులో 50 శాతం రాయితీ ఉంటుందని తెలిపారు. ఈ ప్రాపర్టీ షోను వినియోగదారులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బిల్డర్లకు లేఖలు, ఖాతాదారులకు గృహాలకు సంబంధించిన రుణ మంజూరు పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సర్కిల్ సిజిఎం రాజేశ్‌కుమార్, జనరల్ మేనేజర్ మంజూశర్మ, జనరల్ మేనేజర్ దేబాశిష్‌మిత్ర, క్రెడాయ్ అధ్యక్షుడు బి జగన్నాధరావు, జనరల్ సెక్రటరీ విద్యా సాగర్, నరెడ్కో అధ్యక్షులు సునీల్ చంద్రారెడ్డి, ఇతర ఎస్‌బిఐ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# రైతు సబ్సిడీ దారిమళ్లింపునకు కెసిఆర్ పావులు

## టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** రైతులకు సబ్సిడీలు ఇవ్వకుండా రైతుబంధు డబ్బులు రూ.5వేల కోట్లు దారి మళ్లించేందుకు కెసిఆర్ పావులు కదుపుతున్నట్లు సమాచారం అందిందని టిపిసిసి ప్రచారకమిటటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ ఆరోపించారు. గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ సపోర్టు చేస్తున్న అధికారులు, కాంట్రాక్టర్లు ఆరిపోతున్న దీపానికి సహకరింస్తే మీ బ్రతుకు ఆగం కావడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

ధరణిలో రాత్రికిరాత్రి భూముల పేర్లు మార్చుకుంటున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో జరిగిన అవినీతిపై కల్వకుంట్ల కుటుంబంను వదిలిపెట్టంఅని ఆయన అన్నారు. అవినీతికి సహకరించిన అధికారులను కూడా అని చెప్పారు. ప్రగతిభవన్ నుంచి తరలిపోతున్న కోట్లది రూపాయలను అధికారులు కట్టడిచేయాలి. కాంట్రాక్టర్ల వద్ద కమీషన్ దండుకోవడానికి అధికారంలోకి వస్తున్నామని ధీమాను వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. దేశంలో ఉద్యమ పార్టీ అని చెప్పుకొనే బిఆర్ఎస్‌కు ఇన్ని కోట్ల రూపాయలు ఎక్కడివి అని ఆయన అన్నారు. బిజెపికి కూడా డబ్బులు ఎక్కువ ఉన్నాయి. దేశంకు స్వాతంత్రం తెచ్చిన కాంగ్రెస్ వద్ద డబ్బులు లేవు.

# సంపూర్ణ మెజార్టీతో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం

## ఇబిసి జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో సంపూర్ణ మెజార్టీ సాధించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఈబీసీ జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు.

ఈనెల 9న కాంగ్రెస్ నేతృత్వంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటవుతుందని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయనిక్కడ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తాము ఇటీవల తెలంగాణవ్యాప్తంగా నిర్వహించిన జన చైతన్య యాత్రలో భాగంగా అన్ని వర్గాల ప్రజలను కలవడం జరిగిందనీ, వారంతా బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్న విషయం స్పష్టమైందన్నారు. అన్ని వర్గాలకు అన్యాయం చేసిన కేసీఆర్ నియంత పాలనను గద్దె దింపాలన్న నిర్ణయానికి తెలంగాణ ప్రజలు వచ్చారన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు విద్య, వైద్యం అందుబాటులో లేకుండా పోయాయనీ, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేక ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

# పర్యాటక శాఖ ప్రధాన కార్యాలయంలో అగ్నిప్రమాదం

## కంప్యూటర్లు, ముఖ్యమైన ఫైల్స్ ఆహుతి

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్ర పర్యాటక శాఖ ప్రధాన కార్యాలయంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో ఉన్న ఆ శాఖ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం తెల్లవారుజామున 3 గంటలకు ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లోని ముఖ్యమైన ఫైళ్లతో పాటు కంప్యూటర్లు, ఫర్నీచర్ అగ్నికి ఆహుతైనట్లు సమాచారం. కార్యాలయంలోని మొదటి అంతస్తులో మంటలు అంటుకున్న విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. కార్యాలయం కింద ఉన్న రెండు కార్లపై అగ్ని కీలలు పడటంతో అవి కూడా కాలి బూడిదయ్యాయి.

కాగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ పర్యాటక శాఖ ప్రధాన కార్యాలయంలో అగ్ని ప్రమాదం ఘటన చోటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రమాద స్థలాన్ని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అగ్ని ప్రమాదం ఉద్దేశ్యపూర్వకంగా చేసినట్లు ఉందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారుతుందనే కారణం వల్లనే ఈ ప్రమాదాన్ని సృష్టించారనీ, బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి బాగోతం బట్టబయలు కాకుండా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల పర్యాటక శాఖ ఎండీ మనోహర్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహ రిస్తున్న కారణంగానే ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేసిందనీ, ఈ ప్రమాదంలో ఆయన ప్రమేయంపై విచారణ జరిపించాలని ఈ సందర్భంగా నారాయణ డిమాండ్ చేశారు.

# హైకోర్టులో మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఊరట

● ఆయనపై దాఖలైన ఎన్నికల పిటిషన్ కొట్టివేత

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ధర్మపురి ఎమెల్యేగా కొప్పుల ఎన్నిక చెల్లదంటూ దాఖలైన పిటిషన్‌కు తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె లక్ష్మణ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2018 లో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటి చేసిన కొప్పుల ఈశ్వర్ తన ఎన్నికల అఫిడఫిట్‌లో తప్పుడు వివరాలు సమర్పించి ఎన్నికల కమిషన్‌తో పాటు ప్రజలను కూడా తప్పుదోవ పట్టించారని, అంతేగాక వివి పాట్లు లెక్కించ కుండానే ఆయన గెలిచినట్టు ఎన్నికల అధికారులు ప్రకటించారని అందువల్ల ఆయనపై అనర్హత వేటు వేయాలని కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను శుక్రవారం మరోమారు విచారించిన న్యాయస్థానం అడ్లూరి పిటిషన్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గం నుంచి అడ్లూరి లక్ష్మణ్‌పై ఈశ్వర్ 441 ఓట్లతో గెలిచారు. ఇదిలా ఉండగా, తాజాగా జరుగుతున్న ఎన్నికల్లో కూడా ఇరువురు నేతలు ధర్మపురి నియోజకవర్గం నుంచి ఆ పార్టీల నుంచే ఎన్నికల్లో తలపడు తుండడం విశేషం. నవంబర్ 30 న ఎన్నికల పోలింగ్ జరగగా, ఈ నెల 3న ఫలితాల ప్రకటన జరగనుంది.

# ముగిసిన సీటెట్ దరఖాస్తు గడువు

## జనవరి 21న సీ-టెట్ పరీక్ష

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** కేంద్రీయ విద్యాలయాలతోపాటు.. సీబీఎస్ఈ స్కూల్స్‌లో ఉపాధ్యాయుల నియామకం కోసం నిర్వహించే సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(సీటెట్) పరీక్షకు సంబంధించిన దరఖాస్తు గడువు ముగిసింది. వచ్చే ఏడాది జనవరి 21న పరీక్షను నిర్వహించనున్నారు. పరీక్షల తేదిని సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. సీటెట్ 18వ ఎడిషన్‌కు సంబంధించిన పరీక్షను జనవరి 21న నిర్వహించాలని నిర్ణయించినట్టు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన వివరాలను సీటెట్ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచింది. పేపర్-1ను ఉదయం9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.. పేపర్-2ను మధ్యాహ్న 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా 20 భాషల్లోన 135 నగరాల్లో సీటెట్ పరీక్షను నిర్వహించనున్నారు. సీటెట్ 18వ ఎడిషన్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని వెబ్‌సైట్‌లో పొందుపరచినట్టు సీబీఎస్ఈ ప్రకటించింది. సిలబస్, లాంగ్వేజెస్, ఎలిజిబిలిటీ క్రైటీరియా, పరీక్ష ఫీజు వివరాలు, పరీక్ష కేంద్రాలు, ముఖ్యమైన తేదిలను వెబ్‌సైట్‌లో పొందుపరిచామని.. అభ్యర్థులు వెబ్‌సైట్‌ను చూసి దరఖాస్తులను అప్‌లోడ్ చేసుకోవాలని సీబీఎస్ఈ సూచించింది.

# రికార్డు స్థాయిలో 1,015.6 మెట్రిక్ టన్నుల సరకు రవాణా

## గతేడాదితో పోల్చితే 36.9 ఎం.టి లోడింగ్ పెరుగుదల
## సరకు రవాణాతో రైల్వేకు రూ.11,000.75 కోట్ల ఆదాయం

**హైదరాబాద్ (తార్నాక), డిసెంబరు 1, ప్రభాతవార్త:** సరుకు రవాణాలో భారతీయ రైల్వే 128.4ఎం.టి సరుకు రవాణా సాధించింది... ఇదే కాలానికి గత సంవత్సరం సరుకు రవాణా లోడింగ్ కంటే 4.3 శాతం మెరుగుదలను సాధించింది. ఏప్రిల్-నవంబర్ 2023 వరకు గత సంవత్సరం 978. 724 ఎం.టి లోడింగ్‌కు భారతీయ రైల్వేలు మొత్తం గా 1015.669 ఎం.టి సరుకు రవాణాను సాధించించాయి. ఇదే కాలానికి గత సంవత్సరం లోడింగ్ కంటే సుమారు 36.9445 ఎంటి మెరుగుపడింది. రైల్వేలు గత ఏడాదితో పోలిస్తే రూ.105905.1 కోట్ల నుంచి రూ.110007.5 కోట్లు ఆర్జించాయి. ఇది గడేడాదితో పోలిస్తే సుమారు రూ. 4102.445 కోట్ల ఆదాయం అధికంగా ఉంది. గత సంవత్సరం లోడింగ్‌కు పోల్చితే 128.419 ఎం.టి యొక్క సంస్థాగతంగా సరుకు రవాణా సాధించింది. ఇది గత సంవత్సరం కంటే దాదాపు 4.33 శాతం మెరుగుదల సరుకు ఆదాయం రూ. నవంబర్ 2022లో రూ. 13559.83 కోట్ల సరుకు రవాణా ఆదాయానికి పోలిస్తే నవంబర్ 2023లో 14077.94 కోట్లను సాధించింది. దీంతో గత సంవత్సరంతో పోలిస్తే దాదాపు 3.82 మెరుగుదల చూపించింది. భారతీయ రైల్వే బొగ్గులో 65.48 ఎం.టీ,ఐరన్ ఓర్‌లో 14.99 ఎం.టి, పిగ్ ఐరన్,నిన్ష్ స్టీల్‌లో 5.25 ఎం.టీ సిమెంట్‌లో 5.58 ఎంటి,4.61 ఎం.టి క్లింకర్‌లో,3.82 ఎం.టీ ఫుడ్ గ్రేన్స్‌లో ఎం.టి ఇజిజర్ ఫటిలేర్ 5 నవంబర్,2023లో మినరల్ అయిల్‌లో 4.176 ఎం.టి కంటైనర్‌లలో 6.91 ఎం.టి, బ్యాలెన్స్ ఇతర వస్తువులలో 8.59 ఎంటి. సరకు రవాణా చేసింది. హంగ్రీ ఫర్ కార్గో అనే సూత్రాన్ని అనుసరించి,వ్యాపారాన్ని సులభతరం చేయడానికి అలాగే పోటీ దరలకు సర్వీసెస్ డెలివరీని మెరుగుపరచడానికి భారతీయ రైల్వే నిరంతర ప్రయత్నాలు చేసింది. చురుకైన పాలసీ మేకింగ్ ద్వారా బ్యాకప్ చేయడానికి కస్టమర్ సెంట్రిక్ విధానం, బిజినెస్ డెవలప్ మెంట్ యూనిట్ల పని ద్వారా ఈ విజయాన్ని సాధించడంలో రైల్వేకి సహాయపడిందని చెప్పవచ్చు.



వ్యాగన్లలో సరకును లోడ్ చేస్తున్న రైల్వే సిబ్బంది

# రాష్ట్రవ్యాప్తంగా 71.34 శాతం పోలింగ్

**యాదాద్రి జిల్లాలో అత్యధికంగా 90.36 శాతం**

**అత్యల్పంగా హైదరాబాద్ జిల్లాలో 47.88 శాతం**

**మునుగోడులో 91.89 శాతం, యాకత్‌పురాలో 39.64శాతం**

### తుది పోలింగ్ శాతం వెల్లడించిన ఎన్నికల సంఘం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 1:** అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన తుది పోలింగ్ శాతాన్ని ఎన్నికల సంఘం శుక్రవారం సాయంత్రం వెల్లడించింది. 71.34 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. గురువారం రాత్రి 10.30 గంటల వరకు కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరి ఉండటంతో పోలింగ్ శాతం వెల్లడించడంతో ఆలస్యమైంది. 2018లో రాష్ట్రంలో 73.37 శాతం ఓట్లు పోలయ్యాయి. గతంలో కంటే రెండు శాతం పోలింగ్ తగ్గింది. రాష్ట్రంలో మొత్తం 3,26,02,793 మంది ఓటర్లు ఉండగా... గురువారం నాటి పోలింగ్‌లో 2,32,59,256 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరిలో 1,15,84,728 మంది పురుషులు, 1,16,73,722 మంది మహిళలు,806 మంది ఇతరులు ఉన్నారు. నియోజకవర్గాల వారీగా చూస్తే అత్యధికంగా మునుగోడులో 91.89 శాతం ఓటింగ్ జరిగింది. పాలేరులో 90.89,ఆలేరులో 89.77 శాతం పోలింగ్ నమోదైంది. అత్యల్పంగా యాకత్‌పురాలో కేవలం 39.64 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. మలక్‌పేట్‌లో 41.32 శాతం, చార్మినార్‌లో 43.27శాతం, శేరిలింగంపల్లిలో 48.75శాతం, ఎల్బీనగర్‌లో 49.07శాతం,కంటోన్మెంట్‌లో 49.36శాతం పోలింగ్ జరిగింది. జిల్లాల వారీగా చూస్తే యాదాద్రి జిల్లాలో అత్యధికంగా 90.36శాతం పోలింగ్ నమోదైంది. అత్యల్పంగా హైదరాబాద్ జిల్లాలో కేవలం 47.88 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. మేడ్చల్- మల్కాజ్‌గిరిలో 56.17శాతం, రంగారెడ్డిలో 59.94శాతం, హన్మకొండలో 68.81శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది.

# నాలుగో మ్యాచ్‌లో విజయం

## సూపర్ విక్టరీతో ఆసీస్ సిరీస్ భారత్ సొంతం

**రాయ్‌పూర్, డిసెంబరు 1 :** ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ సొంతంచేసుకుంది. తొలిరెండు టి20ల్లో నెగ్గినభారత్ మూడో టి20లో ఓడింది. ఇక రాయ్‌పూర్ వేదికగాజరిగిన నాలుగో టి20లో భారత్ 20 పరుగులతేడాతో విజయం సాధించింది. ఫలితంగా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే 3-1తో సొంతంచేసుకుంది. 175 పరుగుల లక్ష్యంతో బానయటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 154పరుగులుచేసింది.. అక్షర్‌పటేల్ మూడు వికెట్లతోమెరిస్తే దీపక్‌చహర్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆసీస్ బ్యాటింగ్‌లో ట్రావిస్ హెడ్ 16 బంతుల్లో 3, ఐదుఫోర్లు ఒకసిక్స్ మినహా మిగిలిన ప్లేయర్లు దారుణంగా విఫలం అయ్యారు. లక్ష్యఛేదనను ట్రావిస్ హెడ్ ధాటిగా ఆరంభించాడు. చాహర్ బౌలింగ్‌లో నాలుగు ఫోర్లు, ఒకసిక్స ర్‌సాయంతో 22 పరుగులుచేసాడు. ఆసీస్ తన లక్ష్యంవైపు వేగంగా కదిలింది. బౌలింగ్‌కు వచ్చిన రవిబిష్ణోయి తొలిబంతికే జాష్ పిలిప్ వికెట్ సాధించాడు. ఇఆకనకడినుంచి ఆసీస్ పతనంప్రారంభం అయింది. టీమిండియా బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు సాధించారు. కీలకమైన ట్రావిస్ హెడ్‌ను అక్షర్‌పటేల్ బోల్తా కొట్టించాడు. టిమ్ డేవిడ్19, మ్యాథ్యూషార్ట్ 22, వేడ్ 36 నాటౌట్‌తో జట్టుకు విజయాన్ని మాత్రం తీసుకురాలేకపోయారు. అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో తొమిదమది వికెట్లకు 174 పరుగులు చేసింది. రిం కూసింగ్ 29 బంతుల్లో 46 పరుగులు చేసాడు. నాలుగుఫోర్లు రెండు సిక్సర్లతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. యశస్విజైస్వాల్ 28 బంతుల్లో 37 ఆరుఫోర్లు ఒకసిక్స్ కొట్టాడు. రుతురాజ్ గైక్వాడ్ 28 బంతుల్లో 32 పరుగులుచేసాడు. చివరిలో జితేశ్‌శర్మ 19 బంతుల్లో 35 పరుగులుచేసి మెరుపులు మెరిపించాడు. ఫలితంగా భారత్‌మంచి స్కోరును సాధించింది. ఆసీస్ బౌలర్లలో ద్వార్షుయిస్ మూడు వికెట్లతోమెరిస్తే బ్రెండార్ఫ్, సంఘా చెరో వికెట్‌సాధించారు.



# ప్రపంచ దేశాల్లో విస్తరిస్తున్న కొత్త వైరస్

**మందులకు సైతం లొంగని బ్యాక్టీరియా**

### వైట్‌లంగ్ సిండ్రోమ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** వైట్‌లంగ్ సిండ్రోమ్‌పేరిట ప్రపంచదేశాల్లో వస్తున్న కరోనాతరహా కొత్త వైరస్ కంగారుపెడుతోంది. చైనా, డెన్మార్క్, అమెరికా, నెదర్లాండ్స్ దేశాల్లో ఈ వైరస్ ఎకునకవ వ్యాప్తిచెందుతోంది. ముఖ్యంగా చిన్నారుల్లో వానయపినత ఎకునకవ ఉన్నట్లు తేలింది. మూడునుంచి ఎనిమిదేళ్లలోపు చిన్నారులే టార్గెట్ అన్నట్లుగా వ్యాపిస్తోంది. స్కానింగ్‌లో ఊపిరితిత్తులు ఎలా దెబ్బతింటున్నదీ కూడా తెలియజేస్తున్నారు. మైకోప్లాస్మా న్యుమోనియా, బ్యాక్టిరియా ఇన్‌ఫెక్షన్ వంటివి ఎకునకవ వస్తున్నాయి. వీటికి ఎలాంటి యాంటిబయాటిక్ వేసినా పనిచేయవని తేలింది. మిస్టరీగా మారిన న్యుమోనియా చిన్నపిల్లల్లో ఒకదశలో మరింత ఉధృతంగా మారాయి. డెన్మార్క్‌లో తల్లితండ్రులను విపరీతంగా కలవరపెడుతోంది. నెదర్లాండ్స్‌లో కూడా చిన్నపిల్లలు న్యుమోనియాతో బాధపడుతున్నారు. స్వీడన్‌లో కూడా ఈవైరస్ వేగంగా వ్యాపిస్తోందని సమాచారం. దగ్గు, ముక్కులు కారడం, మాట్లాడటం, పాటలు పాడటం, ఊపిరితీసుకోవడం వంటి వాటితోనే శ్వాసకోస సమస్యలు తలెత్తుతాయని శాస్త్రవేత్తలు చెపుతున్నారు.వైద్యపరిభాషలో ఈ వైరస్‌ను వైట్‌లంగ్ సిండ్రోమ్ అని పిలుస్తున్నారు.

# నడిపించేది విజన్, టెలివిజన్ కాదు

**కమల్‌నాథ్ గీతోపదేశం**

**భోపాల్, డిసెంబరు 1:** మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ ఏర్పాటుకు ప్రజలు అంతా సిద్ధం చేశారని ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షుడు కమల్ నాథ్ పేర్కొన్నారు. ఈ మేరకు కమల్‌నాథ్ తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. కాంగ్రెస్ కార్యకర్తలందరికీ వారి బలాన్ని గుర్తు చేయాలనుకుంటున్నాను. ప్రజలే కాంగ్రెస్ శక్తి. మీ కృషి, అంకితభావం కారణంగానే ప్రజలు అధిక సంఖ్యలో ఓటు వేశారు. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగానే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఆమోద ముద్ర వేస్తారు అన్నారు. దేశాన్ని నడిపించేది విజన్ అని, టెలివిజన్ కాదని పేర్కొన్న కమల్‌నాథ్ కొన్ని ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పాయి. మరికొన్ని భిన్న అంచనాలను ప్రకటించాయి. వీటిని పట్టించుకోవద్దు అని సూచించారు.



తిరుమలలో అభివాదం చేస్తున్న చంద్రబాబునాయుడు

# త్వరలో కార్యాచరణ

## ప్రజలకు సేవచేసే శక్తిసామర్థ్యాలివ్వాలని తిరుమలేశుని కోరుకున్నా: చంద్రబాబు

**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు జాతి ప్రపంచంలో నంబర్ ఒన్‌గా ఉండాలనేది నా ఆకాంక్ష అని, అదే సంకల్పంతో పనిచేస్తానని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. తెలుగుజాతిని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాలనే నా సంకల్పానికి శక్తిని ప్రసాదించమని వేంకటేశ్వరస్వామిని ప్రార్థించానన్నారు. ప్రపంచంలోనే అత్యున్నత నాగరికత భారతదేశం సొంతమని, అందులో తెలుగుజాతి ప్రత్యేకమన్నారు. తెలుగుజాతి అగ్రస్థానంలో ఉం డాలని స్వామి వారిని వేడుకున్నానని అన్నారు. భారతదేశం ప్రపంచంలో అగ్ర స్థానంలో ఉండాలనేది నా ఆకాంక్ష అన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పాదాలచెంత పుట్టి, అంచెలంచెలుగా ఎదిగి ప్రజాసేవకు అంకితమయ్యా నన్నారు. త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తానని చంద్రబాబు వెల్లడ ించారు. ప్రజలకు సేవచేసే శక్తి,సామర్థ్యాలు ఇవ్వాలని వేంకటేశ్వరస్వామిని వేడుకున్నా నన్నారు. ధర్మాన్ని కాపాడాలని ప్రార్థించానన్నారు.

**మా ఇంటిదైవం వేంకటేశ్వరస్వామి:** వేంకటేశ్వరస్వామి మా ఇంటిదైవమని, ధర్మం ప్రకారం ఆయన చెంత పెరిగానని,ఏ పనైనా ఆయన్ను తలచుకునే ప్రారంభిస్తానన్నారు. 2003లో శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్స వాల సమయంలో అలిపిరిలో తనపై దాడి జరిగినపుడు 24క్లైమోర్‌మైన్స్ నుండి తనను రక్షించి ప్రాణ బిక్షపెట్టాడని గుర్తుచేశారు. మొన్ననాకు కష్టం వచ్చినపుడు కూడా వేంకటేశ్వరస్వామికి మొక్కుకున్నానని, మొదటగా ఆయన దర్శనం చేసుకున్న తరువాతే మిగతా కార్యక్రమాలు చేపట్టాలని అనుకున్నానన్నారు. నా కష్టసయంలో తెలుగురాష్ట్రాల ప్రజలతో బాటు ప్రపంచంలోని వివిధ దేశాలలోని తెలుగుప్రజలు మద్దతుగా నిలిచారన్నారు. వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. మనంచేసే పనులకు దైవసంకల్పం, సహకారం ఉండాలని, అప్పుడే అవి విజయవం తం అవుతాయని బాబు విశ్వాసం వ్యక్తం చేశారు.

**సాంప్రదాయాలు పాటిస్తూ:** అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఆయన సాంప్రదాయాలు పాటిస్తూ ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారు. అదే తరహాలో శుక్రవారం ఉదయం సతీమణి నారాభువనేశ్వరి, మాజీమంత్రులు గంటా శ్రీనివాసరావు, ఎన్,అమరనాధరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తిరుపతి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, నరసింహయాదవ్, గాలి భానుప్రకాశ్, బొజ్జల సుధీర్‌రెడ్డి, తిరుపతి, చిత్తూరు జిల్లాకు చెందిన రాష్ట్రపార్టీ నాయకులతో కలసి చంద్రబాబు వైకుంఠమ్ 1 క్యాంప్లెక్స్ మార్గంలో ఆలయం మహాద్వారం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. మొక్కులు తీర్చుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# మిజోరంలో ఓట్ల లెక్కింపు 4న

**ఐజ్వాల్, డిసెంబరు 1:** ఈశాన్యరాష్ట్రం మిజోరమ్‌లో ఓట్లలెక్కింపు తేదీని ఎన్నికల సంఘం మార్చింది. మొత్తం ఐదు అసెంబ్లీలకు జరిగిన పోలింగ్ తర్వాత ఓట్లలెక్కింపు మూడో తేదీ జరుగుతుందని ముందుగానే ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం మిజోరమ్ రాష్ట్రంలో మాత్రం నాలుగో తేదీనే ఓట్లలెక్కింపు జరుగుతుందని ప్రకటించింది. మిజోరమ్ ఎన్‌జిఓ కోఆర్డినేషన్ కమిటీ నిరసనన ప్రదర్శనలు అధికంగా ఉన్నందున శాంతిభద్రతలను పరిరక్షించేందుకు చర్యలుచేపట్టాల్సి ఉందని, అందువల్లనే ఓట్లలెక్కింపును ఒకరోజు వాయిదా వేయకతప్పలేదని వెల్లడించింది. ఓట్లలెక్కింపు ఆదివారం రోజు వచ్చిందని, ఆరోజు క్రైస్తవులకు పర్వదినం అని ఓట్లలెక్కింపును మార్చాలని ఎన్‌జిఒసిసిడిమాండ్ చేసింది. ఇందుకు సంబంధించి వివిధ గ్రూపులనుంచి అనేక విజ్ఞప్తులు, ఫిరానయదులు వచ్చాయని,తేదీని మార్చాలని ఒక్కటే డిమాండ్‌గా వచ్చినందున నాలుగోతేదీ ఎన్నికల ఓట్లలెక్కింపు నిర్వహించేందుకు నిర్ణయించామని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.

## ఇండియాటుడే యాక్సిస్ మై సర్వే ఎగ్జిట్ పోల్ కూడా కాంగ్రెస్ వైపే మొగ్గు!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 1:** ఇండియాటుడే యాక్సిస్ మై సర్వే ఎగ్జిట్ పోల్ ఫలితాలను శుక్రవారం సాయంత్రం వెల్లడించింది. ఈ సంస్థ సర్వే ప్రకారం అధికార బిఆర్ఎస్ పార్టీకి షాక్ తప్పదని స్పష్టమైంది. ఈ సర్వేలో బిఆర్ఎస్‌కు 34 నుంచి 44 సీట్లు వస్తాయని తేలింది. కాంగ్రెస్ పార్టీ 63 నుంచి 73 సీట్లు సాధిస్తుందని... బిజెపి 4నుంచి 8 సీట్లకు పరిమితం అవుతుందని అంచనా వేసింది. ఇతరులు (ఎంఐఎం,ఇండిపెండెంట్లు) 5 నుంచి 8 సీట్లు వస్తాయని సర్వే వెల్లడించింది.

## జగన్ డిశ్చార్జి పిటిషన్‌పై సిబిఐ కోర్టులో విచారణ

**మళ్లీ విచారణ, 15కి వాయిదా**

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** ఏపి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసులో డిశ్చార్జీ పిటిషన్లపై సిబిఐ ప్రత్యేక కోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. సిబిఐకి సంబంధించి 11, ఈడీ దాఖలు చేసిన చార్జి షీట్లకు సంబంధించి విచారణ జరిగింది. నిందితులకు సంబంధించిన 127 డిశ్చార్జీ పిటిషన్లపై వాదనలు జరిగాయి. లిఖిత పూర్వక వాదనలు ఇవ్వాలని సిబిఐ, ఈడీలను కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ 15 కి వాయిదా వేసింది.

# స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత

**స్థానిక పోలీసులతోపాటు కేంద్ర బలగాల పహారా**

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీకి గురువారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో ఈవియం యంత్రాలను ఆయా ప్రాంతాలోని ఓట్ల లెక్కింపు కేంద్రాలకు భారీ బందోబస్తు మధ్య తరలించారు. చాలా చోట్ల పోలింగ్ గురువారం రాత్రి ఎనిమిది గంటల నుంచి 10 గంటల వరకు సాగడంతో ఈవిఎంల త రలింపు అర్ధరాత్రి దాటాక కూడా కొనసాగింది. ఈవిఎంల తరలింపు కోసం ఆర్టీసీ బస్సులతో పాటు పోలీసు వాహనాలను వాడారు. ఈవిఎంల వెంట సాయుధ పోలీసు లు రాగా ఆయా పార్టీల కార్యకర్తలు కూడా వున్నారు. ఈవిఎంలు భద్రపరిచిన ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఇప్పటికే పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేబట్టారు. ఓట్ల లెక్కి ంపు కేంద్రాలలో విద్యుత్ సరఫరా సమస్య లేకుండా ఏర్పాట్లు చేశారు. ఈవిఎంలను ఓట్ల లెక్కింపు కేంద్రాలలో వుంచి వాటికి తాళాలు వేసిన అధికారులు, సీలు కూడా వేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను ఎన్నికల పరిశీలకులు పర్యవేక్షించసాగారు. ఈ కేంద్రాల బయట మూడంచల భద్రతను కొనసాగిస్తున్నారు. బందోబస్తులో వున్న పోలీసులు, ఎన్నికల పరిశీలకులు, గుర్తింపు వున్న ఆయా పార్టీల కార్యకర్తలు మినహా ఇతరులను ఇక్కడకు రానివ్వడం లేదు. ఆదివారం నాడు ఓట్ల లెక్కింపు జరగనున్నందున అప్పటి వరకు భద్రతలో ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూసేందుకు ఉన్నతాధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఓట్ల లెక్కింపు జరిగే ఆ దివారం నాటు లెక్కింపు కేంద్రాల లోపల ఆయా పార్టీలకు చెందిన వారు ఎక్కడెక్కడ వుండాలనే దానిపైనా ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చిన ఎన్నికల అధికారులు దీ నిపై రిహార్సల్ కూడా పూర్తి చేశారు. జంట నగరాలు, శివార్లలో 17 నియోజికవర్గాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లను ఆయా ప్రాంతా ల పోలీసు అధికారులు స్వయంగా పరిశీలించసాగారు.

# 10న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌పరీక్ష

**హాల్‌టికెట్స్ డౌన్‌లోడ్‌కు అవకాశం**

**142 కేంద్రాల్లో పరీక్ష**

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షను ఈ నెల 10న నిర్వహించనున్నారు. ఇందుకోసం దర ఖాస్తు చేసుకున్నవారు హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ కృష్ణారావు తెలిపారు. రాష్ట్రంలో స్కాలర్‌షిప్ పరీక్షకు 28,704 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 142 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షను ఈ నెల 10న ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు.



దొంగ ఓటర్ల తయారీ ముఠా వివరాలను వెల్లడిస్తున్న దక్షిణ, పశ్చిమ మండల డిసిపి బాలస్వామి. చిత్రంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి నితికా పంత్, ఆసిఫ్‌నగర్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి తదితరులు

# పోలీసులకు చిక్కిన దొంగ ఓట్ల తయారీ ముఠా

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీకి గురువారం జరిగిన ఎన్నికల సందర్భంగా బోగస్ ఓట్లతో పాటు నకిలీ ఓటర్లను తయారు చేస్తున్న ఓ ముఠాను దక్షిణ, పశ్చిమ, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడిచేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచ నకిలీ ఓటర్ స్లిప్పులతో పాటు ఓటు వేశాక వేలిపై వుం డే సిరా గుర్తును చెరిపేసే రసాయనం, ఇతర వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను దక్షిణ, పశ్చిమ మండల డిసిపి బాలస్వామి శుక్రవారం మీడి యాకు వెల్లడించారు. నాంపల్లికి చెందిన మహమ్మద్ జాకీర్ (40) కార్ డ్రైవర్ కాగా ఇతని స్నేహితులు నాంపల్లికే చెందిన మహమ్మద్ షాబుద్దీన్ (28) (ఇతను విద్యార్థి), వ్యాపారిగా వున్న రమేష్ గుప్తా (38)లు కలిసి గురువారం నాడు హబీబ్‌నగర్ పరిధిలో నాంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి బోగస్ ఓట్లను, ఓటర్లను తయారు చేయసాగారు. ఇందుకోసం వీరు చనిపోయిన ఓటర్లతో పాటు ఈ ప్రాంతంలో లేని వారి వివరాలను తెలుసుకుని వారి స్థానాల్లో తమకు తెలిసిన వారిచేత దొంగ ఓట్లను వేయించసాగారు. దొంగ ఓట్లు వేసేందుకు వీరంతా ఒక ముఠాగా ఏర్పడ్డారు. వీరికి మరికొంద రు సహకరించారు. హబీబ్‌నగర్‌లోని 123వ పోలింగ్ కేంద్రం వద్ద ఈ ముఠా తమ కార్యకలాపాలు సాగించింది. దొంగ ఓట్లు వేశాక పోలింగ్ కేంద్రంలోని అధికారులు వేలిపై రాసే సిరా వెంటనే చెరిగిపోయేందుకు ఈ ముఠా ఒక రకమైన రసాయనాన్ని వాడుతోంది. కాగా ఈ ముఠా గురించి సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులతో పాటు హబీబ్‌నగర్ పోలీసులు గురువారం మధ్యాహ్నం దాడిచేసి ముగ్గురిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 67 నకిలీ ఓటర్ ఐడి కార్డులు, రెండు రసాయన బాటిల్స్, ఓటర్ లిస్టు పత్రాలు, ఓటర్ స్లిప్ తీసేందుకు వా డే చిన్నపాటి యంత్రం, ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం హబీబ్‌నగర్ పోలీసులకు అప్పగించారు. ఈ సమావేశం లో టాస్క్‌ఫోర్స్ డిసిపి నితికా పంత్, ఆసిఫ్‌నగర్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వణ్యప్రాణుల వేటను నిరోధించేందుకు క్యాచ్ ది ట్రాప్ పేర ప్రత్యేక డ్రైవ్

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** వణ్యప్రాణుల వేటను నిరోధిం చేందుకు రాష్ట్ర అటవీశాఖ క్యాచ్ ది ట్రాప్ పేర ప్రత్యేక డ్రైవ్ కార్య క్రమాన్ని శుక్రవారం నుంచి ప్రారంభించింది. వణ్యప్రాణులను చంపడం ,వేటాడడం మొదలైన ప్రయత్నాలను నిరోధించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఒక ప్రకటనలో తెలిపారు. చట్ట విరుద్ధమైన వేట, అందుకోసం వినియోగించే వస్తువులకు సంబంధించిన సమాచారాన్ని 9803338666 లేదా టోల్ ఫ్రీ నంబర్ 18004255364 కి తెలియజేయాలని అటవిశాఖ చీఫ్ వార్డెన్ ఒక ప్రకటనలో కోరారు.

# ఈశ్వరీబాయి జీవితచరిత్ర యువతలో చైతన్యం పెంచుతుంది

**హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగేష్ భీమపాక**

**వైభవంగా 105వ జయంతి వేడుకలు**

**ప్రొఫెసర్ ఎం.ఎన్.బూసికి ఈశ్వరీబాయి స్మారక పురస్కారం-23 ప్రదానం**

**హైదరాబాద్ (రవీంద్రభారతి), డిసెంబరు 1, ప్రభాతవార్త :** యువత భారతదేశ సంపదని, వారికి జె.ఈశ్వరీబాయి జీవిత చరిత్ర తెలియజేస్తే వారిలో చైతన్యం పెంచేందుకు అవకాశమెంతో ఉంటుందన్న తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగేష్ భీమపాక విద్య అనేది సమాజంలో ప్రతీఒక్కరికీ ఎంతో అవసరమని గమనించిన ఈశ్వరీబాయి కుటుంబం విద్యాసంస్థలు నెలకొల్పి ఈ నిజాన్ని నిరూపించారని, నేడు దేశంలో అనేక సమస్యలున్నాయని, విద్యద్వారా పరిష్కరించలేని సమస్యలంటూ ఏవీలేవని స్వామి వివేకనంద బోధనలను జస్టిస్ ఉటంకించారు.

ఈశ్వరీబాయి మెమోరియల్ ట్రస్టు, హైదరాబాద్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో శుక్రవారం రాత్రి ప్రముఖ సంఘసేవకురాలు, మాజీ ఎమ్మెల్యే, దళిత ఉద్యమ పెనుమంట జె.ఈశ్వరీ బాయి 105వ జయంతి వేడుకలను పురస్కరించుకొని బాబాసాహెబ్ అంబేద్కర్, ఈశ్వరీబాయిలతో సత్స ంబంధాలు కలిగిన ప్రొఫెసర్ ఎం.ఎన్.బూసికి ఈశ్వరీబాయి స్మారక పురస్కారం-2023 ప్రదానోత్స వం వైభవోపేతంగా జరిగాయి. ఈశ్వరీబాయి మెమోరియల్ ట్రస్టు ఛైర్‌పర్స న్ డా. జె.గీతారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ నాగేష్ భీమపాక విశిష్ట అతిథులు డా. వినోద్‌కుమార్, ఆర్.సుబ్బారావు, డి.ప్రసాదరావు, డా. జె.బి.రాజు, కె.కె.రాజా తదితరులతో కలిసి ప్రొఫెసర్ ఎం.ఎన్.బూసిని ఘనంగా సత్కరించి ఈశ్వరీబాయి స్మారక అవార్డు-23 ప్రదానం చేసి ఎంతగానో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఈశ్వరీబాయి కుమార్తె, మాజీమంత్రి, ఈశ్వరీబాయి ట్రస్ట్ ఛైర్‌పర్స న్ డా. జె.గీతారెడ్డి స్వాగతోపన్యాసం కావించారు.

ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఈశ్వరీబాయి ప్రజాసమస్యలపై గళమెత్తుతూ అసెంబ్లీలో సింహంలా గర్జించారని, ఓ ప్రజాప్రతినిధిపై చెప్పు విసిరిన ఉదంతమూ ఉందని, మిమ్మల్ని మీరు నమ్ముకోండి... మీరు నిజాయితీతో ఉంటే ఎవ్వరికీ, ఏ పరిస్థితికీ భయపడాల్సి న అవసరం లేదని, ధైర్యంతో మీ లక్ష్మాన్ని చేరుకోండని పిలుపు నిచ్చారు. ఇదే అంబేద్కర్ చూపిన మార్గమని, ఈశ్వరీబాయి నడిచిన మార్గమూ అదేనని, ఆయన రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. సుబ్బారావు మాట్లాడుతూ ఈశ్వరీబాయి రాజకీయ నాయకులకు భిన్నంగా తానే ప్రజలవద్దకు వెళ్లేదని, వారి సమస్యలపట్ల అసెంబ్లీలో సింహగర్జన చేసేదన్నారు. తొలిదశ తెలంగాణ ఉద్యమంలో యువకులపై కాల్పులు జరిగినప్పుడు పోలీసు చర్యను తప్పుబడుతూ సినిల్‌వార్ వస్తుందని అసెంబ్లీలో హెచ్చరించిన ఏకైక మహిళా ధైర్యశాలి ఈశ్వరీబాయి అని కొనియాడారు.



ప్రొఫెసర్ ఎం.ఎన్.బూసికి ఈశ్వరీబాయి స్మారక అవార్డును ప్రదానం చేస్తున్న జస్టిస్ నాగేష్ భీమపాక, గీతారెడ్డి, వినోద్‌కుమార్, సుబ్బారావు తదితరులు

# ప్రభాస్ 'సలార్' పార్ట్1 సీజ్ ఫైర్ ...

పాన్ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా రూపొందుతున్న భారీ బడ్జెట్ మూవీ సలార్. పార్ట్1 సీజ్ఫైర్. స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలోప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ బ్యానర్పై విజయ్ కిరగందూర్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.. అనౌన్స్మెంట్ రోజ రోజు నుంచి అంచనాలు పెంచుకుంటూ వస్తున్న ఈ మూవీ ఎక్స్పెక్టేషన్స్ టీజర్ రిలీజ్ తర్వాత ఆకాశాన్నంటాయి,.., ట్రైలర్ రిలీజ్డేట్ ప్రకటించినప్పటి నుంచి అభిమానులు, ప్రేక్షకుల్లో ఎగ్జయిటింగ్ మరింత పెరిగింది.. ఈ యాక్షన్ ఎంటర్టైనర్ ఎలా ఉండబోతుందోనని ఆతృతగా



ఎదురుచూశారు.. ఎట్టకేలకు అందరి ఎదురుచూపులు ఫలించాయి... శుక్రవారం రాత్రి 7 గటల 13 నిముషాలకు సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్ మూవీ ట్రైలర్ను మేకర్స్ విడుదల చేశారు. యాక్షన్ ప్యాక్డ్ , థ్రిల్లింగ్ మాస్ అంశాల కలయికగా ఉన్న ఈ ట్రైలర్ ఆకట్టుకుంటోంది... ప్రభాస్ను ఆయన అభిమానులు ,సినీ లవర్స్ ఎలా చూడాలనుకుంటున్నారో అలాంటి థ్రిల్లింగ్ యాక్షన్ ఎలిమెంట్స్ అన్ని సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్లో ఉన్నాయి.. యాక్షన్ ప్యాక్డ్గా మూవీని ప్రశాంత్ నీల్ తెరకెక్కిసున్నట్టు ట్రైలర్లో చూపారు.. సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్ ట్రైలర్ రిలీజ్ తర్వాత అంచనాలు ఆకాశమే హద్దుగా దూసుకెళ్తోంది... ఈ ఏడాది మాస్ మూవీగా ఇది ప్రేక్షకులను మెప్పించనుంది... పాన్ఇండియా రేంజ్లో బిగ్గెస్ట్స్టార్ హీరో ప్రభాస్ , బిగ్గెస్ట్ డైరెక్టర్ ప్రశాంత్నీల్ కలిస్తే ఎలా ఉంటుందో అనే దానికి ట్రైలర్ రిలీజ్ తర్వాత అంచనాలు ఆకాశమే హద్దుగా దూసుకెళ్తోంది... ఈ ఏడాదిమాస్ మూవీగా ఇది ప్రేక్షకులను మెప్పించనుంది.. పాన్ఇండియా రేంజ్లో బిగ్గెస్ట్ స్టార్ హీరో ప్రభాస్, బిగ్గెస్ట్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కలిస్తే సినిమా ఎలా ఉంటుందో అనే దానికి ట్రైలర్ ఓ ఉదాహరణగా కన్పిస్తోంది.. వీరిద్దరి కాంబినేషన్లో రూపొందుతున్న తొలి సినిమా సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్...ప్రభాస్ టైటిల్పాత్రలో నటిస్తున్న ఈచిత్రంలో పృధ్వీరాజ్ సుకుమారన్, శ్రుతిహాసన్, జగపతిబాబు, బాబీ సింహా ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు, హై బడ్జెట్ టెక్నికల్ వాల్యూస్ ఉన్న సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్... ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 22న గ్రాండ్గా విడుదల కానుందిజ.

# 'నా సామిరంగ' తాజా సమాచారం

అక్కినేని నాగార్జున ప్రస్తుతం నూతన దర్శకుడు విజయ్ బిన్ని డైరెక్షన్లో తన రాబోయే చిత్రం 'నా సామిరంగ' చిత్రీకరణలో పాల్గొంటున్నారు.. ఈచిత్రాన్ని డిసెంబర్ 7న విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలుచేస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి సీజన్లోఈసినిమాను విడుదల



చేయాలనే లక్ష్యంతో నిర్మాణానంతర కార్యక్రమాలను త్వరగా ప్రారంభించాలని మేకర్స్ రెడీ అవుతున్నారు.. భారీ అంచనాలున్న ఈచిత్రాన్ని శ్రీనివాసచిట్లూరి తన బ్యానర్ శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్పై నిర్మిస్తున్నారు.. ప్రసన్నకుమార్ ఆకట్టుకునే రీతిలోకథ, సంభాషణలుఅందించారు.. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్న ఈచిత్రం కోసం ప్రేక్షకులు, అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# దాదా బయోపిక్ ఫిక్స్!



మాజీ క్రికెటర్ బెంగాల్ దాదా సౌరవ్ గంగూలీ బయోపిక్పై ఇప్పటికే కథనాలు వెలువడ్డాయి. ఆయన బయోపిక్కోసం అభిమా నులు ఎంతో ఆసక్తికంగా ఎదురు చూస్తున్నారు. అయితే ఆచరణలో మాత్రం పట్టలెక్కలేదు. ఈ నేపథ్యంలో దాదాబయోపిక్లో ఎవరు నటిస్తా రు? అన్నది ఇపుడు ఆసక్తికరంగా మారింది. తాజాగా ఓ క్లారిటీ వచ్చినట్టు తెలుస్తోంది. దాదాబయోపిక్లో నేను నటిస్తున్నాను.. అని డైరెక్టుగా చెప్పకుండా ఇండైరెక్ట్గా బాలీవుడ్ నటుడు అయుష్మాన్ ఖురానా వ్యాఖ్యానించారు.. క్రికెట్ కథాంశంగా తెరకెక్కే ఈ మూవీలో నటించాలనేదిఎన్నో ఏళ్ల కల అని ఆ కోరిక త్వరలోనే నెరవేరుతుందని అన్నారు. ఇలాంటి అవకాశం వచ్చినపుడు నాలో సత్తా ఏంటి? అనేది నిరూపించుకోవటానికి చాన్స్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కాగా స్వతహాగా క్రికెటర్ అయిన ఆయన హీరోగా సక్సెస్ అయి రియల్లైఫ్లో సాధించలేనిది రీల్ లైఫ్లో సాధిం చటానికి రెడీ అవుతున్నారని తెలుస్తోంది. అయితే మేకర్స్ ఎవరనే విషయం తెలి యాల్సి ఉంది.

# ఎమోషనల్ జర్నీగా 'డంకీ'

బాలీవుడ్ కింగ్ ఖాన్ షారూక్, రాజ్కుమార్ హిరాణి కాంబినేషన్లో తెరకెక్కిన భారీ బడ్జెట్ మూవీ డంకీ.. ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 21న గ్రాండ్ రిలీజ్ కానుంది.. ప్రతిరోజు ఈ మూవీ నుంచి రిలీజ్ అవుతున్న మూవీ కంటెంట్ అంచనాలను పెంచుతూ వస్తోంది.. ఇప్పటికీ డంకీ డ్రాప్2 అంటూ బుల్ పుట్ గయా.. సాంగ్ను మేకర్స్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ప్రీతమ్ సంగీత సారథ్యంలో ఈ సాంగ్ను సోనూ నిగమ్ అద్భుతంగా పాడారు.. దీంతోపాటు డంకీ డ్రాప్1 అంటూ ఓ వీడియోను కూడ అంతకంటే ముందుగానే మేకర్స్ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు.. వీటిని ప్రేక్షకుల అపూర్వంగా ఆదరించారు.. షారూక్, సోనూ నిగమ్ కాంబినేషన్లో వచ్చిన పాటలన్నీ పెద్దహిట్ సాంగ్స్గా నిలిచిన సంగతి తెలిసిందే.. ఇపుడు డంకీ కోసం వీరిద్దరూ మరోసారి నికలే ది కబీ హమ్ ఘర్ సే సాంగ్తో మ్యాజిక్ను క్రియేట్ చేశారు.. శుక్రవారం విడుదల చేసిన డంకీ డ్రాప్ 3లోని నికలెది కబీ హమ్ ఘర్ సే సాంగ్ సినిమాలో ఎమోషనల్ పార్ట్లో మరో హృద్యమైన పొరను అదనంగా జోడించింది.. నలుగురు స్నేహితులు విదేశాలకు వెళ్లాలని తాపత్ర పడతారు.. వారి భావోద్వేగ ప్రయాణంలో ఉండే ఆరాటాన్ని చెప్పే ప్రయత్నం చేశారు. ఈపాటల భవిష్యత్లో



బావుండాలనే ఉద్దేశనయంతో విదేశాల్లోఉంటుంటారు.. అలాంటి వారు తమ మాతృదేశానికి దూరమై దానిపై చూపించే ప్రేమను ఈ పాట వెల్లడి చేస్తుంది.. కొన్నినిజ సంఘటనలను ఆధారంగా చేసుకుని రాజ్కుమార్ హిరాణి, డంకీ సినిమాను హృద్యంగా తెరకెక్కించారు.. ఇది ప్రేమ, స్నేహం, వంటి భావోద్వేగాలను ఆవిష్కరించే చిత్రం.సినిమాలో పాత్రలుఎదుర్కొనే సమస్యలను నవ్వు తెప్పించేలా చూపిస్తూనే గుండె పొరలను తాకేంత భావోద్వేగంతోనిండి ఉండేలా ఆవిష్కరించారు. హర్డీ, మను, బగ్గు,బల్లి అనే స్నేహితులు వారి జీవితాన్ని మార్చే ప్రయాణాన్ని ప్రారంభించినపుడు వారికి ఇల్లు, తమకిష్టమైన వారినిచూడాలనే కోరికెలా ఉంటుందనే విషయాన్ని వివరించారు.బోమన్ ఇరాని, తాప్సీ పన్ను, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చర్, అనీల్ గ్రోవర్ సహా బాలీవుడ్ బాద్షా షారూక్ఖాన్ ప్రేక్షకుల హృదయాలను దోచుకోనున్నారు. ఏ జియో స్టూడియోస్, రెడ్ చిల్లీస్ ఎంటర్టైన్మెంట్, రాజ్కుమార్ హిరాణి ఫిల్మ్స్ బ్యానర్స్ సమర్పణలో రాజ్కుమార్ హిరాణి, గౌరిఖాన్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. అభిజీత్ జోషి, రాజ్కుమార్ హిరాణి, కణిక ధిల్లాన్ ఈచిత్రానికి రచయితలు.. ఈచిత్రం క్రిస్మస్ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా భారీఎత్తున డిసెంబర్ 21న రిలీజ్ కానుంది.




లేటెస్ట్ ఫొటో షూట్: త్రిష

# 'అల్లరి' నరేష్ 'బచ్చల మల్లి' ప్రారంభం

హీరో 'అల్లరి' నరేష్ తన 63వ చిత్రం కోసం సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ దృకుడు సుబ్బు మంగాదేవితో చేతులు కలిపారు. బ్లాక్బస్టర్ సామజవరగమనా చిత్రాన్ని అందించిన హాస్య మూవీస్ బ్యానర్పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈచిత్రాన్ని నిర్మించనున్నారు.. ఇది బ్యానర్లోనరపొడక్షన్ నెం4.. శుక్రవారం మేకర్స్ ఎన్ 63 టైటిల్ను అనౌన్స్ చేశారు.



ఈచిత్రానికి బచ్చల మల్లి అనే పవర్ఫుల్ టైటిల్ పెట్టారు. టైటిల్ పోస్టర్లోపూర్తిగా లోడ్ చేయబడిన ట్రాక్టర్ లోయలో పడిపోతున్నట్టు కన్పిస్తోంది. ట్రాక్టర్పై టైటిల్ రాసి ఉంది. టైటిల్ పోస్టర్ ద్వారా సినిమాలో యాక్షన్ ఎక్కువగా ఉంటుందని తెలుస్తోంది.. బచ్చల మల్లి శుక్రవారం గ్రాండ్గా లాంచ్ అయ్యింది. ముహూర్తం షాట్కు ప్రతాప్రెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశారు. అనిల్రావిపూడి క్లాప్ ఇచ్చారు. విజయ్ కనకమేడల తొలి షాట్కు గౌరవ దర్శకత్వం వహించారు. స్క్రిప్టను మారుతి, బుచ్చిబాబు మేకర్స్ కు అందజేశారు.. అల్లరి నరేష్ పుట్టినరోజు సందర్భంగా విడుల చేసిన అనౌన్స్మెంట్ వీడియో సూచించినట్టుగా న్యూ ఏజ్ యాక్షన్డ్రామాగా యూనిక్ కథతో ఈచిత్రం రూపొం దుతోంది.. అల్లరి నరేష్ ఇంటెన్సివ్ రోల్ ప్లే చేయబోతున్నారు. పూర్తిగా కొత్తలుక్లో ఆయన కన్పించనున్నారు. అల్ల రి నరేష్కు జోడీగా అమృతఅయ్యర్ హీరోయిన్గా నటిస్తున్న ఈచిత్రంలో కోట జయరామ్, రావు రమేష్, సాయికుమార్, ధనరాజ్, హరితేజ లాంటిప్రముఖ నటీనటులు ముఖ్యపాత్రల్లో కన్పించ నున్నారు. భారీస్థాయిలో బచ్చల మల్లి లోప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం 1990 బ్యాక్డ్రాప్లో ఉండబోతోంది.. ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం

# ఇన్స్టాలో 39 మిలియన్లకు పైగా ఫాలోయింగ్



రష్మిక మందన్న.. దక్షిణభారత చలన చిత్ర పరిశ్రమలో తన శక్తివంతమైన పాత్రలతో సముచిత స్థానాన్ని సంపాదించుకున్నారు.. ప్రపంచ వ్యాప్తంగా అభిమానుల హృదయాలను దోచుకునానరు.. ఇన్స్టాగ్రామ్లో 39 మిలియన్లకు పైగా ఫాలోయింగ్తో, ఆమెప్రభావం , ప్రశంసలకు దారి తీసింది... ఆమె అయస్కాంత ఉనికి కేవలం వెండితెరకే పరిమితం కాల దు.. ప్రముఖ ఫ్యాషన్ ఐకాన్ , ట్రెండ్ సెట్టర్ రష్మిక హద్దులు ఒకింత దాటిందనే కామెంట్స్ విన్పిస్తున్నాయి.. ఇటీవల ఇన్స్టాగ్రామ్లో ఆమె నల్ల చీరలో అద్భుతమైన ఫొటోలు ఇంటర్నెట్లఓ తుఫాన్గా మారాయి.. రాతి నెక్లెస్త అలరించిన ఆమె సిగ్నేచర్, గిరి జాల జుట్టు, విష్కళంకమైన మేకప్, ఎరుపు రంగు లిప్స్టిక్తో పరిపూర్ణ గాంభీర్యం , అధునాతను ప్రదర్శిం చారామె.. రష్మిక సహజశైలి తన మనోహరమైన వ్యక్తిత్వంతో సజావుగా పెనవేసుకుంది..

**సరికొత్త కంటెంట్తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ అందిస్తున్న మరో ఇంట్రెస్టింగ్ వెబ్సిరీస్ 'వధువు'..ఇందులో అవికా గోర్, నందు, ఆలీ రెజా కీలకపాత్రల్లోనటిస్తున్నారు.. ఈ వెబ్సిరీస్ను ఎస్వీఎఫ్ బ్యానర్లో శ్రీకాంత్ మొహ్తా, మహేంద్ర సోని నిర్మిస్తున్నారు. పోలూరు కృష్ణ దర్శకత్వం వహించారు.. ఈనెల 8 నుంచి ఈ వెబ్సిరీస్ స్ట్రీమింగ్ కాబోతోంది.. ఈ సందర్భంగా వధువు వెబ్సిరీస్ హైలెట్స్, ఇందులో నటించిన అనుభవాలను అవికాగోర్ పంచుకున్నారు.. ఆమె మాటల్లోనే..**

## ఆన్స్క్రీన్పై కనీసం 20సార్లు పెళ్లి చేసుకుని ఉంటా.

డిస్నీ ప్లస్హాట్ స్టార్లో ఇటీవల మాస్టర్ 24 అనే వెబ్సిరీస్లో నటించాను. అదే టైమ్లో వధువు ప్రాజెక్టు గురించి చెప్పారు. బెంగాలీ సక్సెస్ఫుల్ వెబ్సిరీస్ ఇందును తెలుగులోకి వధువు గా తీసుకొస్తున్నారు.. ఈప్రాజెక్టు నా దగ్గరకు వచ్చినపుడు ఎగ్జయిట్ అయ్యాను.. ఎందుకంటే ఇలాంటి స్క్రిప్టులో నేను ఇప్పటి దాకా నటించలేదు.. నేను గతంలో చేసిన బబ్లీనెస్ ఈ క్యారెక్టర్లో ఉండదు.. ఒక యూనిక్ క్యారెక్టర్ దొరికింది.. హారర్ ఎలిమెంట్స్ ఉంటాయా?; అని అందరూ అడుగుతున్నారు.. ఇందులో హారర్ ఎలిమెంట్స్ ఉండవు. థ్రిల్లర్ జానర్లో ఇంట్రెస్టింగ్గా సాగుతుంది.. మీరు ట్రైలర్లో చూసినట్టు మిస్టరీ సన్నివేశాలు ఉంటాయి. టివిలో సీరియల్స్ చేసిన అనుభవం నాకు ఉంది.. టివి ఆడియెన్స్కు ఎలాంటి కంటెంట్ ఇష్టమో అది వధువులో ఉంటుంది.. ఇప్పటి దాకా ఓటిటి చూడకుండా టివి కంటెంట్ ఇష్టపడేవారు.. వధువుకోసం ఓటిటికి వస్తారనే నమ్మకం ఉంది.ఆ సెక్షన్ ఆడియెన్స్ను వధువుతో బాగా ఆకర్షించబోతున్నాం.. వధువు స్క్రిప్టు చెప్పినపుడు డైరెక్టర్ అందులోని ప్రశ్నలు నాకు ఇంట్రెస్టింగ్గా అన్పించాయి.. ఇలా ఎందుకు జరిఇంది.. అనేఎన్నో ప్రశ్నలు స్క్రిప్టులో ఉంటాయి.. అవన్నీ ఆడియెన్స్కు కూడ చాలా ఇంట్రెస్టింగ్గా అన్పిస్తాయి.. బెంగాలీ ఒరిజినల్ వెబ్సిరీస్ ఇందులోని ఎపిసోడ్స్ చూశాను.. జస్ట్ ఎలా ఉంటుందో తెలుసుకోవటానికి ఆ ఎపిసోడ్స్ చూశా.. మొత్తం చూస్తే నేను ఇందులో నా వెర్షన్లో సహజంగా నటించలేనేమో అన్పించింది.. వధువు స్క్రిప్టులోని సస్పెన్స్ ఆకట్టుకుంటుంది. ఇప్పటి దాకా నేను ఆన్స్క్రీన్పై కనీసం 20సార్లు పెళ్లి చేసుకుని ఉంటా. అయితే ఇది



బోర్ కొట్టలేదు.. పెళ్లికూతురిలా చీరకట్టుకుని, హెయిర్ స్టైల్ చేసుకుని మేకప్ కావటం నాకు ఇష్టం... చిన్నారి పెళ్లికూతురు నుంచి వధువు దాకా ఎన్నో సందర్భాల్లో నా ఆన్స్క్రీన్ మ్యారేజ్ జరిగింది. వధువులో ఫస్ట్ ఎపిసోడ్లోనే పెళ్లి సీన్ చేస్తున్నపుడు వెబ్సిరీస్ కోసం మళ్లీ పెళ్లికూతురు అయ్యా అన్పించింది.. చిన్నారి పెళ్లికూతురు టైమ్కు వధువు చేసేప్పటికి నటిగా నాకున్న నాలెడ్జ్ అనుభవంలో చాలా మార్పు ఉంది. ఈ వెబ్సిరీస్లో వెడ్డింగ్ సీక్వెన్స్ ఆసక్తికరంగా ఉంటుంది. 'ఉయ్యాల జంపాల 'సినిమాతో తెలుగుప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నా.. ఆ సినిమా ఇంపాక్ట్ ఇప్పటికీ నా కెరీర్ మీద ఉంది. ఆ తర్వాత కొన్ని మంచి ప్రాజెక్టులు చేసే అవకాశం ఇండస్ట్రీ నాకు ఇచ్చింది.. ఇటీవల పాప్కార్న్ అనే సినిమాకు ప్రొడ్యూసర్గా మారాను. ఆసినిమా నా కెరీర్లో ఎంతో స్పెషల్గా నిలుస్తుంది.. నా దగ్గరకు ఎక్కువగా సస్పెన్స్, థ్రిల్లర్ సబ్జెక్టులు వస్తున్నాయి.. మంచి లవ్స్టోరీస్ వచ్చినా చేస్తాను.. నటిగా నాకు ఒకే జానర్లో కంటిన్యూ కావాలని లేదు. ప్రస్తుతం తెలుగులో ఆది సాయికుమార్ హీరోగా ఒక సినిమా చేస్తున్నా..

# వేలమందికి ఉపాధినిస్తూ కోట్ల వ్యాపారం..

'ఇంట్లో నుంచి రూపాయి కూడా వాడొద్దు. వ్యాపారం పెట్టాక.. అద్దె చెల్లించాలి' షీలా చిట్లిలపిల్లి వ్యాపారం చేస్తానన్నప్పుడు ఆమె భర్త పెట్టిన నిబంధనలివి! గృహిణి.. ఏ మాత్రం అనుభవం లేకుండా ఒంటరిగా ప్రయాణం ప్రారంభించారామె. వేలమందికి ఉపాధినిస్తూ రూ.కోట్ల సామ్రాజ్యాన్ని ఎలా నిర్మించగలిగారు?



'నాన్నది దుస్తులు, నగల వ్యాపారం. భర్త ఎలక్ట్రానిక్ పరికరాల సంస్థ 'వీగార్డ్' అధిపతి. కావాల్సినంత డబ్బు, సౌకర్యాలు, పేరు ప్రఖ్యాతలు. ఇంకా నీకేం తక్కువైంది? నా ఆలోచన విన్నాక తోటివారే కాదు.. నా భర్త కుచవ్‌సేఫ్ కూడా ఇదే ప్రశ్న అడిగారు. నా ఉనికి భార్య, కూతురుగానేనా అనడిగా. అప్పుడాయన ఆశ్చర్యపోయి ఆఫీసులో తనకు సాయం చేయమన్నారు. నాకూ అప్పటికి ఏ ఆలోచనా లేకపోవడంతో సరేనన్నా'నంటారు షీలా. ఈమెది కేరళలోని త్రిస్సూర్. బిఎస్సీ హోమ్‌సైన్స్ చేశారు. హాకీ క్రీడాకారిణి కూడా. కానీ పెళ్లయ్యాక ఇంటికే పరిమితం అయ్యారు. ఇద్దరు పిల్లలూ కాస్త పెద్దయ్యాక సొంతంగా ఏదైనా చేయాలనుకున్నారు. భర్త సలహా మేరకు ఆఫీసుకి వెళ్లినా అది తన వల్ల కాదన అర్థమైందామెకు.

**దక్షిణాది వారికోసం...** ఎంత ప్రయత్నించినా ఆ ఎలక్ట్రానిక్ వస్తువులు నాకు ఆసక్తి కలిగించలేదు. అలాగని ఖాళీగా ఉండటం ఇష్టం లేదు. అందుకే నాకు ఆసక్తి ఉన్న వస్త్ర వ్యాపారాన్ని ప్రయత్నిస్తానన్నా. అప్పుడు మావారు 'కుటుంబ ఆదాయంలోంచి రూపాయి ఇవ్వను. ఆఫీసు నిర్వహించుకోవడానికి స్థలమిస్తా. కానీ దానికీ అద్దె ఇవ్వాలన్నారు. నేనూ సరేనన్నా. కొంత అప్పుగా తీసుకుని పదిమందితో 1995లో 'మీ స్టార్ ప్రారంభించా. అప్పట్లో దక్షిణ భారతదేశంలో పెళ్లైన మహిళలకు వస్త్రధారణంటే చీరలే. ప్రసవమై ఇబ్బందిగా ఉన్నా అవే కట్టుకునేవారు. పెద్ద షాపుల్లో చుడీదార్లు దొరికినా మెరుపులతో మనవాళ్లకు తగ్గట్టుగా ఉండేవి కాదు. నేను వాటిపై దృష్టిపెట్టా. మీ గార్డ్ అప్పటికే పేరున్న బ్రాండ్ కాబట్టి.. నా ప్రయాణం సులువేన అనుకున్నా. నెలలు గడిచినా ఒక్క ఆర్డరూ రాలేదు. శాంపిల్ చూడటానికి అంగీకిరంచేవారు కాదు.కానీ నేను పట్టుబట్టి భిన్న వస్త్రాలు, ఎంబ్రాయిడరీ ప్రయత్నించేదాన్ని. స్వయంగా షాపులకు వెళ్లి చూపించేదాన్ని. ఇతరులకు పరిచయం చేయడానికి నేనే వేసుకునేదాన్ని కూడా. అలా కొనుగోళ్లు మొదలయ్యాయి అని గుర్తు చేసుకుంటారామె.

**వారికి సాయపడాలని....** అప్పట్లో లోదుస్తులు ముంబయి నుంచి వచ్చేవి. సకాలంలో సరఫరా అయ్యేవి కాదు. అప్పుడు ఓ డీలర్ కోరిక మేరకు వాటి తయారీపై దృష్టిపెట్టారు షీలా. లోదుస్తులు తయారీపై అవగాహనే లేదు. కొన్ని రకాల తెచ్చివాటిని విడదీసి పరిశీలించా. సౌకర్యంగా ఉంచే వస్త్రాల కోసం వెదికి తయారీ ప్రారంభించా. ఇక్కడా సమస్యే! తయారు చేశాక లోకల్ బ్రాండ్లు వద్దనేవారు. ఫొటోలు తీసి మ్యాగజీన్లలో యాడ్ కోసం ఇస్తే వేయనన్నారు. దీంతో చిన్న చిన్న బోర్డులు, హోర్డింగులు తయారు చేయించా. అది చూసి మావారి స్నేహితులు 'ఏంటి ఈ నామోషీ పనులు? మీ ఆవిడ నీ సంస్థ పరువంతా తీస్తోందన్నారట. దీంతో ఆయన కోపగించుకున్నారు. అది నా వ్యాపారమని నచ్చజెప్పాక అర్థం చేసుకున్నారు. లోదుస్తులే కాదు షేప్‌వేర్, బ్లవుజులు, లెగ్గింగ్స్ ఇలా కాలానికి అనుగుణంగా తయారు చేసుకుంటూ వచ్చా. ఇప్పుడు మా ఉత్పత్తులు అమెరికా, యూకె, దుబాయి, గల్ఫ్ దేశాలకూ ఎగుమతి అవుతున్నాయంటారు షీలా. దేశంలోని సంపన్న మహిళల్లో ఈమె కూడా ఒకరు. తన వ్యాపారం గత ఏడాది రూ. 540కోట్లు. వ్యాపారవేత్తగా ఎన్నో ఒడుదొడుకులు చూశారామె. అందుకే అలాంటివారికి సాయపడాలని 2017లో 'వెన్-విమెన్ ఆంత్రప్రెన్యూర్స్ నెట్‌వర్క్' ప్రారంభించారు. మహిళా వ్యాపారవేత్తలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి వారికి మెంటారింగ్, అవసరమైన శిక్షణతోపాటు అవకాశాలనూ కల్పిస్తున్నారు.

**'వద్దు.. చేయలేవు..** మీ ఆయన పరువు తీయకు అంటూ మొదట్లో నాకెన్నో ఉచిత సలహాలు. ఏపని చేసినా వ్యతిరేకించే వారెప్పుడూ ఉంటారు. మీ మనసు చెప్పిందా.. చేసుకుంటూ వెళ్లండి. మొదట నేనొక్కదాన్నే ఇప్పుడు కేవలం మహిళలే వెయ్యిమంది నా ద్వారా ఉపాధి పొందుతున్నారు. ఓ సామాన్య గృహిణిని.. నేను చేసినప్పుడు మీరూ చేయగలరు' అంటారు షీలా. ❑



వర్క్ బర్నవుట్.. ఈ మధ్య ఎక్కువగా వినిపిస్తోన్నమాట. పనిపై విరక్తి, సహ ఉద్యోగుల పట్ల విముఖత, విపరీతమైన అలసట. . దీని చిహ్నాల్లో కొన్ని. ఇల్లు, ఆఫీసు మధ్య నలిగిపోయే మనలో ఇదెక్కువగా కనిసిస్తుందట. ఫలితంగా కెరియర్‌ని వదులుకుంటున్న వారూ ఎందరో దీన్నుంచి తప్పించుకోవాలా? నిపుణుల సూచనలివిగో !

- సకాలంలో పని అవ్వాలన్న తొందర మనకు. విరామాలనీ పట్టించుకోకుండా చేసేస్తుంటాం. రోజులకొద్దీ అలాగే కొనసాగితే శరీరం ఎలా తట్టుకుంటుంది? ఆఫీసులో కొన్ని విషయాలు తెలియవు. పోనీ అర్థం చేసుకోవడానికి సమయం పడుతుంది. ఇదీ మానసిక అలసటకు దారితీస్తుందట. పక్కవాళ్లు వెక్కిరిస్తున్నారనో, ఏమనుకుంటున్నారో అన్న ఆలోచనలూ మెదడుపై భారం చూపుతాయి అంటున్నారు నిపుణులు. కాబట్టి పనిని భారం అనుకోవద్దు.
- పనన్నాక పొరపాట్లు మామూలే. పెద్దవైతే సరే! చిన్నవాటికీ తిడుతోంటే బాధనిపిస్తుంది కదూ. ఇంకోసారి ఎక్కడ పొరపాటు దొర్లుతుందో అన్న కంగారు. ఇదీ మెదడుకు భారంగా మారుతుందట. అలాకాక నెమ్మదిగా చెబితే మనమే ఇంకోసారి అలా జరకుండా జాగ్రత్త పడుతుంటాం కదా అనిపిస్తుంది. నిజానికి ఆ తీరు ఇంకా బాగా చేయాలి. తప్పులకు తావివ్వొద్దన్న ఆలోచనని ప్రేరేపిస్తుందట. మరి మీరూ ఇతరుల విషయంలో అలానే చేస్తున్నారా? లేకపోతే ఇప్పట్నుంచైనా అనుసరించండి. ఒక మంచి పని చేసినప్పుడు మనసుకుతెలియని ఆనందం. దాన్ని ఆఫీసులోనూ పాటించండి. సరిచేసుకునే వీలుంటే అవకాశమివ్వండి. ఇదీ సాయమే.
- ఆఫీసుకు సమయం మించి పోతుందని హడావుడి. తిరిగి ఇంటికి చేరాలనే హడావుడి. దీంతో అలసట మామూలే. ఆ సమయంలోనూ చిన్న వ్యాపకాలను పెట్టుకోండి. అంటే.. డెస్క్ మీద ఓ మొక్కను పెట్టుకొని అలసటగా అనిపించినప్పుడు దాని బాగోగులు చూసుకోవడం, స్నేహితులతో భోజనాన్ని నింపాదిగా ముగించడం, వీలుంటే చిన్న కునుకు.. అలాగన్న మాట. స్నేహితులు, ఇంట్లో వాళ్ల బాగోగులు చూసుకోవడానికి వెనుకాడం. దాన్ని అతి ముఖ్యమైందిగా భావిస్తాం. మీ గురించి మీరూ అంతే శ్రద్ధ చూపండి. స్వీయప్రేమకు మించిన ఒత్తిడి తగ్గించే కారకం మరోకటి ఉండదు. ❑

# పని అలసట తప్పాలంటే !

**చెలి చిట్కా**


బఠాణీన్ని ఉడికించేటపుడు చిటికెడు వంట సోడా కలిపితే నీరు పొంగదు. అవీ త్వరగా ఉడుకుతాయి. ❑

# వేడుకల్లో పరికిణీ ఓణీ

వేడుకలు, పండగ వచ్చిందంటే చాలు.. పరికిణీ ఓణీలకే పట్టం కడతారు అమ్మాయిలంతా. అలాగని ఎప్పుడూ ఒకే స్టైల్‌లో ధరించడానికి మాత్రం ఇష్టపడరు. ఆధునిక శైలిని అందిపుచ్చుకుంటూ సరికొత్త డ్రేప్‌లతో వారెవ్వా అనిపిస్తున్నారు. మీరూ అలా తయారవ్వాలనుకుంటే ఈ చిట్కాలు చక్కగా ఉపయోగపడతాయి.



నవతరం ఆడపిల్లల్ని ఎక్కువగా మెప్పిస్తోన వాటిల్లో క్రాప్‌టాప్ హెంగాలొకటి. వీటితోనే వేడుకలకు హాఫ్ శారీ లుక్ తెచ్చేద్దాం. ఇందుకోసం ఓణీగా చక్కటి పట్టు చీరను ఎంచుకోండి. దీంట్లో కుచ్చిళ్లన్నీ నడుము వెనుక పరుచుకునేలా చేసి ఆపై రెండు కొనల్ని తీసుకుని సాధారణ ఓణీలా కట్టేయండి. బుట్టబొమ్మలా కనిపిస్తారు. సన్నగా ఉన్నవారికి ఈ ఎంపిక బాగుంటుంది.





చీర కట్టుకోవడంపై ఆసక్తి లేనివారు.. దానితోనే హాఫ్ శారీ కట్టే ప్రయత్నం చేయొచ్చు. ఇందుకోసం చక్కటి అంచున్న పరికిణీ ఎంచుకోవాలి. దీనికి కాంట్రాస్ట్‌గా ఓ పట్టు చీరను తీసుకుని పల్లూ భాగాన్ని వదిలి. మరోకొన నుంచి పావు వంతుకి పైగా కుచ్చిళ్ల పోసుకోవాలి. వీటిని పరికిణీ ముందు భాగంలో కదలకుండా పెట్టాలి. తర్వాత మిగిలిన చీరను తీసుకుని కొంగుకి ప్లీట్స్ పెట్టి వెనుక నుంచి ముందుకు తెచ్చి వదులుగా ఎడమ భుజంపై నుంచి వేసుకుంటే సరి. లుక్ అదిరి పోతుంది.

కావాల్సినంత పొడవులో కొంగుకోసం కుచ్చిల్లు పోసి భుజం మీద వేసుకుని కదలకుండా పిన్ను పెట్టేయండి. ఇప్పుడు కుచ్చిళ్ల మడతలకు అనుగుణంగా ముందు వైపు మిగిలిన భాగాన్ని వదులుగా వెనక్కి తీసుకొచ్చి పరికిణీ లోపలికి కదలకుండా పెట్టేయాలి. ఆ పైన దానికి మ్యాచింగ్‌గా మరో ఓణీని నయా స్టైల్‌తో మెరిసి పోవచ్చు.

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో దృష్టి లోపాలు- 2



**డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి**

**హైపరోపియా :** దీన్నే దూర దృష్టి, ప్లస్ పవర్ దృష్టి లోపం, దూరదృష్టి, హైపర్ మెట్రోసియా అంటారు. పిల్లల్లో 16.5% మంది దగ్గరి వస్తువులు చూడలేరు. దూరంగా ఉన్నవి చూస్తారు ఐ బాల్ ఆక్సిస్ తక్కువగా ఉండడం వల్ల రెటీనా వెనుక వైపు ప్రతిబింబం పడుతుంది. ఇది మగపిల్లల్లో ఎక్కువ..

**3 అస్టిగ్ మాటిజమ్ :** ఇది పిల్లల్లో 218% ఉంటుంది. రెటీనా మీది కాంతి సమానంగా పర్చుకోవడం వల్ల రెండు కన్నుల్లో దృష్టి లోపాలుంటాయి. ఒక కన్నులో దగ్గరి దృష్టి ఉంటే, మరొక దానిలో దూరదృష్టి ఉంటుంది. కార్నియా అబ్‌నార్మల్ (కర్వేచర్) వంపు కల్గి ఉండడం వల్ల రెండు డిఫరెంట్ లోకేషన్స్‌లో ప్రతిబింబం ఏర్పడుతుంది.

**వ్యాధి లక్షణాలు :** బ్లాక్ బోర్డుమీద అక్షరాలు సరిగా కనిపించకపోవడం, కళ్ళు చికిలించి చూడడం, కళ్ళు మాటిమాటికి అర్వడం, తప్పులు రాయడం, కళ్ళు వాల్చి వ్రాయడం, దగ్గరిగా కూర్చోవడం, తలనొప్పి, కళ్ళు నీరు కారడం, చూపు మసకగా ఉండడం, కళ్ళు రుద్దడం, అలసలు, కంటిపై వత్తిడి పెరగడం, మెల్ల, సరిగా చదవలేకపోవడం, స్కూల్‌కి వెళ్ళాలనిపించక పోవడం, దురదలు (6%) కంటినొప్పి (18%) చూపులో తేడా (71%) వంటి లక్షణాలుంటాయి.

**నిర్ధారణ :** సైక్లోప్లీజిక్ రిఫ్రాక్షన్ చేసి ఎంత దృష్టిలోపం ఉందో కనుక్కోవడం, విజన్ టెస్ట్, డైలెటేడ్ ఎగ్జామినేషన్, స్లిట్‌ల్యాంప్ టెస్ట్ ఆటోరిఫ్రాక్టరీ మీటర్, ఫండస్ ఎగ్జామి నేషన్, రెటినోస్కోపీ, టోఫోగ్రఫీ ద్వారా కార్నియల్ లోపాలు న్నాయా అని కనుగొనాలి.

**కాంప్లికేషన్స్ :** మయోపిక్ రెటినల్ డిటాచ్‌మెంట్, రెటీనల్ డిజినేరేషన్ మెల్ల, కార్నియల్ వీక్‌నెస్, అంధ్యత్వం, ఐస్ట్రెయిన్, చూపు మసకగా, తలదిమ్ము వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**జాగ్రత్తలు :** పిల్లల్లో వీటిని తేలికగా గుర్తించలేము. వీటికి ప్రివెన్షన్ లేదు. సకాలంలో ట్రీట్ చేయడం వల్ల ముదిరి పోకుండా చూడాలి. కంటి ఎదుగుదలని బట్టి 6 నెలలకొకసారి చెక్ చేయించాలి నిర్లక్ష్యం చేయరాదు. స్కూల్లో, ఇంట్లో చదవడానికి ఇబ్బందిపడుతుంటే కంటి పరీక్షలు చేయించాలి. పిల్లలకి దృష్టిలోపం ఉన్నా లేకున్నా ప్రతి సంవత్సరం టెస్ట్ చేయించడం అన్ని విధాలా మంచిది. కాంతి కిరణాల్ని మెదడుకి తీసుకోనిపోయేది రెటీనా ఇది సంక్లిష్టమైనది. కంటి చూపు ఉండి కూడా ఎటువంటి దృష్టిలోపాలు లేకుండా చూడాలి. గాలి, వెలుతురు ఉన్న ప్రదేశంలో ఉండాలి. నాల్గుగోడలకీ పరిమితం కాకుండా, ఆరుబైట ఎక్సర్‌సైజ్‌లు, ఆటలు ఆడుకోవడం మంచిది. దృష్టిలోపాల్ని సరిదిద్దడానికి సులభమైన, సురక్షితమైన చికిత్స కంటి అద్దాలు. మయోపియా ఉన్నవారికి పుటాకార (కాన్‌కెన్) అద్దాలు, హైపరోపియా ఉన్నవారికి కుంభాకార కటకం ఉన్న అద్దాలు అస్టిగ్‌మా టిజమ్ ఉన్నవారికి సిలంద్రికల్ అద్దాలు వాడాల్సి ఉంటుంది. కాంటాక్ట్ లెన్స్, సర్జరీ కూడా (18 సంవత్సరాల తర్వాత) అవసరమవుతుంది. కంటి అద్దాలు కంటిన్యూగా, 12 సంవత్సరాల వరకు వాడాల్సి ఉంటుంది. హోమియో

**చికిత్స : మయోపియా:** యుఫ్రేషియా 30- కండ్ల నుండి బరువు, మంటతో నీరు కారడం, సాయంకాలం, ఇంటిలో, వెచ్చదనం వల్ల తాకిన కండ్లు వాచి, మంటతో, నొప్పి ఉంటుంది.

**ఎగారికస్ :** తలనొప్పులు, మెలకువగా ఉన్నప్పుడు కండరాలదరడం, వేడిసూదులతో గ్రుచ్చినట్లు నొప్పి ఉండి చల్లదనాన్ని భరించలేరు. ఇవేగాక రూస్టాక్స్, ఆరంమూర్ , జెల్సీ మియం మందుల్ని వాడుకోవచ్చు.

**హైరోపియా :** పడుకున్నప్పుడు తలను కదిపిన, కనుల్ని కదిపినా, ప్రక్కకి తిరిగినా కన్నులు తిరగడం, కళ్ళు చికిలించి చూడడం రాత్రిళ్ళు మేలుకొని చదివేపిల్లల్లో తలదిమ్ము, వెలుతుర్ని చూడలేరు.

**సైలీషియా:..** తలనొప్పి మెడనుండి కండి కన్ను వరకుండి, ఐ స్ట్రెయిన్ వల్లపైకి చూచిన పడిపోవునట్లుండి, వెచ్చదనం వల్ల రిలీఫ్ ఉంటుంది. ఇవేగాక, డ్రోసిరా, సల్ఫర్, కాల్కేరియా కార్బ్, ఫాస్ఫరస్ మందుల్ని లక్షణాల్ని బట్టి వైద్యపర్యవేక్షణలోవాడుతూ గ్లాస్ కూడా వాడాల్సి ఉంటుంది. ❑



# వచ్చేను అలమేలుమంగ..

విష్ణుదేవుడిని దర్శించ వచ్చిన భృగుమహర్షిని గమనించలేదని, క్రోధంతో తన్నిన ఆయనను విష్ణువు ఆయన మూడవ నేత్రాన్ని చిదిమేసి, ఆ రుషి అహంకారాన్ని అణచివేసినా, ఆ అవమానం భరించలేని లక్ష్మి, భర్తను విడిచి, భూలోకం చేరింది. వైకుంఠం వీడిన భార్యలక్ష్మి కోసం శ్రీమహావిష్ణువు, ఆమెకోసం ఎంతో తపించి, గాలించాడు. చివరకు కోపం వదలి లక్ష్మీదేవి తిరుపతి దాపునే ఉన్న, తిరుచానూరు చేరి, పద్మావతిగా అవతరించి, అక్కడే కొలువై ఉన్న ఆమెను, 'వచ్చేను అలవేలుమంగ' అని తన సంకీర్తనలలో కీర్తించిన వారే, శ్రీ తాళ్లపాక అన్నమయ్య అనే పదకవితా పితామహుడు. అలివేలు మంగాపురంగా ప్రసిద్ధిగాంచిన, ఈ పుణ్యక్షేత్రాన్ని తిరుమలలో శ్రీ వేంకటేశ్వరుని దర్శనానంతరం భక్తులందరూ, పద్మావతిదేవిని వీక్షించి తమయాత్రను పూర్తిచేసుకుంటారు. కోరిన వెంటనే మరాలిచ్చే పద్మావతీ దేవిని ఏమని పొగడుడుమే ఇక నిను ఆమని 'సొబగులఅలమేల్మంగ' అంటారు. అన్నమ్య. అంతేకాక పర మాత్ముడైన అహరిపట్టపురాణివి నీవు అంటూ, భక్తులు వేడిన వెంటనే వచ్చేసే, వెన్నెల బొమ్మగాఅమ్మవారిని వర్ణిస్తారు. మరో ఆసక్తికర అంశం ఏమిటంటే ఏడుకొండలవాడు కొండ దిగి, దేవేరి చెంతకు చేరినపుడు తమ మొరలేవీ ఆ వెంకటేశుడు సరిగా వినడం లేదని, మేముకరుణపొంద డానికి కలవారి మికామా! మరికరుణామయుడని ఆయనకి ఆ బిరుదుఎందుకని సూటిగా, అడిగే అలిమేలు మంగమ్మ భక్తులు. ఆమెకు వెంకన్నబాబుపై ఫిర్యాదులు కూడా చేస్తూ ఉండటం, మనం చూస్తూ ఉంటాము. దయామయి అయిన ఆదేవి, పుణ్యపుష్కరిణి కలిగి ఉండి, కన్నుపండువుగా కనపడుతూ, నిత్యకుంకుమ పూజలు, కల్యాణొత్స వాలతో తన వద్దకు వచ్చే వారికి శుభ ఫలాలు, ఆశీర్వాదాలు ఇచ్చే, పద్మావతీదేవి అందరికీ ఆరాధ్యదేవత. బ్రహ్మాండనాయకుడి బ్రహోత్సవాలు తిరుమలలో, శ్రీ వేంకటేశ్వరుడికి జరుపబడే విధానం మాదిరిగా, పవిత్రకార్తీక బ్రహోత్సఆలు, అలివేలుమంగాపురవాసినిఐన పద్మావతీదేవికి, కూడా వైభవంగా నిర్వహింపడం, నవరాత్రి పూజలు జరగడం ఆటపాటలు, కోలాటాల, సందడితో, భక్తజన సందోహంతో, ఆలయ ప్రాంగణం విద్యుద్దీపకాంతులతో, విరాజల్లుతూ, శోభాయమానంగా వెన్నెలలు వెదజల్లుతుంది. ఎన్నోమహిమలు కలిగిన మహాలక్ష్మి మహిలో అవతరించిన మహాశక్తి మూర్తి. కోటివరాలిచ్చే కొంగుబంగారం అంటే అలవేలుమంగమ్మ. సాక్షాత్తు కలియుగ దైవం అయిన వెంకటేశ్వరుని అర్ధాంగి.

**- యం.వి.రమణకుమారి.**

ఆధ్యాత్మికం

# సగ్గుబియ్యం టిక్కీ



**కావలసినవి :** సగ్గుబియ్యం-కప్పు, వేయించిన పల్లీలు-కప్పు, బంగాళదుంపలు-రెండు, అల్లం-రెండు అంగుళాల ముక్క, పచ్చిమిర్చి-రెండు, జీలకర్ర-టీస్పూను, కొత్తిమీర తరుగు-పావుకప్పు, నిమ్మకాయ-అరచెక్క ఉప్పు-రుచికి సరిపడా.

**తయారీ విధానమిలా:..**

- సగ్గుబియ్యాన్ని దోరగా వేయించి, చల్లారాక పొడిచేసి పెట్టుకోవాలి. పల్లీలను బరకగా గ్రైండ్‌చేసి సగ్గుబియ్యం పొడిలో కలపాలి.
- బంగాళ దుంపలను తొక్కతీసి ముక్కలుగా తరగాలి. పచ్చిమర్చి, అల్లం కూడా ముక్కలుగా తరగాలి.
- ఇప్పుడు బంగాళదుంప ముక్కలు, అల్లం, పచ్చిమర్చి, జిలకర్ర కొత్తిమీర తరుగు వేసి గ్రైండ్ చేయాలి.
- నలిగిన మిశ్రమన్నీ, సగ్గుబియ్యం పొడిలో వేసి, రుచికి సరిపడా ఉప్పు, నిమ్మ చెక్కను పిండి రసం వేసి బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి.
- పదిహేను నిమిషాల తరువాత పిండిని టిక్కీల ఆకారంలో వత్తుకుని డీప్‌ఫ్రై చేస్తే సగ్గుబియ్యం టిక్కీలు రెడీ కొత్తిమీర చట్నీతో ఈ టిక్కీలు చాలా రుచిగా ఉంటాయి. ❑

# పెంకితనాన్ని ఆపేయండిలా !

ఏ తల్లి దండ్రులా తమ పిల్లలు చెడిపోవాలని కోరుకోరు. అయితే, కొన్నిసార్లు వారు మాట వినకపోవడానికీ, పెంకితనం చేయడానికీ ఇంట్లోని పెద్దలే కారణం కాపోవచ్చు. అసలు సమస్యకు మూలం అర్థం చేసుకుంటే వారికి గాడిలో పెట్టొచ్చు. అదెలాగంటే..

- ఇంట్లో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువమంది పిల్లలుంటే వారితో తరచూ గొడవపడటం, తిట్టడం చేస్తుంటారు కొందరు చిన్నారులు. అంతమందిలో తమ ప్రాధాన్యత తగ్గిందనే అభద్రత, తమని తక్కువగా చూస్తున్నారనే అపోహ లాంటివి ఏవైనా దీనికి కారణాలు కావొచ్చు. వారికి కాస్త సమయం కేటాయించి అడిగి తెలుసుకోండి. మీకు అందరూ సమానమేనన్న విషయాన్ని అర్థమయ్యేలా చెప్పండి.
- పిల్లల్లో అభద్రత పెరిగినప్పుడు తమ మాట అందరూ వినాల్సిందేనని మంకుపట్టు పడతారు. తల్లిగా వారు ఏ పరిస్థితుల్లో ఆ పనిచేస్తున్నారో మీరు అర్థం చేసుకోగలరు. పాపాయి బాధను తెలుసుకోండి. ఆత్మన్యూనతకు గురవుతుందా? ఎవరి వల్లైనా ఇబ్బంది పడుతోందా గమనించండి. అప్పుడు పరిష్కారం చూపించగలిగితే తను మారుతుంది. ❑



# ఐపిఎల్ వేలంలో 1166 మంది ప్లేయర్లు

## 336 మంది ఫారిన్ ప్లేయర్లు, 830 మంది భారత్ క్రికెటర్లు



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2024 టోర్నీలో ఆడేందుకు విదేశాలకు చెందిన పలువురు స్టార్‌క్రికెటర్లుకూడా దరఖాస్తుచేసారు. వచ్చే ఏడాది సీజన్‌కు సంబంధించిన వేలం డిసెంబరు 19న జరుగుతుంది. ఈనేపథ్యంలో వేలంకోసం 1166 మందిక్రికెటర్లు తమ పేర్లు నమోదుచేసుకున్నారు. వీరిలో 830 మంది ఇండియన్‌క్రికెటర్లుకాగా 336 మంది విదేశీ ప్లేయర్లు ఉన్నారు. వేలంలో 77 మంది ప్లేయర్లను మాత్రమే కొనుగోలుచేసే ఛాన్స్ ఉంది. డిసెంబరు 19వ తేదీ వేలం నిర్వహిస్తారు. ఐపిఎల్ వేలం కోసం స్టార్‌క్రికెటర్లు కూడా ఫామ్‌లో ఉన్నారు. ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ మాత్రం వేలం కోసం పేరు నమోదుచేసుకోలేదు.

రిలీజ్ అండ్ రిటెన్షన్ ప్రక్రియలో ముంబయి ఇండియన్స్ జోఫ్రా ఆర్చర్‌ను వదిలేసింది. మరోసారి వేలంలో పాల్గొ నేందుకు ఈ క్రికెటర్‌కు ఆసక్తిలేదు. వేలంకోసం మిచెల్‌స్టార్క్, పాట్ కమిన్స్, ట్రావిస్ హెడ్, డానయరీ మిచెల్, రచిన్ రవీంద్ర వంటి స్టార్లు నమోదుచేసుకున్నారు. ఈసారి ఆడతాడా లేదా అనే అనుమానాలు వ్యక్తం అయినప్పటికీ జోష్ హేజిల్ వుడ్ సైతం దరఖాస్తు సమర్పించాడు. వేలంకోసం దరఖాస్తు చేసుకున్న ప్లేయర్లలో 830 మంది భారతీయ క్రికెటర్లు ఉన్నారు. 336 మంది విదేశీ క్రికెటర్లపేర్లు నమోదయ్యాయి. లిస్టులో 212 మంది క్యాప్డ్, 909 మంది అన్‌క్యాప్డ్, 45 మంది అసోసియేట్ ప్లేయర్లు ఉన్నారు. భారతీయుల్లో 18 మంది టీమిండియాకు ఆడిన వారున్నారు.

వరుణ్ ఆరోన్; కెఎస్‌భరత్, కేదార్‌జాదవ్, సిద్ధార్థ్‌కౌలహ్,ధావల్ కులకర్ణి, శివమ్ మావి, షాబాద్; నదీమ్, కరుణ్‌నాయర్; మనీష్‌పాండే, హర్షల్ పటేల్, చేతన్ సకారియా, మన్‌దీప్‌సింగ్, బరిందర్‌శ్రాన్; శార్దూల్‌ఠాకూర్; జైదేవ్ ఉనద్కత్, హనుమ విహారి, సందీప్ వారియర్, ఉమేష్ యాదవ్‌లు ఉన్నారు. ఇండియన్ క్యాప్డ్ ప్లేయర్లలో కేవలం హర్షల్‌పటేల్ కేదార్‌జాదవ్, శార్దూల్ ఠాకూర్; ఉమేష్ యాదవ్‌మాత్రమే తమ కనీస ధరను రెండుకోట్లుగా నిర్ణయించుకున్నారు. మిగిలిన 14 మంది ప్లేయర్ల రిజర్వు ధర మాత్రం 50 లక్షలుగా ఉంది.

# క్రికెట్ స్టేడియంకు కరెంటు కష్టాలు

## ఆసీస్‌తో మ్యాచ్‌కు జనరేటర్లతో విద్యుత్తు



**రాయ్‌పూర్:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య జరిగే నాలుగో టి20 మ్యాచ్ జరుగుతున్న స్టేడియంకు కరెంటు కష్టాలు వచ్చాయి. రాయ్‌పూర్‌లోని షాహీద్ వీర్ నారాయణ్‌సింగ్ స్టేడియంలో రాత్రి ఏడుగంటలకు మ్యాచ్‌ప్రారంభం కానుంది. అయితే ఈ మ్యాచ్‌వేళ మైదానంలో కొన్ని చోట్ల విద్యుత్ వెలుగులు ఉండవని అంచనా. ఈస్టేడియంను కొంతకాలంనుంచి కరెంటు కష్టాలు వెంటాడుతున్నాయి. గడచిన కొన్నేళ్లుగా విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడంతో మైదానానికి కరెంట్ సరఫరాలేదు. దీనితో నేటి మ్యాచ్‌ను జనరేటర్లతో నడిపించనున్నారు. ఈ స్టేడియంను నిర్మించిన తర్వాత నిర్వహణను ప్రజాపనులశాఖకు అప్పగించారు. మిగిలిన ఖర్చులు క్రీడాశాఖ భరిస్తోంది. 2009నుంచి ఈ స్టేడియం కరెంట్ బిల్లులను చెల్లించడంలేదు. ఆ బకాయిలు పెరిగి 3.16 కోట్లకు చేరాయి. బకాయిలపై ప్రజాపనులశాఖ, క్రీడాశాఖకు పలుసార్లు నోటీసులు పంపించినా ఎలాంటి స్పందన లేదని చెపుతున్నారు. చేసేదిలేక 2018లో ఈమైదానానికి విద్యుత్‌సరఫరా నిలిపివేసారు. ఆ సమయంలో ఇక్కడ హాఫ్ మారథాన్‌ను నిర్వహించారు. మైదానంలో కరెంట్ సరఫరాలేకపోవడంతో పాల్గొన్న అథ్లెట్లు ఆందోళన వ్యక్తంచేసారు. దీనితో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

తర్వాత ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అభ్యర్థనమేరకు స్టేడియంలో తాత్కాలిక కనెక్షన్ ఏర్పాటుచేసారు. అయితే ఆ కరెంట్‌కేవలం స్టేడియంలోని గదులు, వీక్షకుల గ్యాలరీ, బాక్సుల్లో లైట్లకు మాత్రమే సరిపోతోంది. దీనితో మూదానంలో ఫ్లడ్‌లైట్లకోసం ప్రత్యేక జనరేటర్లు ఏర్పాటుచేసారు. 2018నుంచి ఈ స్టేడియంలో మూడు అంతర్జాతీయ మ్యాచ్‌లు జరిగాయి. అన్నిసార్లు తాత్కాలిక కనెక్షన్ జనరేటర్లతోనే నడిపించారు. తాజా మ్యాచ్‌కు తాత్కాలిక కనెక్షన్ సామర్థ్యాన్ని పెంచాలని క్రికెట్ అసోసియేషన్ విద్యుత్ అధికారులను కోరింది. అనుమతులు వచ్చినా ఎలాంటిపనులు చేపట్టలేదు. భారత్ ఆసీస్ మ్యాచ్‌కు జనరేటర్లతోనే ఫ్లడ్‌లైట్లను వెలిగిస్తున్నట్లు అసోసియేషన్ వెల్లడించింది.

# ఐపిఎల్ టోర్నీకి అడ్డొస్తున్న ఎన్నికలు

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ టోర్నీకి షెడ్యూల్ సమస్య వస్తోంది ఓవైపు లోక్‌సభ ఎన్నికలు, మరోవైపు టి20 ప్రపంచకప్ టోర్నీతో ఐపిఎల్ తేదీలపై సందిగ్ధత నెలకొంది. దీనితో ఎన్నికల షెడ్యూలు వచ్చేంతవరకూ వేచి చూడాలని బిసిసిఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాతనే ఐపిఎల్ షెడ్యూలు ఖరారుచేయనున్నట్లు అంచనాలు జోరందుకుంటున్నాయి. ఐపిఎల్ షెడ్యూలు గురించి చర్చించేందుకు ఈ టోర్నీ గవర్నింగ్ కౌన్సిల్, ఫ్రాంచైజీల ప్రతినిధులు, బిసిసిఐ సీనియర్ అధికారులు తాజాగా సమావేశం అయ్యారు. ఐపిఎల్‌ను ఎప్పుడు నిర్వహించాలన్న దానిపై సుదీర్ఘంగాచర్చించాం.

కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల తేదీలను ప్రకటించేంతవరకూ ఎదురుచూడటం తప్ప మాకు మరో అవకాశం లేదు అని సమావేశంలో పాల్గొన్న సీనియర్ అధికారి ఒకరు పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ మేనెలల మధ్య దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతాయి. అటూ ఇటూగా అదే సమయంలో ఐపిఎల్ టోర్నీ నిర్వహిస్తారు. ఎన్నికల నేపత్యంలో ఐపిఎల్‌ను వాయిదా వేయాలన్నా అది సాధనయపడే పరిస్థితిలేదు. జూన్3నుంచి 2024 టి20 ప్రపంచకప్ టోర్నీ జరగనుంది. ఆటగాళ్లకు విశ్రాంతి దొరకడంకోసం టోర్నీకి కొద్దివారాలముందుగానే ఐపిఎల్‌ను ఇర్వహించాల్సి ఉంటుంది. దీనితో ఐపిఎల్ షెడ్యూలు ఇపుడు బిసిసిఐకి సవాల్‌గా మారింది. గతంలో 2009, 2014, 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో కూడాఐపిఎల్‌కు ఇదే సమస్య వచ్చింది. 2009లో ఈ టోర్నీమొత్తం దక్షిణాఫ్రికాలో నిర్వహించారు. తర్వాత 2014లో తొలిసగం మ్యాచ్‌లను యుఎఇలో నిర్వహించారు. 2019లో తొలి 19 మ్యాచ్‌లకు తొలుత షెడ్యూలు ప్రకటించారు.

తర్వాత స్థానిక అధికారులు పోలింగ్ తేదీలతో సమన్వయం చేసుకుని మిగిలిన మ్యాచ్‌లు నిర్వహించారు. 2024 ఐపిఎల్ టోర్నీనికూడా విదేశాల్లో నిర్వహించే అవకాశాలు లేకపోలేదు. ఎన్నికల షెడ్యూలు వెలువడిన తర్వాత పరిశీలించి నిర్ణయిస్తామని బిసిసిఐ అధికారులు చెపుతున్నారు. టి20 ప్రపంచకప్ నేపథ్యంలో ఐపిఎల్‌ను ఇంకాసనత ముందుగానే నిర్వహించాలి. వచ్చే ఏడాది మార్చిలో భారత్ ఇంగ్లండ్ మధ్య టెస్ట్ సిరీస్ జరగనుంది. ఆ సిరీస్ పూర్తయిన వెంటనే ఐపిఎల్‌నుప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలా అయితే లోక్‌సభ ఎన్నికలకు ముందే చాలావరకూ టోర్నీని పూరినతచేయవచ్చని బిసిసిఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది.



# నేటి నుంచి 'ప్రో కబడ్డీ' పోటీలు

## తెలుగు టైటాన్స్-గుజరాత్ జెయింట్స్ మధ్య తొలిమ్యాచ్

**అహ్మదాబాద్:** పురాతన ఆటకబడ్డీకి, భారత ప్రజలకు మధ్య ఏన్నో ఏళ్లనుంచి బలమైన అనుబంధం ఉంది. 2014లో ప్రోకబడ్డీ లీగ్ ప్రారంభమైనప్పటి నుంచి ఈక్రీడకు ప్రాముఖ్యత పెరిగి ప్రజాదరణ లభించింది. లీగ్ రూపకర్త మాషల్ స్పోర్ట్స్ 30సెకన్లరైడ్స్, దూ-ఆర్-డై రైడ్స్,సూపర్ రైడ్స్, సూపర్ టాక్సిల్స్ వంటి వినూత్న నియమాలను ఆమలు చేసి ఈఆటకు కొత్తఊపు తీసుకువచ్చింది. ఈక్రమంలో తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకున్న ఈమెగా లీగ్ పదో ఎడిషన్‌లోకి అడుగుపెడుతుంది. ఈచారిత్రాత్మక టోర్నీ శుక్రవారం అహ్మదాబాద్‌లోని అక్షర్ రివర్ క్రూజ్‌లో లీగ్‌పదోసీజన్ లాంఛనంగా ప్రారంభమైంది. మాషల్‌స్పోర్ట్, ప్రోకబడ్డీ లీగ్ కమిషనర్ అనుపమ్ గోస్వామి ఈప్రత్యేక సీజన్‌ను తొమ్మిదో ఎడిషన్ విజేత జట్టు జైపూర్ పింక్ పాంథర్స్ కెప్టెన్ సునీల్ కుమార్, పదోసీజన్ తొలిమ్యాచ్‌లో పోటీపడే కెప్టెన్లు పవన్ సెహ్రావత్ (తెలుగు టైటాన్స్), ఫజెల్ అత్రాచలి (గుజరాత్ జెయింట్స్)తో కలిసి ప్రారంభించారు. కాగా శనివారం నుంచి ప్రారంభమయ్యే ఈమ్యాచ్‌లో మొత్తం 12 నగరాల్లో జరగనున్నాయి. అహ్మదాబాద్ (డిసెంబర్ 2-7), బెంగళూరు (డిసెంబర్ 8 -13), పూణే (డిసెంబర్ 15- 20) చెన్నై (డిసెంబర్ 22- 27), నోయిడా (డిసెంబర్ 29-జనవరి 3) ముంబై (జనవరి 5-10), జైపూర్ ( జనవరి 12-17) హైదరాబాద్ (జనవరి 19-24) పాట్నా (జనవరి 26-31), కోల్‌కతా (ఫిబ్రవరి 9-14), పంచకుల (ఫిబ్రవరి 16-21)వరకు జరుగుతాయి.

**నేడు తెలుగు టైటాన్స్ -గుజరాత్ జెయింట్స్ మధ్య తొలిమ్యాచ్ ..**

శనివారం అహ్మదాబాద్ ఈకెవీ ఏరీనాలో జరిగే పదోసీజన్ బ్లాక్‌బస్టర్ మ్యాచ్‌కు తెలుగు టైటాన్స్‌తో గుజరాత్ జెయింట్స్‌తలపడనుంది. ఈనేపథ్యంలో టైనాన్స్ కెప్టెన్ పవన్ సెహ్రావత్ మాట్లాడుతూ తనజట్టు మొదటిగేమ్‌కు సిద్ధమైందని తెలిపారు. తాను మ్యాట్‌పై అడుగుపెట్టేందుకు సిద్ధంగా ఉన్నానని..గత సీజన్‌కకు దూరంగా ఉండటం నిరాశ కలిగించిందన్నారు. ఈటోర్నిలో తెలుగు టైటాన్స్‌ను ముందువరుసలో నిలిపేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# వరల్డ్‌కప్ వివాదంపై స్పందించిన మార్ష్

**మెల్‌బోర్న్:** వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో టీమిండియాపై విజయం సాధించిన ఆస్ట్రేలియా జట్టు ఆటగాడు మిచెల్‌మార్ష్ వ్యవహరించిన తీరు వివాదాస్పదం అయింది. వరల్డ్‌కఫ్‌పై కాళ్లుపెట్టి ట్రోలింగ్‌కు లోనయ్యాడు. ఇలా చేయడం సరికాదని మాజీ క్రికెటర్లు, అభిమానులు ఆక్షేపించారు. తనపై వస్తున్న విమర్శలు ట్రోలింగ్‌పై దాదాపు రెండువారాల తర్వాత మిచెల్‌మార్ష్ స్పందించారు సోషల్‌మీడియాలో వస్తున్న ఆఫోటోలో ఎలాంటి అమర్యాద ప్రవర్తన కనిపించడంలేదు. దానిగురించి తీవ్రంగా ఆలోచించాలని అనుకోవడంలేదు. అసలు నేను సోషల్‌మీడియాను ఎక్కువ చూడనని కానీ సహచరులు, స్నేహితులు దానిగురించే చెప్పారని, కానీ నాకుమాత్రం అందులో ఎలాంటి తప్పుకనిపించడంలేదని వెల్లడించాడు. వన్డే ప్రపంచకప్‌ను సాధించిన అనంతరం ఆసీస్‌క్రికెటర్లు సంబరాలుచేసుకున్నారు. ఈక్రమంలో మార్ష్‌ట్రోఫీపై కాళ్లుపెట్టిన ఫోటోలను ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీగా పెట్టాడు. దీనితో మార్ష్‌పై సోషల్‌మీడియాలో విమర్శలు వెల్లువెతానతయి. ఇదే క్రమంలో భారత్‌లో మార్ష్‌పైనా కేసునమోదుకావడంగమనార్హం. ఉత్తరప్రదేశ్ ఆలీగడ్‌కు చెందిన ఆర్టీఐ కార్యకర్త పండిట్‌కేశవ్ ఇచ్చిన ఫిరానయదుమేరకు ఢిల్లీగేట్‌పోలీసులు కేసునమోదుచేసారు. ఇలా ట్రోఫీని అవమానించడంతోపాటు 140 కోట్లమంది భారతీయుల మనోభావాలను గాయపరిచాడని కేశవ్ తన ఫిర్యాదులో తెలిపాడు.

# సంపన్నుల్లో నంబర్ వన్ డీమార్ట్ దమానీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** దేశంలో సంపన్నుల గురించిన ఆసక్తికరమైన జాబితాను హురున్ సెల్ఫ్ మేడ్ విడుదల చేసింది. ఆసక్తికరంగా ఇందులో ప్రఖ్యాత స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్, డీమార్ట్ స్టోర్ల వ్యవస్థాపకుడు రాధాకిషన్ దమానీ మొదటిస్థానాన్ని కైవసం చేసుకున్నారు. తన వ్యాపార సామ్రాజ్యాన్ని సొంతంగా నిర్మించుకున్న వ్యాపారవేత్తగా రిటైల్ చెయిన్ డీమార్ట్ వ్యవస్థాపకుడు రాధాకిషన్ దమానీ నిలిచారు. రూ.2.38 లక్షల కోట్ల మార్కెట్ విలువతో రాధాకిషన్ దమానీ హురున్ మిలీనియం 2023 టాప్-200 జాబితాలో మొదటి స్థానాన్ని పొందారు. ఇక రెండవ స్థానంలో ఫ్లిప్‌కార్ట్ వ్యవస్థాపకుడు బిన్నీ, సచిన్ బన్సాల్ నిలిచారు. వీరి మార్కెట్ విలువ రూ.1,19,472 కోట్లుగా ఉంది. మూడో స్థానంలో ఫుడ్ డెలివరీ ప్లాట్ ఫామ్ జొమాటోకు చెందిన దీపిందర్ గోయల్ రూ.86,835 కోట్ల మార్కెట్ విలువతో నిలిచారు. అలాగే డ్రీమ్ 11 వ్యవస్థాపకులు హారిష్ జైన్, భవిత్ సేథ్ ఈక్విటీ సంపద విలువ రూ.66,452 కోట్లుగా ఉంది. నాలుగో స్థానంలో స్విగ్గి వ్యవస్థాపకులు హర్ష్ మజేటి, నందన్ రెడ్డి నిలిచారు. అలాగే టాప్-10లో రేజర్‌పేకు చెందిన హర్షిల్ మాథుర్, శశాంక్ కుమార్ రూ.62,384 కోట్లు, మాక్స్ హెల్త్‌కేర్ అభయ్ సోయి రూ.55,085 కోట్లు, పేటిఎం విజయ్ శేఖర్ శర్మ రూ.54,328 కోట్లు, జెరోధాకు చెందిన నిఖిల్ సోదరులు రూ.50,630 కోట్ల మార్కెట్ విలువ కలిగి ఉన్నట్లు హురున్ నివేదిక ప్రకారం వెల్లడైంది. మొత్తం సంపన్నుల జాబితాలో 38 మంది కంపెనీల వ్యవస్థాపకులు ఐఐటి ఢిల్లీ నుంచి, 24 మంది ఐఐటి బాంబే నుంచి, 20 మంది ఐఐటి ఖరగ్‌పూర్ విద్యార్థులున్నారు. ఇక నగరాల వారీగా జాబితాను పరిశీలిస్తే, జాబితాలో ఉన్న వ్యవస్థాపకులు 23 నగరాలకు చెందినవారు. ఇందులో బెంగళూరు నుంచి 129 మంది, ముంబై నుంచి 78 మంది, గురుగావ్-న్యూఢిల్లీ ప్రాంతం నుంచి 49 మంది ఉన్నారు. ఈ జాబితాలో జెప్టో స్థాపకుడు కైవల్య వోహ్రా 21 యేళ్లతో అత్యంత పిన్న వయస్కుడుగా నిలిచారు.



# మరోసారి పెరిగిన గ్యాస్ సిలిండర్ ధర

**ముంబై, డిసెంబరు 1:** డిసెంబర్ మొదటి తారీఖున ఎప్పటి మాదిరిగానే దేశంలోని చమురు కంపెనీలు గ్యాస్ ధరలను సవరించాయి. ప్రస్తుతం కొనసాగుతున్న ద్రవ్యోల్బణ సమయంలో ప్రజలపై మరింత భారం పడే ప్రకటన వెలువడింది. వ్యాపారులు వినియోగించే 19 కేజీల వాణిజ్య సిలిండర్ల ధరలను చమురు కంపెనీలు మరోసారి పెంచాయి. తాజాగా పెరిగిన ధరలు శుక్రవారం నుంచి అమల్లోకి వస్తాయని గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు ప్రకటించాయి. దీనికి ముందు నవంబరు 16న ఛత్ పండుగ రోజున కమర్షియల్ సిలిండర్ ధరలను రూ.50 చొప్పున తగ్గించిన కంపెనీలు డిసెంబరు 1న మాత్రం ఒక్కో సిలిండరుపై రూ.21 పెంచుతున్నట్లు ప్రకటించాయి. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లో పెరిగిన 19 కేజీల గ్యాస్ సిలిండర్ల ధరలను పరిశీలిస్తే, దేశ రాజధాని ఢిల్లీలో రూ.1,796.50గా ఉండగా, కోల్‌కతాలో రూ.1,908 వద్ద విక్రయించబడుతున్నాయి. ఇదే క్రమంలో ముంబైలో కమర్షియల్ సిలిండర్ పెరిగిన ధర రూ.1,749గా ఉండగా, చెన్నైలో అత్యధికంగా రూ.1,968.50గా కొనసాగుతున్నాయి. ఇక హైదరాబాద్‌లో 19 కిలోల సిలిండర్ రేటు రూ.2,002గా ఉంది. ఇదే క్రమంలో గృహ వినియోగదారుల 14 కిలోల డొమెస్టిక్ సిలిండర్ల ధరలను చమురు కంపెనీలు యధాతథంగా కొనసాగిస్తున్నాయి. దీపావళి సమయంలో భారీగా ఒక్కో సిలిండర్ ధరను తగ్గిస్తూ దేశ ప్రజలకు ఉపశమనం కలిగించిన విషయం విదితమే. ఈ క్రమంలో ప్రధాన నగరాల్లో రేట్లను పరిశీలిస్తే, ఢిల్లీలో రూ.903, కోల్‌కతాలో రూ.929, ముంబైలో రూ.902.50, చెన్నైలో 918.50 రూపాయల వద్ద విక్రయించబడుతున్నాయి.




# ఫ్లెయిర్ రైటింగ్ లిస్టింగ్ భేష్

**ముంబై, డిసెంబరు 1:** ప్రముఖ పెన్నుల తయారీ సంస్థ 'ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్' షేర్లు శుక్రవారం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదయ్యాయి. ఈ మధ్య ఐపిఒకి వచ్చిన ఇతర కంపెనీల తరహాలోనే ఫ్లెయిర్ కూడా ఇన్వెస్టర్లకు మంచి లాభాలను తీసుకొచ్చింది. ఇష్యూ ధర రూ.304తో పోలిస్తే దాదాపు 65శాతం లాభంతో షేర్లు లిస్టయ్యాయి. బిఎస్ఇలో రూ.503 వద్ద, ఎన్ఎస్ఇలో రూ.501 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. ఫలితంగా కంపెనీ మార్కెట్ విలువ లిస్టింగ్‌లో రూ.4,771 కోట్లుగా నమోదైంది. ఐపిఒలో షేర్లు అలాట్ అయిన వారు కనీసం 49 షేర్లపై రూ.14,896 పెట్టుబడిగా పెట్టారు. ఈ లెక్కన వీరు కనీసం రూ.9,653 లిస్టింగ్ లాభాలను పొందారు. ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్ ఐపిఒకు మొత్తంగా 46.68 రెట్ల స్పందన కనిపించింది. ఇష్యూలో భాగంగా 1,44,13,188 షేర్లు జారీ చేయగా, 67,28,33,455 షేర్లకు బిడ్లు నమోదయ్యాయి. మొత్తం రూ.593 కోట్ల సమీకరణ లక్ష్యంతో పబ్లిక్ ఇష్యూకి రాగా, దాదాపు రూ.20వేల కోట్లు విలువ చేసే షేర్లకు బిడ్లు అందాయి. క్యూఐబి విభాగంలో 115.60 రెట్లు, ఎన్ఐఐల నుంచి 33.37 రెట్లు, రిటైల్ విభాగంలో 13.01 రెట్ల స్పందన వచ్చింది. ఐపిఒ ద్వారా సమకూరిన నిధులను కంపెనీ గుజరాత్‌లో తయారీ కేంద్రాన్ని నెలకొల్పడానికి ఉపయోగించనుంది. మరికొన్ని నిధులను నిర్వహణ మూలదన అవసరాలకు వాడుకోనున్నట్లు తెలిపింది. రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకూ కొన్ని నిధులను కేటాయిస్తామని వెల్లడించింది. 'ఫ్లెయిర్' బ్రాండ్‌తో 45 యేళ్లుగా ఈ కంపెనీ పెన్నులను విక్రయిస్తోంది.




# రూ.2వేల నోట్లు గడువుపై వెసులుబాటు: ఆర్బీఐ

**ముంబై, డిసెంబరు 1:** దేశంలో పెద్దనోట్లను క్లీన్ నోట్ పాలసీ కింద కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకున్న విషయం విదితమే. ఈ క్రమంలో రూ.2వేల నోట్లను ప్రజల నుంచి బ్యాంకులు, పోస్టాఫీసులు, రిజర్వ్ బ్యాంకు కార్యాలయాల ద్వారా ఆర్‌బిఐ వెనక్కి తీసుకుంటున్న విషయం విదితమే. ఈ క్రమంలో డిసెంబర్ 1, 2023న వీటికి సంబంధించి ఆర్‌బిఐ కీలక ప్రకటనను విడుదల చేసింది. ఇప్పటి వరకు మొత్తం సర్క్యులేషన్లోని రూ.2 వేల నోట్లలో 97.26 శాతం వెనక్కి తిరిగి వచ్చాయని ప్రకటించింది. ఇదే క్రమంలో ఇంకా వెనక్కి రావాల్సిన 2.74 శాతం నోట్ల చెలామణి విలువ రూ.9,760 కోట్లుగా ఉన్నట్లు స్పష్టం చేసింది. ఇప్పటికీ ఇంకా నోట్లను హోల్డ్ చేస్తున్న వ్యక్తులు వాటిని వెసులుబాటును కొనసాగిస్తోంది. వాస్తవానికి బ్యాంకు ఖాతాలో డిపాజిట్ చేయడం ద్వారా రూ.2వేల నోట్లను వెనక్కి తీసుకునేందుకు గడువు రెండు నెలల కిందటే ముగిసింది. మే 19, 2023లో రూ.2వేల నోట్లను ప్రవేశపెట్టిన ప్రయోజనం పూర్తైందని, అందువల్ల వాటిని చెలామణి నుంచి వెనక్కి తీసుకోవాలని నిర్ణయించినట్లు రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. మే 19వ తేదీ నుంచి జులై 31వ తేదీ నాటికి 88 శాతం మేర నోట్లు తమ వద్ద జమ అయినట్లు రిజర్వ్ బ్యాంకు గతంలో నివేదించింది. దేశంలో పెద్దనోట్లను క్లీన్ నోట్ పాలసీ కింద కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకున్న విషయం విదితమే. ఈ క్రమంలో రూ.2వేల నోట్లను ప్రజల నుంచి బ్యాంకులు, పోస్టాఫీసు లు, రిజర్వ్ బ్యాంకు కార్యాలయాల ద్వారా ఆర్‌బిఐ వెనక్కి తీసుకుంటున్న విషయం విదితమే. ఈ క్రమంలో డిసెంబరు 1, 2023న వీటికి సంబంధించి రిజర్వ్ బ్యాంకు కీలక ప్రకటనను విడుదల చేసింది. ఇప్పటి వరకు మొత్తం సర్క్యులేషన్‌లోని రూ.2వేల నోట్లలో 97.26శాతం వెనక్కి తిరిగి వచ్చాయని ప్రకటించింది. ఇదే క్రమంలో ఇంకా వెనక్కి రావాల్సిన 2.74 శాతం నోట్ల చెలామణి విలువ రూ.9,760 కోట్లుగా ఉన్నట్లు స్పష్టం చేసింది. ఇప్పటికీ ఇంకా నోట్లను హోల్డ్ చేస్తున్న వ్యక్తులు వాటి వెసులుబాటును కొనసాగిస్తున్నారు. వాస్తవానికి బ్యాంకు ఖాతాలో డిపాజిట్ చేయడం ద్వారా రూ.2వేల నోట్లను వెనక్కి తీసుకునేందుకు గడువు రెండు నెలల కిందటే ముగిసింది. మే 19, 2023లో రూ.2వేల నోట్లను ప్రవేశపెట్టిన ప్రయోజనం పూర్తైందని, అందువల్ల వాటిని చెలామణి నుంచి వెనక్కి తీసుకోవాలని నిర్ణయిం చినట్లు రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. మే 19వ తేదీ నుంచి జులై 31వ తేదీ నాటికి 88 శాతం మేర నోట్లు తమ వద్ద జమ అయినట్లు ఆర్‌బిఐ గతంలో నివేదించింది. రిజర్వ్ బ్యాంకు దేశంలో తనకు ఉన్న 19కేంద్రా ల్లో 2వేల నోట్లను మార్చుకునేందుకు వెసులు బాటును కొనసాగిస్తోంది. అయితే తాజాగా ముంబైలోని బేలాపూర్ రిజర్వ్‌బ్యాంకు కార్యాల యం వద్ద అనేక మంది రూ.2వేల నోట్లను మార్చుకునేందుకు భారీగా రావడంతో పెద్ద క్యూ ఏర్పడింది. మహారాష్ట్రలోని అనేక ప్రాంతాల నుంచి ప్రజలు తమ వద్ద చిన్న మొత్తంలో ఉన్న నోట్లను మార్చుకునేందుకు వచ్చారు. అయితే ముంబై మహానగరంలో స్థలం కొరత కారణంగా రోడ్డు పక్కను కార్యాలయం ఉండడం వల్ల ఇతర ఆఫీసుల్లోమాదిరిగా టెంట్ వంటి ఏర్పాటు చేయడం కుదరలేదని అధికారులు చెబుతున్నారు.



## వాణిజ్యం




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.